సూర్య 18వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 25 మే 2025 | విజయవాడ
సంపుటి 18 | సంచిక 212
| పేజీలు 8+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ త్రయోదశి మ.1.48, అశ్విని ఉ.9.20 వర్జ్యం ఉ.5.36 నుంచి 7.05 వరకు
రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.34 నుంచి 5.28 వరకు



6 లో

## మనమంతా
# టీం ఇండియా

## ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఏ లక్ష్యం కష్టం కాదు
- 2027నాటికి వికసిత్ భారత్‌గా అవతరించాలి
- ఆదిశగా రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలన్నదే మా తపన
- ఏపీని అభివృద్ధిలో ఆదర్శంగా తీసుకోవాలంటూ ప్రశంసలు
- నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధాని మోదీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని, అసాధ్యమనేది ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దిల్లీలో జరిగింది. అభివృ్ద్ధి వేగం మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 2027నాటికి వికసిత్ భారత్గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృ్ద్ధి చెందాలనే థీమ్తో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని నినదించారు. ప్రతి రాష్ట్రం అభివృ్ద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృ్ద్ధి చెందుతుందని అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు.

## టెక్నాలజీ అభివృద్ధిలో
# ఏపీ ఆదర్శం

- వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు
- డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆదర్శంగా ఏపీ
- 2047 నాటికి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
- మోదీ ధీరత్వం, అద్భుత నాయకత్వంతో ఆపరేషన్ సిందూర్ విజయం
- నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు
- ఏపీ అభివృద్ధిపై సీఎం చంద్రబాబు బ్లూ ప్రింట్ ప్రజంటేషన్
- ఇతర రాష్ట్రాలకు నమూనా అని ప్రశంసించిన ప్రధాని


2 లో

స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.



## కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

- 16 ఏళ్ల తర్వాత తొలిసారి!
- 8 రోజుల ముందే వచ్చేసిన వర్షాలు

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మోడీ సంకల్పాన్ని
# స్వాగతిస్తున్నాం

- 2047 నాటికి మన దేశాన్ని సూపర్ పవర్‌గా, నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్న ప్రధాని
- వికసిత భారత్ ప్రణాళికను రూపొందించడం అభినందనీయం
- అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం
- ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యం
- నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన్మంత్రి మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు.


3 లో

## అటవీ ప్రాంత ప్రజల
# సమస్యలను పరిష్కరిస్తాం


3 లో

## రైతులెవ్వరు అధైర్య పడొద్దు
# అండగా మేముంటాం

రైతులెవరు అధైర్య పడవద్దని అండగా మేము ఉంటామని చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని నల్లబర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజారపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు.




7 లో

## ఏపీలో త్వరలోనే మరిన్ని
# నామినేటెడ్ పదవులు


2 లో

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు
- త్వరలో అక్రమ కేసుల మాఫీకి నిర్ణయం
- రాయలసీమ అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం
- కడపలో మహానాడు విజయంతం చేద్దాం : మంత్రి సవిత

## అంతా ఇంతే!




భూత వైద్యుడిని పిలిపిద్దాం సార్ దయ్యాలను వదిలిస్తాడేమో

## సినీ పరిశ్రమ అభివృద్ధికి
# ప్రభుత్వం కట్టుబడి ఉంది

- జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలన్న ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల నిర్ణయంపై ఆరా తీస్తున్నామని వెల్లడి
- సినీ పరిశ్రమకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్న మంత్రి దుర్గేష్


2 లో

చిత్ర పరిశ్రమకు, ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు ప్రొడ్యూసర్లకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకునేందుకే హోం శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో విచారణ చేపడుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాజమహేంద్రవరంలోని హుకుంపేటలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు.

# బడుగులకు చదువు భారం

- ప్రజా పాలనలో విద్యతో వ్యాపారమేనా
- ప్రైవేటు యాజమాన్యాల దోపిడీని అరికట్టండి
- ఆయా కాలేజీ యాజమాన్యపు కోటా సీట్లు, డొనేషన్లను నియంత్రించండి
- కొన్ని కోర్సులకు రూ.10 లక్షల నుండి రూ.30 లక్షల వరకు వసూలు
- ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని దోపిడీని అరికట్టాలని 14 బీసీ సంఘాల విజ్ఞప్తి

రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు కొన్ని అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా డెనేషన్ల పేరు మీద కొన్ని కోర్సులకు 10లక్షల నుండి 30లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వీటిని అరికట్టి క్రమబద్ధీకరించాలని 14 బి.సి సంఘాలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. లేఖ రాశారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ లో 40% సీట్లు యాజమాన్యపు కోటా కింద కేటాయించారు. ఈ సీట్లు భర్తీకి యాజమాన్యాలకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం వారే సీట్లు భర్తీ చేస్తారు. విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటారు.


3 లో

## నిరాధారమైన వార్తలపై
# మేము స్పందించం

- ముందు మీ పార్టీని చక్కదిద్దుకో కేటీఆర్
- కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయన్నది మీ చెల్లి కవిత
- ఆ దయ్యాలు ఎవరో చూసుకో
- గాంధీ భవన్‌లో మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్


7 లో

బీఆర్ఎస్ పార్టీ నేతలు చేస్తున్న నిరాధారమైన వార్తలపై మేము స్పందించమని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ మీద మాట్లాడడం కంటే ముందు వారి పార్టీ అంతర్గతంగా జరుగుతున్న అంశంలో స్వయంగా కవిత మాట్లాడుతూ కేసీఆర్ దేవుడు ఆయన చుట్టూ దయ్యాలు చేరారు అని మాట్లాడారు.



## ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా సీఎం చంద్రబాబు అడుగులు : మంత్రి డోలా

విశాఖపట్నం, మే 24: యోగా అంటేనే భారతీయ వ్యవస్థలో సాంప్రదాయంగా వస్తున్న ఒక వ్యవస్థ అని, యోగా అంటే ఆసనాలు చేయడం కాకుండా,యోగా మన దైనందిన జీవిత కార్యక్రమంలో ఒక భాగం అవ్వాలని జిల్లా ఇంచార్జి మంత్రి మరియు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక ఆర్కే బీచ్ వద్ద నిర్వహించిన యోగ డే వేడుకలలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇంచార్జి మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, హోంమంత్రి వంగల పూడి అనిత, ప్రభుత్వ విప్ పి వి ఆర్ గణబాబు, వేపాడ చిరంజీవి, పాల్గొని యోగ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, ఆరోగ్యమే మహా భాగ్యమని, మన ఆరోగ్యం మనకు గొప్ప ఆస్తి అన్నారు.మన ఆహారవు అలవాట్లు మారుతున్నాయి, పాత తరం ఆహారం వైపు అడుగులు వేస్తున్నామని, అందరిలో ఆరోగ్య భద్రత పెరిగిందని, యోగాంధ్ర లో యోగాసనాలు కార్యక్రమం అందరికీ ఆరోగ్యాన్ని ఇస్తుందని తెలిపారు. జూన్ 21 న ప్రధాని మోదీ యోగాడే కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖ రావడం విశాఖ నగర ప్రజల అదృష్టం. రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమంలో 2 కోట్ల మంది ప్రజలను భాగస్వామ్యుల్ని చేస్తున్నాం. ప్రధాని మోదీ యోగా కార్యక్రమంతో విశాఖ ప్రపంచ రికార్డులకు ఎక్కనుంది. జూన్ 21న జరిగే యోగాడే కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు.

# టెక్నాలజీ అభివృద్ధిలో ఏపీ ఆదర్శం

**● వికసిత్ భారత్ సాకారంతో స్వర్ణాంధ్రను సాధించేలా అడుగులు ● డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఆదర్శంగా ఏపీ ● 2047 నాటికి 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ● మోడీ ధీరత్వం, అద్భుత నాయకత్వంతో ఆపరేషన్ సిందూర్ విజయం ● నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయడమే లక్ష్యంగా ఉన్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు బలంగా సంకల్పించామని అన్నారు. వికసిత్ భారత్ 2047 సాకారంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముందుందని పేర్కొన్నారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వృఎద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృఎద్ధి, రెండవ, మూడవ శ్రేణి నగరాల అభివృఎద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు.

**3వ స్థానానికి భారత ఆర్థిక వ్యవస్థ**

భారతదేశం ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో 10వ స్థానం నుంచి 4వ స్థానానికి చేరుకుందని, త్వరలోనే 3వ స్థానానికి వెళ్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృఎద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందన్నార. వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృఎద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృఎషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి పారిశ్రామికవేత్త వచ్చేలా పాలసీలు తీసుకొచ్చామని, 175 నియోజకవర్గాల్లో 175 పార్కులు, వన్ డిస్ట్రిక్ట్ వన్ పార్కును ప్రవేశపెడుతున్నామని సీఎం వివరించారు.

**టెక్నాలజీ అభివృఎద్ధికి ఏపీ మార్గం**

రాష్ట్రంలో టెక్నాలజీ అభివృఎద్ధి చేపడుతున్న కార్యక్రమాలను కూడా సీఎం చంద్రబాబు సమావేశంలో లేవనెత్తారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, అమరావతి రాజధానిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖపట్నంలో బయోమెడికల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్ ద్వారా టెక్నాలజీ ఆధారిత అభివృఎద్ధికి ఏపీ మార్గం వేస్తోందన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్నంను అభివృఎద్ధి చేస్తున్నామని, విశాఖ మోడల్‌ను అమరావతి, తిరుపతి, కర్నూలుకు విస్తరించేలా కేంద్రం సహకరించాలని కోరారు. డిజిటల్ గవర్నెన్సులో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్ బుక్ క్రియేట్ చేస్తున్నామని వివరించారు. టాటా ఇన్నొవేషన్ హబ్, ఏఐ ఆధారిత పాలన ద్వారా రాష్ట్రం స్టార్టప్‌లకు, ఉద్యోగ సృఎష్టికి మార్గదర్శకంగా మారిందని అభిప్రాయ పడ్డారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృఎద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృఎద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందని అన్నారు.

**జీడీపీ, పాపులేషన్ మేనేజ్మెంట్, టెక్నాలజీ చర్చ**

రాష్ట్రాభివృఎద్ధికి ఉపకరించే మూడు కీలక అంశాలను గురించి సీఎం చంద్రబాబు సమావేశంలో ప్రస్తావించారు. పెట్టుబడులు, తయారీ, ఎగుమతులు, ఉద్యోగ సృఎష్టి వంటి అంశాలపై దృఎష్టి పెట్టి, పీపీపీ ప్రాజెక్టులకు కేంద్రం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ కు మద్దతుగా ఉండటం ద్వారా జీడీపీ వృఎద్ధికి దోహదపడుతుందని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం ప్రపంచంలోని అనేక దేశాలు జనాభా లేమి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయని, తద్వారా అభివృఎద్ధిపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. కానీ భారతదేశానికి ఉన్న జనాభా కలిసొచ్చే అంశమని అన్నారు. పాపులేషన్ మేనేజ్మెంట్ ద్వారా దేశంలో వృఎద్ధుల శాతాన్ని తగ్గించుకునే అవకాశం ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన రద్దు, మాతృఎత్వ సెలవులు పెంపునకు ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అదే విధంగా కృఎత్రిమ మేధ, క్వాంటమ్ కంప్యూటింగ్, డ్రోన్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు వినియోగంతో పాలనలో వేగం పెంచడమే కాకుండా, పౌర సేవలను విరివిగా అందించవచ్చని అన్నారు.

**డిజిటల్ మౌలిక సదుపాయాలకు ఏపీ ఆదర్శం**

స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 ద్వారా ఆంధ్రప్రదేశ్ ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృఎద్ధి లక్ష్యాలతో జాతీయ అభివృఎద్ధికి దోహద పడేలా ఆదర్శంగా నిలుస్తుందని సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 100 ఏళ్లు పూర్తి చేసుకునే నాటికి దేశ లక్ష్యాలకు అనుగుణంగా...మార్గదర్శకత్వం వహించేలా ఏపీ ముందుండి నడవడానికి సిద్ధంగా ఉందని పునరుద్ఘాటించారు.


**సంక్షోభ సమయంలో ధైర్యంగా నిలిచారు**

ఏప్రిల్ 22న ఫహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన అమాయకులకు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు, సాయుధ బలగాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ ధైర్యంగా.. నాయకత్వం వహించారని సీఎం ప్రశంసించారు.

**సీఎం చంద్రబాబు బ్లూ ప్రింట్‌పై పీఎం ప్రశంసలు**

నీతి ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృఎద్ధికి సంబంధించిన అంశాలను ప్రస్తావిస్తూ బ్లూ ప్రింట్ ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. ఇతర రాష్ట్రాలు కూడా ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న సంస్కరణలను అధ్యయనం చేయాలని, సీఎం చంద్రబాబు రూపొందించిన ప్రణాళిక ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉంటుందని ప్రధాని మోదీ అన్నారు.

## బంద్‌పై వెనక్కి తగ్గిన ఎగ్జిబిటర్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జూన్ 1వ తేదీ నుంచి సినిమా థియేటర్ల బంద్ అంటూ ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం వివాదాస్పందంగా మారిపోయింది.. సినీ పరిశ్రమకు సంబంధించిన ఏ సమస్యలు అయినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్న సమయంలో.. ఎలాంటి చర్చలు లేకుండా థియేటర్ల బంద్‌పై ఎలా నిర్ణయం తీసుకున్నారనే చర్చ మొదలైంది.. అంతేకాదు.. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లు లాంటి సినిమాలు వచ్చే సమయంలో నిర్ణయం ఏంటి? అంటూ ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ కూడా ప్రశ్నించారు.. అంతేకాదు.. ఈ నిర్ణయం వెనుక ఎవరు ఉన్నారు..? ఎవరి ప్రమేయం ఉందో తేల్చాలంటూ ఆదేశాలు జారీ చేశారు.. ఈ నేపథ్యంలో థియేటర్ల బంద్‌పై వెనక్కి తగ్గారు ఎగ్జిబిటర్లు. హైదరాబాద్‌లోని ఫిల్మ్ ఛాంబర్‌లో ఆల్ సెక్టార్స్ మీటింగ్ నేడు జరిగింది.. ఈ సమావేశానికి దిల్ రాజు, సునీల్ నారంగ్, మైత్రీ రవి శంకర్, చదలవాడ శ్రీనివాసరావు, సితార నాగ వంశీ, బెల్లంకొండ సురేష్, రాధ మోహన్, స్రవంతి రవికిశోర్, బాపినీడు, ఏఎం రత్నం, సుధాకర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. జూన్ 1 నుంచి తలపెట్టిన థియేటర్ల బంద్‌పై చర్చించారు.. ఆ తర్వాత ఓ కీలక ప్రకటన విడుల చేసింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్.. జూన్ 1వ తేదీ నుండి సినిమా థియేటర్ల బంద్ లేదని స్పష్టం చేసింది.. యథావిధిగా సినిమాల ప్రదర్శన కొనసాగుతుందని పేర్కొంది.. ఆల్ సెక్టార్స్ మీటింగ్ తర్వాత అందరూ కలిసి తీసుకొన్న నిర్ణయం ఇది అని ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ తెలియజేసారు.. అంతేకాదు, మా సమస్యలను తామే పరిష్కరించుకుంటాం.. ఈ సమస్యలపై ఈ నెల 30వ తేదీన కమిటీ వేస్తున్నాం.. త్వరలోనే అందరికి అనువుగా ఉండే నిర్ణయాలు తీసుకొంటాం అని పేర్కొంది ఫిల్మ్ ఛాంబర్.

## ఇరగ కాసిన మామిడి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎమ్ డీ ఎస్) రైతులకు ఓ వరం లా మారుతోంది. నేలలో పెనుమార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రధాన పంటకు ప్రకృఎతి వైపరీత్యాలను తట్టుకునే సామర్థ్యాన్ని ఇస్తూనే రైతును నష్టాలనుంచి కాపాడుతుంది. తక్కువ పెట్టుబడి,అధిక దిగుబడి.. అధిక ఆదాయం చేకూరుస్తుంది. ప్రధాన పంటతో పాటు అంతర పంటలు అధనపు లాభం చేకుర్చుతున్నాయి. ఈ కోవకు చెందిన మహిళా రైతు హేమ విజయ గాధ ఇది . పూర్తిగా నష్టాల్లో ఉన్న మామిడి తోటను మార్చుకోవాలని నిర్ణయించు కున్న సమయంలో ప్రకృఎతి వ్యవసాయం హేమకు వెలుగు దారిని చూపింది. ఈ ఏడాది మామిడి పంట ద్వారా 4 ఎకరాల్లో ఏకంగా 10 లక్షల రూపాయల ఆదాయం సంపాదించారు. ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ తో ప్రకృఎతి వ్యవసాయ పద్ధతులను అవలంభించారు. ఆరు సంవత్సరాలుగా పీ ఏం డీ ఎస్ విధానం అనుసరిస్తూ నేలను సారవంతం చేసుకోవడం తో పాటు అదనపు ఆదాయం పొందుతూ తోటి రైతులను అబ్బురపరుస్తున్నారు. నేల సారూప్యంలో అన్ని విధాలుగా మార్పులు రావడం.. ప్రతి సంవత్సరం దిగుబడి, ఆదాయం పెరగడం, నష్టాల్లో ఉన్న మామిడి తోట ఈ ఏడాది ఏకంగా రూ.10 లక్షల ఆదాయం రావడం తో రైతు అందానికి అవదుల్లేవు. నష్టాల నుంచి లాభాల వైపు నడిపిస్తూ తోటి రైతులకి ఆదర్శంగా నిలుస్తున్నారు. కృఎష్ణా జిల్లా గన్నవరం మండలం వీరపనేనీగూడెం గ్రామానికి చెందిన మహిళా రైతు ఏ. హేమ 10 వ తరగతి వరకు చదువుకున్నారు. భర్త శ్రీనివాసరెడ్డి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరికి ఒక ఎకరం మాత్రమే భూమి ఉంది. దీంతో పాటు సమీపంలో ఎకరానికి రూ. 10 వేల చొప్పున చెల్లించి 3 ఎకరాలను కౌలు తీసుకున్నారు. సాగునీటి బోరు ఉంది. ప్రస్తుతం హేమ రైతు సాధికార సంస్థలో కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ గా పని చేస్తున్నారు. వ్యవసాయం పైన ఆధారపడిన కుటుంబం . ప్రధాన పంట మామిడి. మొత్తం 92 చెట్లు ఉన్నాయి. ఇందులో బంగినిపల్లి, చిన్నరసాలు, పెద్ద రసాలు, ముంతమామిడి, కొత్తపల్లి కొబ్బరి, చెరుకురసం వంటి పలు రకాల చెట్లు ఉన్నాయి. మామిడి చెట్లలో 30 సంవత్సరాల వయస్సు కలిగినవి కూడ ఉన్నాయి. ప్రకృఎతి వ్యవసాయం లోకి అడుగిడక ముందు ఒకే పంట తోనే వ్యవసాయాన్ని కొనసాగించారు. రసాయన వ్యవసాయం కావడం తో వేసవి కాలం లో మొక్కల్ని కాపాడుకునేందుకు అప్పట్లో చాలా ఇబ్బందులు పడ్డారు. కొన్ని సమయాల్లో చెట్ల కొమ్మలు ఎండిపోయేవి. కొమ్మలను కాపాడుకోడానికి 14 సార్లకు పైగా నీటి తడులను ఇవ్వవాల్సి వచ్చేది. ఏడాదిలో కనీసం 7 సార్లు చెట్ల మధ్య కలువును తొలగించడం అదనపు భారంగా మారింది.

# త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పదవుల భర్తీ

**● పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ● త్వరలో అక్రమ కేసుల మాఫీకి నిర్ణయం ● రాయలసీమ అభివృద్ధే సీఎం చంద్రబాబు ధ్యేయం ● కడప మహానాడు విజయంతం చేద్దాం : రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ అభివృఎద్ధికి కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామని, త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలపై గత ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. పుట్టపర్తిలో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. పేదలకు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో టీడీపీ మరింత బలోపేతమైందన్నారు. దేశంలో ఏ పార్టీకీ లేని కార్యకర్తల బలం టీడీపీకి మాత్రమే సొంతమన్నారు. కన్నబిడ్డల మాదిరిగా కార్యకర్తలను సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కాపాడుకుంటున్నారన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ రూ.5 లక్షల ప్రమాద బీమా అందిస్తున్నామన్నారు. పేద కార్యకర్తల పిల్లల చదువులకు పార్టీ అధిష్టానం అండగా నిలుస్తోందన్నారు.

**రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తాం...**

సీఎం చంద్రబాబు నేతృఎత్వంలో రాష్ట్రంలో అభివృఎద్ధి, సంక్షేమ జోరుగా సాగుతోందని మంత్రి సవిత తెలిపారు. ఇప్పటికే అమరావతి, పోలవరం ప్రాజెక్టు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. మరో కొద్ది నెలల్లో పోలవరం ప్రాజెక్టు పూర్తి కానుందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే, రాయలసీమలో ప్రాజెక్టులన్నీ నీటితో నింపుకోవొచ్చునన్నారు. గోదావరి బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సీఎం చంద్రబాబు విశేష కృఎషి చేస్తున్నారన్నారు. ఈ ప్రాజెక్టు కూడా పూర్తయితే రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరందిస్తామన్నారు. గత ప్రభుత్వ అసమర్థత కారణంగా రాయలసీమ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందన్నారు. సీఎం చంద్రబాబు రాకతో, రాయలసీమలో పలు పరిశ్రమలు ఏర్పాటవుతున్నాయన్నారు. రాయలసీమను పారిశ్రామిక హబ్ గా, హర్టీకల్చర్ హబ్ గా అభివృఎద్ధి చేయానికి సీఎం చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలోనే మిగిలిన నామినేటెడ్ పదవుల భర్తీ**

గడిచిన ఎన్నికల్లో కూటమి విజయంలో కార్యకర్తల కృఎషి మరువలేనిదని మంత్రి సవిత కొనియాడారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఇస్తామన్నారు. త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని, ఇప్పటికే ఈ దిశగా మంత్రి నారా లోకేశ్ చర్యలు ప్రారంభించారని వెల్లడించారు. గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపైనా బనాయించిన అక్రమ కేసుల మాఫీపైనా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. కార్యకర్తల పార్టీ టీడీపీ అని అన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించి మహానాడు విజయవంతానికి జిల్లా టీడీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రలు ఎన్. కృఎష్ణప్ప, పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, నాయకులు పరిటాల శ్రీరామ్, జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అంతకుముందు మినీ మహానాడు ప్రారంభం సందర్భంగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సవిత సహా ఎంపీ, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. టీడీపీ జెండాను మంత్రి సవిత ఆవిష్కరించారు.

## రాష్ట్రం నుండి భారీగా వలసలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం ఒకవైపున ఏపీకి పెద్ద పెద్ద కంపెనీలు వస్తున్నాయని, పనులు ప్రారంభం అవుతున్నాయని చెబుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి సాంకేతిక నిపుణులు, కార్మికులు రాజధానికి తరలి వస్తున్నారని చెబుతున్నారు. అన్ని రకాల వ్యాపారాలు, కంపెనీలు తమ వ్యాపకాలను ప్రారంభించాయని చెబుతోంది. దీనిని బట్టి చూస్తే..ఏపీలో కార్మికులకు చేసుకుంటే పనులకు కొదవ లేదని తెలుస్తుంది. అయితే ప్రభుత్వ సర్వేలు ఇందుకు భిన్నంగా ఉన్నాయి. ఏపీ నుంచి వలసలు పెరుగుతున్నాయని చెబుతున్నాయి. వాటి వివరు ఇవి. ఏపీ నుంచి లక్షలాది కుటుంబాలు వలసబాట పడుతున్నాయి. స్థానికంగా ఉపాధి అవకాశాలు మృఎగ్యం కావడం, పనులు దొరికినా అరకొరగానే ఉండటంతో బతకడానికి మరో మార్గం లేక అత్యధిక కుటుంబాలు రాష్ట్రాన్ని వీడుతున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 12 లక్షల కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లినట్లు తేలింది. రాష్ట్రంలోనే ఇతర జిల్లాలకు వలస వెళ్లిన కుటుంబాల సంఖ్య కూడా లక్షల్లోనే ఉంది. వలసవెళ్లిన వారిలో మొరుగైన జీవనం కోసం వెళ్లినవారు కూడా ఉన్నారని అధికారులు చెబు తున్నప్పటికీ, ఆ తరహా కుటుంబాల సంఖ్య నామమాత్రమే అని సమాచారం ఎక్కువ మంది ఉపాధి అవకాశాల కోసమే పొరుగు రాష్ట్రాల బాట పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాష్ట్రంలో 1.71 కోట్ల కుటుంబాలు నివశిస్తున్నాయి. వాటి పూర్తి వివరాలు సేకరించేందుకు, ఆయా కుటుంబాల్లో ఇతర పరిస్థితులను తెలుసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పి4 కార్యక్రమంలో భాగంగా కొద్ది కాలంగా సర్వే నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 1.49 కోట్లు కుటుంబాల వివరాలు సేకరించగా, అందులో దాదావు 14 లక్షల కుటుంబాలు ఆచూకీ లభ్యం కాలేదు స్థానికులు అందించిన వివరాల మేరకు ఈ మొత్తంలో 1.77 లక్షల మంది రాష్ట్రంలోనే ఇతర ప్రాంతాలకు వలస వెళ్లగా, ఏకంగా 12,59,631 కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లు తేలింది.

**నిర్మాణ రంగం కుదేలు కావడంతో**

భారీ స్థాయిలో వలసలు ఉండటానికి ఉపాధి కొరతే కారణమని అధికారయంత్రాంగం కూడా ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం. రాష్ట్రంలో కొన్నేళ్లుగా నిర్మాణ రంగం కుదేలైపోయిన సంగతి తెలిసిందే. దీంతో భవన నిర్మాణ రంగ కార్మికులతో పాటు, ఆరంగంపై ఆధారపడిన ఇతర కుటుంబాలు కూడా అనివార్యంగా వలస బాట పడుతున్నారు. ప్రధానంగా కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలకు ఎక్కువగా తరలిపోతున్నారని చెబుతున్నారు. ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖతో పాటు నెల్లూరు జిల్లాలో అత్యధిక వలసలు నమోదు అయ్యాయి, విశాఖ పట్నంలో 72.8 లక్షల కుటుంబాలు ఉన్నట్లు లెక్కలు చెబుతుండగా, అందులో ఇప్పుడు 1.13 లక్షల కుటుంబాలు ఇతర రాష్ట్రాలకు వలసవెళ్లినట్లు గుర్తించారు. నెల్లూరు జిల్లాలో కూడా 8.59 లక్షల కుటుంబాలకుగాను 85 వేలకుపైగా కుటుంబాలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయినట్లు గుర్తించారు. కడప, తిరుపతి, పల్నాడు, ఎన్టీఆర్, కర్నూలు, కృఎష్ణా, కాకినాడ, గుంటూరు, అన్నమయ్య, అనంతపురం జిల్లాల్లో కూడా పెద్ద సంఖ్యలో కుటుంబాలు బతకడం కోసం వలసవెడుతున్నాయి.

**రాజధాని జిల్లాల్లోనూ వలసలే**

అమరావతి రాజధాని ప్రాంతంగా ఉన్న గుంటూరుతో పాటు రాష్ట్ర స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు పెద్ద సంఖ్యలో ఉన్న ఎన్టీఆర్ జిల్లాల్లో కూడా వలసల సంఖ్య ఎక్కువగానే ఉంది. గత ఆరేళ్లుగా ఈ ప్రాంతాల్లో ఎటువంటి నిర్మాణ పనులు జరగకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడినట్లు చెబుతున్నారు. ఈ రెండు జిల్లాల్లో కలిపే ఏకంగా 1,50 లక్షల కుటుంబాలు వలస వెళ్లినట్లు తేలగా, అందులో ఇతర రాష్ట్రాలకు వెళ్లిన కుటుంబాలే 1,15,729 ఉండడం గమనార్హం.

# సినీ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**● జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలన్న ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల నిర్ణయంపై ఆరా ● సినీ పరిశ్రమకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్న మంత్రి ● సినీ రంగ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య అనుకూల వాతావరణం ఉందని స్పష్టం ● హరిహర వీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ తరహా వ్యవహారం దేనికి సంకేతమని ప్రశ్నించిన మంత్రి దుర్గేష్**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చిత్ర పరిశ్రమకు, ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు ప్రొడ్యూసర్లకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకునేందుకే హోం శాఖ ముఖ్య కార్యదర్శి నేతృఎత్వంలో విచారణ చేపడుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాజమహేంద్రవరంలోని హుకుంపేటలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు.సినీ పరిశ్రమకు పూర్తి సహకారం అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.జూన్ 1వ తేదీ నుండి సినిమా థియేటర్ల బంద్ చేయబోతున్నారన్న విషయం కొన్ని రోజులుగా ప్రచారంలోకి వచ్చిందని, ఈ క్రమంలో ఎందుకు ఈ వాతావరణం తెరపైకి వచ్చిందని, దీనికి ప్రోద్భలం అందిస్తున్న వ్యక్తులెవరు, జరుగుతున్నదేమిటి తదితర అంశాలన్నింటిపై విచారణ జరిగితే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడే విధానాలను అవలంబించేందుకు వీలుగా ఉంటుందన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ విషయం తెలియగానే హోం శాఖ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తో చర్చించానన్నారు. ఈ అంశంపై లోతుగా విచారణ చేయాలని ఆదేశించానన్నారు. తద్వారా అసలు విషయం వెలుగులోకి వస్తుందని అనంతరం తమ చర్యలుంటాయన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృఎత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని అంశాలను పరిశీలించి, లోతుగా అధ్యయనం చేసి సినీ పరిశ్రమకు సహకారం అందించాలని నిర్ణయించిందన్నారు. ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను ఆరా తీసి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసానిచ్చిన విషయం గుర్తుచేశారు. గతంలో మాదిరి కాకుండా సినీ పరిశ్రమను తాము గౌరవిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారని మంత్రి అన్నారు.సినీ పరిశ్రమకు చెందిన ఏ సమస్య అయినా సినిమాటోగ్రఫీ మంత్రిగా తనతో మాట్లాడాలని సినీ పెద్దలకు డిప్యూటీ సీఎం నాడు సూచించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.ఇప్పటివరకు సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ ఆకస్మాత్తుగా థియేటర్ల బంద్ అనే అంశం తెరపైకి ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదన్నారు. దీని వెనుక ఉన్న కారణాలను ఆరా తీస్తున్నామన్నారు. జూన్ 12వ తేదీన సినీ నటులు పవన్ కళ్యాణ్ హరిహరవీరమల్లు చిత్రం విడుదలవుతున్న సందర్భంలో ఈ రకమైన వాతావరణం ఎందుకు వచ్చిందో తెలియడం లేదన్నారు. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. థియేటర్ల మూసివేత అనే అంశంలో ఎవరితోనైనా చర్చించి నిర్ణయం తీసుకున్నారా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆకస్మాత్తుగా థియేటర్లను మూసివేస్తామని నిర్ణయం తీసుకోవడానికి దోహద పడిన కారణాలేంటని అడిగారు. ఈ అంశాలన్ని తెలుసుకునేందుకే పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని, తద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టతనిచ్చారు. అంతేగాక సినిమాలకు సంబంధించి టికెట్ల రేట్ల పెంపు విషయంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే ఏ నిర్మాత ఇబ్బంది పడకుండా తాము వెంటనే ఆమోదించి ఆయా స్థాయిల్లో టికెట్ల రేట్లు పెంచుతున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా నిర్మాణం సమయంలో అనుమతులు త్వరితగతిన జారీ చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు సినీ నిర్మాతలతో మాట్లాడుతూనే ఉన్నామన్నారు. సినీ పరిశ్రమను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు. కలిసి ముందుకు వెళ్లడం కోసమే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నామన్నారు. ప్రతి సారి దరఖాస్తు చేసుకునే పరిస్థితికి చెక్ పెడుతూ పాలసీ రూపకల్పన జరుగుతుందన్నారు. ప్రతి సినిమాకు విడివిడిగా అనుమతులు అడిగే పరిస్థితి రాకూడదని పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిత్రపరిశ్రమకు దోహదం చేసేందుకు తామున్నామని వివరించారు. ఈ క్రమంలో థియేటర్లు మూసివేసే పరిస్థితి ఎందుకు వస్తుందన్నారు. విచారణ అనంతరం బయటికి వచ్చే అంశాలను ప్రాతిపదికన తీసుకొని నిర్ణయాలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ రేషన్ కార్డులు అందజేయాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : విజయవాడ: రాష్ట్రంలోని ప్రభుత్వ శాఖలలో పని చేస్తున్న పొరుగు సేవలు ఉద్యోగులందరికీ రేషన్ కార్డులు పొందేందుకు అర్హత కల్పించాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం వేణు, ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, కోశాధికారి పిబి బాలసుబ్రమణ్యం ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ ప్రక్రియ చేపట్టిన తరుణంలో అసోసియేషన్ రాష్ట్ర కమిటీ శనివారం విజయవాడలో పత్రికా ప్రకటన విడుదల చేసింది..ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఆప్కాస్ వ్యవస్థ వచ్చినప్పటినుండి సి ఎఫ్ ఎం ఎస్ కు ఆధార్ జత చేయడంతో ఆన్లైన్లో ప్రభుత్వ ఉద్యోగిగా చూపిస్తుంది. దీంతో ప్రభుత్వ పథకాలన్నీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు కోల్పోవడం జరిగింది. గత ప్రభుత్వం ఔట్సోర్సింగ్ ఉద్యోగి కుటుంబ సభ్యులు అందరికీ ప్రభుత్వ పథకాలను రద్దు చేసింది. ఏళ్ల తరబడి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబ సభ్యులు పొందుతున్న సామాజిక పింఛన్లు కూడా రద్దయ్యాయి. అనేక దపాలుగా గత ప్రభుత్వంలో రేషన్ కార్డులతో పాటు ప్రభుత్వ పథకాలకు అర్హత కల్పించి న్యాయం చేయాలని విన్నవించినప్పటికీ లాభం లేకుండా పోయింది. ప్రజలు మెచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాకముందు ఎన్నికల వాగ్దానంలో భాగంగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రకటించింది. ఎన్నికల మేనిఫెస్టోలో చూపిన విధంగా రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ రేషన్ కార్డులతో పాటు అన్ని సంక్షేమ పథకాలు వర్తింప చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరవున ప్రభుత్వాన్ని కోరారు. పథకాలు ఆన్లైన్ నమోదు ప్రక్రియలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగులుగా చూపుతున్నారని తెలుపుతూ ఆన్లైన్ లో ప్రభుత్వ ఉద్యోగి అన్న మాటను తొలగించి ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా చూపించాలన్నారు. చాలీచాలని వేతనాలతో అంకితభావంతో కష్టపడి ప్రభుత్వ లక్ష్యాలను నెరవేరుస్తుండగా ప్రభుత్వ పథకాలు నిలిపివేసిన కారణంగా ఒక్కో ఉద్యోగి ఈ నాలుగు సంవత్సరాలలో లక్షలాది రూపాయలను నష్టపోవాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల బాధలను ఆలకించి ప్రస్తుతం అందరితో పాటు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కూడా రేషన్ కార్డులు మంజూరు చేస్తూ అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించేలా అర్హత కల్పించి ప్రభుత్వం వెంటనే ఉత్తర్వులు ఇవ్వాలని గవర్నమెంట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

## జనసేనను బలోపేతం చేయడమే లక్ష్యం




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్రంలో జనసేన న బలోపేతం చేసి భవిష్యత్తులో ధీటైన రాజకీయ శక్తిగా ఎదుగుతామని జనసేన రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారు. శుక్రవారం సాయంత్రం కూకట్ పల్లి నియోజకవర్గంలోని గ్రావిటీ హోటల్ నందు తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ క్రియా వాలంటీర్స్‌తో జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ టిటిడి బోర్డు మెంబర్ మహేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, రాష్ట్ర నాయకులు ఆర్కే సాగర్, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ రామకృష్ణ వీర మహిళా నాయకురాలు కావ్య ,శిరీష ,నిహారిక సభ్యత్వం నమోదు చేయించిన వాలంటరీలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ వైస్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం ఐడి కార్డులను నియోజకవర్గ ఇంచార్జ్‌లకు అందజేయడం జరుగుతుందని, వారు సభ్య త్వం నమోదు చేయించుకున్న ప్రతి ఒక్క జన సైనికునికి, వీర మహిళకు వాలం టరీల ద్వారా వారం రోజులలో గౌరవంగా అందించే బాధ్యత తీసుకోవాలని , జన సైనికులు , వీర మహిళలు పార్టీ యొక్క నియమ నిబంధనలు పాటిస్తూ మన పార్టీ సిద్ధాంతాలను అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించి పార్టీని బలోపేతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు తెలంగాణ రాష్ట్రంలో మరణించిన, గాయ పడిన జన శ్రేణులకు సుమారు కోటి మూడున్నర లక్షలు బీమా జనసేన పార్టీ ఇవ్వడం జరిగినదని, జనసేన పార్టీ జన సైనికులకు ఇచ్చే బీమా భరోసా పద్ధతిని చూసి ఇతర పార్టీలు కూడ అనుసరిస్తున్నాయని, రాబోయే రోజులలో ప్రతి గ్రామం, జిల్లాలలో గ్రేటర్ హైదరాబాద్ లో బలోపేతం చేయాలని నాయకులకు సూచించారు. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40,000 పైచిలుకు సభ్యత్వాలు జరిగాయని , ప్రతి ఒక్క జన సైనికుడు తన సొంత డబ్బు 500 రూపాయలు కట్టి క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం గర్వించదగ్గ విషయమని, ప్రజలకు ఎటువంటి ఆపద వచ్చిన జనసైనికులు, వీర మహిళలు వారికి అండగా నిలవాలని ,పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే రోజులలో లక్షకు పైచిలుకుగా క్రియాశీలక సభ్యత్వం చేయించాలని జన శ్రేణులను కోరుకుంటూ ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్క జన సైనికులకు ,వీర మహిళలకు ధన్యవాదాలు తెలిపారు.

# మోడీ సంకల్పాన్ని స్వాగతిస్తున్నాం

**● 2047 నాటికి మన దేశాన్ని సూపర్ పవర్‌గా, నెంబర్ వన్‌గా నిలబెట్టాలన్న ప్రధాని ● వికసిత భారత్ ప్రణాళికను రూపొందించడం అభినందనీయం ● అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం ● ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యం ● తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించాం ● పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలనే సర్కార్ లక్ష్యాలు ● సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42% రిజర్వేషన్‌లు, ● ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది ● నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. వికసిత భారత్ ప్రణాళికను రూపొందించడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42% రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు చెప్పారు. అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్పమన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు సీఎం ప్రకటించారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సోలార్ పవర్ జనరేషన్ లోనూ భాగస్వామ్యం కల్పించి మహిళలను వ్యాపార, పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించే కార్యక్రమాలు అమలు చేశామన్నారు. మన దేశ భవిష్యత్తు మన యువత. తెలంగాణ రాష్ట్ర సాధనలో యువతదే కీలక పాత్ర. అందుకే యువత ఆశయాల సాధనకు అనుగుణంగా యూత్ పాలసీ అమలు చేస్తున్నాం. 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం, ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగాలు సృష్టించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఒకవైపు మానవ వనరులకు డిమాండ్ పెరుగుతున్నా మరోవైపు నిరుద్యోగ సమస్య నెలకొంది. నైపుణ్యాల కొరతే ఈ అంతరానికి కారణమని గుర్తించాం. అందుకే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, పోలీస్ స్కూల్, ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్స్, ఐటీఐలను అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరించి స్కిల్ శిక్షణ ఇస్తున్నామని సీఎం వివరించారు. తెలంగాణను డ్రగ్స్ ఫ్రీ స్టేట్ గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన, వాటికి అడ్డుకట్ట వేయటంలో139 దేశాల్లో తెలంగాణ నెంబర్–1 స్థానం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు రూ.5 లక్షల స్వయం ఉపాధి పథకాన్ని జూన్ 2 నుంచి ప్రారంభిస్తామన్నారు. దేశానికి రైతే వెన్నెముక అని, ఆ వెన్నెముక కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం. వారిని అప్పుల ఊబి నుండి బయటకు తేవడం, తిరిగి ఆ ఊబిలోకి జారిపోకుండా నిలబెట్టాలన్న లక్ష్యాలతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి వారిని రుణ విముక్తులను చేశాం. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా సాయం చేస్తున్నాం. బియ్యానికి మద్ధతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నాం. ఈ రోజు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉంది. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచాం. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు. ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ (స్విట్జర్ లాండ్) దేశాలలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూర్ల విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ ప్రిశ్మలు ఏర్పాటు చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. రేడియల్ రోడ్ల నిర్మాణం. తెలంగాణ ప్రతిపాదిత డ్రై పోర్ట్ నుండి మచిలీపట్నం పోర్టుకు ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం తెలంగాణ అభివృద్ధిలో కీలకమవుతాయన్నారు. గుడ్ గవర్నెన్స్ తో అత్యున్నత ప్రమాణాలతో పౌర సేవలను అందిస్తామని , ఇందులో భాగంగా బిల్డ్ నౌ యాప్ ద్వారా నిర్మాణ రంగానికి వేగం పెంచినట్లు సీఎం తెలిపారు. హైదరాబాద్‌ను డేటా సెంటర్ హబ్‌గా మార్చాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పారు. విద్య, వైద్యంలో అంతర్జాతీయ ప్రమాణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష. నేషన్ ఫస్ట్ – పీపుల్ ఫస్ట్ అన్న ప్రాధాన్యతతో ముందుకు వెళుతున్నాం. ఈ దేశం రాష్ట్రాల సమాఖ్య. కేంద్రం సహాయ సహకారం మద్దతు లేకుండా తెలంగాణ రైజింగ్ విజన్ అమలు చేయలేం. తెలంగాణ సమగ్రాభివృద్ధికి సహకరించండి, వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ మొదటి వరుసలో ఉంటుందని మాట ఇస్తున్నాను.

## బడుగులకు చదువు భారం



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీలు కొన్ని అడ్డు అదుపు లేకుండా అడ్డగోలుగా డొనేషన్ల పేరు మీద కొన్ని కోర్సులకు 10లక్షల నుండి 30లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వీటిని అరికట్టి క్రమబద్ధీకరించాలని 14 బి.సి సంఘాలు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. లేఖ రాశారు. ప్రైవేట్ ఇంజనీరింగ్ లో 40% సీట్లు యాజమాన్యపు కోటా కింద కేటాయించారు. ఈ సీట్లు భర్తీకి యాజమాన్యాలకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం వారే సీట్లు భర్తీ చేస్తారు. విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటారు. మెరిట్ మీద సీట్లను ప్రభుత్వం కేటాయిస్తుంది. కానీ మన తెలంగాణలో యాజమాన్యపు కోటా సీట్లను కాలేజీల స్వేచ్ఛకు వదిలిపెట్టారు. దీనితో పేరు ప్రతిష్టలు ఉన్నటాప్ 25 కాలేజీలో కొన్ని కోర్సులకు 10 లక్షల నుంచి 30 లక్షల వరకు డొనేషన్లు వసూలు చేస్తున్నాడు. దీని మూలంగా డబ్బున్న వాళ్ళే ఈ సీట్లను మెరిట్ లేకుండా డబ్బులు చెల్లించి కొంటున్నారు. మెరిట్ విద్యార్థులు డబ్బు లేక అడ్మిషన్లు తీసుకోలేక పోతున్నారు. దీని మూలంగా మెరిట్ విద్యార్థులకు సీట్లు లేక వారి సమర్థత మెరిట్ ఉపయోగం లేకుండా పోతుంది. ఈ విధంగా విచ్చలవిడిగా సీట్లలో అమ్ముకుంటూ విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారు. ఈ విధానాన్ని అరికట్టవలసిన అవసరం ఉంది. కావున ప్రభుత్వం వెంటనే స్పందించి విచ్చలవిడి డొనేషన్లను అరికట్టవలసిన వసరం ఉంది. అందుకుగాను ప్రభుత్వం వెంటనే ఈ క్రింది చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. యాజమాన్యపు కోటా సీట్లను 40 నుంచి 30 శాతానికి తగ్గించాలి. యాజమాన్యపు కోటా సీట్లు భర్తీకి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానించాలి. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల రేట్ల ప్రకారం ఫీజులు వసూలు చేయాలి. యజమాన్యపు కోటా సీట్లకు డొనేషన్ లు వసూలు చేయరాదు. యజమాన్యపు కోటా సీట్లులో బిసి/ ఎస్సి / ఎస్టి రిజర్వేషన్లు పెంచాలి.. ఆర్. కృష్ణయ్య అధ్యక్షులు– జాతీయ బి.సి సంక్షేమ సంఘం నీలం వెంకటేష్ వర్కింగ్ ప్రెసిడెంట్– రాష్ట్ర బి,సీ సంక్షేమ సంఘం, జి. అనంతయ్య అధ్యక్షులు రాష్ట్ర బి.సి ఐక్య వేదిక, అంజి అధ్యకులు – రాష్ట్ర బి.సి యువజన సంఘం, మోడి రాందేవ్ – కన్వీనర్ రాష్ట్ర బి.సి విద్యార్థి సంఘం, మణికంత – అధ్యక్షులు రాష్ట్ర బి.సి ప్రజా ప్రజా సమితి, గోరిగె మల్లేష్ యాదవ్ – చైర్మన్ – రాష్ట్ర బి.సి ఫ్రంట్, సి. రాజేందర్ అధ్యకులు తెలంగాణా బి.సి సంఘం, నిమ్మల వీరన్న – చైర్మన్ ఎంబిసి సంఘం, జి. కృష్ణ యాదవ్ – అధ్యక్షులు– ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం తదితర సంఘాల నేతలు సీఎం కు లేఖ రాసిన వారిలో ఉన్నారు.

## రేవంత్ రెడ్డి మూటల ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి కాదని, మూటల ముఖ్యమంత్రి అని మరోసారి తేలిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నాడు మూటలు మోసే పీసీసీ పదవి తెచ్చుకున్నారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పగా, నేడు డబ్బులు ఇచ్చే తన పదవిని కాపాడుకుంటున్నారని దేశమంతా తెలుసని చెప్పారు. 2015 నాటి ఓటుకు నోటు కుంభకోణం ఇంకా ఎవరూ మర్చిపోలేదని, అప్పటి నుంచి రేవంత్ రెడ్డికి బ్యాగ్ మ్యాన్ అని పేరొచ్చిందని ఎద్దేవా చేశారు. హైదరా బాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యంగ్ ఇండియా నేషనల్ హెరాల్డ్ కేసు చార్జిషీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పేరు కూడా ఈడీ చేర్చింది. రేవంత్ రెడ్డి గురించి నేటి మంత్రి, నాటి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బహిరంగంగా పత్రికా సమావేశంలో రూ.50 కోట్లు పెట్టి పీసీసీ అధ్యక్ష పదవి కొనుకున్నారని చెప్పారు. ఆయన మాటకు ఆరోజు ఆధారాలు లేకపోవచ్చు. కానీ నేడు ఆధారం ఉందంటూ చార్జిషీట్‌లో స్పష్టంగా ఎవరు డబ్బులు ఇచ్చారు, ఎంతిచ్చారు, ఏ పదవిని అమ్ముకున్నారో ఈడీ స్పష్టంగా చెప్పింది. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ఒక ఏటీఎంలా మారిందనేది వాస్తవమని, ఢిల్లీకి ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు అందిస్తూ రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారు.

BRANCH SHIFTING

మా విలువైన కస్టమర్ల కోసం, మా

PODILI

బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **25.08.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, Main Road,
Revenue Ward No.1, Near Old Bus Stand,
Podili, Prakasam District,
Andhra Pradesh State, Pin - 523240.
Phone No - 08499-242277, 8138911163.
Email id - mgpod2254@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

# అటవీ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం

**● అటవీ శాఖలో కఠిన నిబంధనలు ● దీంతో ఉమ్మడి అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ● ప్రజల తరఫున వారి సమస్యలను మా దృష్టికి తీసుకొస్తున్న ఎమ్మెల్యేలు ● అందుకే అటవీ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, రోడ్లు భవనాల, ఐటిడిఎ శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశాం ● క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి ఒక పరిష్కార మార్గాన్ని చూపిస్తాం ● అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం**



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః అటవీ శాఖలో కఠిన నిబంధనల వల్ల ఆ ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని, క్షేత్రస్థా యిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి ఒక పరిష్కార మార్గాన్ని చూపి స్తామని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. శనివారం సచివాలయంలో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో పంచాయతీ, ఆర్ అండ్ బీ, మౌలిక వస్తుల కల్పన సంబంధిత వర్కులకి అటవీ శాఖ అనుమతులకి ఏర్పడిన ఇబ్బందులను పరిష్కరించేందుకు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ... ఈ రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలోని కలెక్టర్లు, ఎంఎల్ఏ, ఎం ఎల్సీ, సీసీఎఫ్, డీఎఫ్ఓ, ఐటిడిఎ అధికారులు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు వెడ్మా బొజ్జు, కోవా లక్ష్మీ, పాల్వాయి హరీష్, అనిల్ జాదవ్, ఎంఎల్సీ దండే విఠల్ తదితరులు ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల తరఫున వారి సమస్యలను ఎమ్మెల్యేలు మా దృష్టికి తీసుకొస్తున్నారు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అడవి శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటిడిఎ శాఖలతో ఈరోజు సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశాము. క్షేత్రస్థా యిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చి ంచి ఒక పరిష్కార మార్గాన్ని చూపి స్తాము. అటవీ ప్రాంతాల్లోనీ ప్రజల అభివృద్ధికి పటవీశాఖ అధికారులు సహకరించాలి. కనీస రోడ్లు, ఆస్పత్రులు, పాఠశాలలు, తాగునీరు కరెంటు లైన్ ల ఏర్పాటుకు సహకారం అందించాలి. అడవి చట్టాలు అభయారంగే చట్టాల పేరుమీద ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దు. సరైన రోడ్లు లేకపోవడం వల్ల ఆపత్కాలంలో అంబులెన్సులు కూడా వెళ్లలేక పోతున్నాయి. అడవుల సరిహద్దుల్లో ఉండాల్సిన చెక్పోస్టులను.. గ్రామాల్లో ఏర్పాటుచేసి ఇబ్బందులు పెడుతున్నారు. మానవీయ కోణంలో అధికారులంతా సహకరించాలి. మేము పంపే రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలను పెండింగ్లో పెడుతున్నారు. 19 80 కంటే ముందు ఉన్న పల్లెల్లో రహదారులుంటే..అవి పాడైతే అక్కడ మరమ్మతులు చేపట్టవచ్చని, అవసరమైన చోట కొత్త రహధారులు అటవీ చట్టాలు చెబుతున్నాయి. అయినా అటవీ అధికారులు ఎందుకు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలి. అటవీ శాఖ నిబంధనలు అడ్డుగా ఉంటే.. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ నుంచి అనుమతులు తెప్పించాలి. అడవి మీద ఆధారపడ్డ ఆదివాసి గిరిజనులు, ఉత్పత్తులు సేకరించవచ్చని అటవీ చట్టం స్పష్టం చేస్తోంది. అయినా తునికాకు, పండ్ల సేకరణకు వెళ్లిన ఆదివాసీలను గిరిజనులను ఎందుకు ఇబ్బందులు పాలు చేస్తున్నారు. నిబంధనలకు లోబడే అధికారులు వ్యవహరించాలి.

**మంత్రి సీతక్క ఆవేదన :** హైదరాబాద్ వంటి నగరాల్లో స్కై వేలు, హైవేలు, ఆరు వరుసల రోడ్లు వస్తున్నాయి. అటవీ అభయారణ్య చట్టాల కారణంగా ములుగు వంటి ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి సదుపాయం లేకపోతే మా ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయి మా ప్రాంతం అభివృద్ధి కావద్దా. సరైన రహదారులు సదుపాయాలు రాక మేము చీకట్లోనే మగ్గిపోవాలా. అడవి ప్రాంతాలు, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరగనీయకపోతే అంతరాలు పెరుగుతాయి. ఆదివాసీలు ఆదిమ మానవులగానే మిగిలిపోతారు. ఆదివాసి ప్రజల కోసం ఏజెన్సీలో బైక్ అంబులెన్స్లను అందుబాటులోకి తెచ్చాము. వర్షాకాలంలో రోడ్డు లేకపోవడంతో బురదలో కూరుకు పోతున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలి. అడవి చట్టాలను ఉల్లంగించాలని చెప్పడం లేదు.

**వన్యప్రాణులకు ప్రమాదం అని రహదారులు వేయనీయకపోతే ఎలా?**

వన్యప్రాణులకు ప్రత్యేక బ్రిడ్జిలు వేయడం ద్వారా వాటిని కాపాడొచ్చు. ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా నైతే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలను అమలు చేయాలని కోరుతున్నాము. ప్రజల సౌకర్యార్థం అటవీ అభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయి. వాటిని వర్తింపజేసి ములుగు అదిలాబాద్ భద్రాద్రి కొత్తగూడెం బండి ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించండి. మేడారం జాతర కోసం ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వండి అని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు మంత్రి సీతక్క.

**AU SMALL FINANCE BANK LIMITED**
AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK
(A SCHEDULED COMMERCIAL BANK)
Regd. Office: 19-A, Dhuleshwar Garden, Ajmer Road, Jaipur - 302001, Rajasthan, (India).
(CIN:L36911RJ1996PLC011381)

**Demand Notice Under Section 13(2) of Securitisation Act of 2002**

As the loan account became NPA therefore the Authorized officer under section 13(2) of "The Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002" had issued 60 days demand notice to the borrowers/co-borrowers/ Mortgagers/Guarantors (collectively referred as "Borrowers") as given in the table. According to the notice if the borrowers do not deposit the entire amount within 60 days, the amount will be recovered from auction of the mortgage properties/secured assets as given below. Therefore you the borrowers are informed to deposit the entire loan amount along with future interest and expenses within 60 days from the date of demand notice, otherwise under the provisions of 13(4) and 14 of the said Act, the Authorized officer is free to take possession for sale of the mortgage properties/ secured assets as given below.

Borrowers to note that after receipt of this notice, in terms of Section 13(13) of the Act, 2002, you are prohibited and restrained from transferring any of the secured assets by way of sale, lease or otherwise, without prior written consent of the secured creditor.

Borrowers attention are attracted towards Section 13(8) r/w Rule 3(5) of The Security Interest (Enforcement) Rules, 2002 Act that the borrowers shall be entitled to redeem their secured asset upon the payment of the complete outstanding dues as mentioned below before the publication of auction notice, which thereafter shall cease to exist.

| Name of Borrower/Co-Borrower/Mortgagor/ Guarantor/Loan A/c No. | Date and Amount of Demand Notice Under Sec. 13(2) |
|---|---|
| **(Loan Ac/ No.) OD6666666666180813,** SLN Projects Private Limited Through It's Directors Mr. Modigiri Obulesh & Mr. Modigari Venkateswarlu (Borrower) Mr. Modigiri Obulesh S/o Mr. Obulesh Modigiri (Guarantor/Mortgagor) Mrs. Modigiri Anuradha W/o Mr. Modigiri Obulesh (Guarantor/Mortgagor) Mr. Modigiri Venkateswarlu S/o Mr. Modigiri Obliesh (Guarantor) Mr. Modigari Venkateswarlu S/o Mr. Obulesh Modigari (Guarantor) M/s. SLN Projects Formerly Known As M/s Sri Laxmi Narasimha Agencies Through Its Partners Mr. Modigiri Obulesh & Mrs. Modigiri Anuradha (Guarantor/Mortgagor) | 17/5/2025 Rs. 24,17,97,406/- (Rupees Twenty Four Crore Seventeen Lakh Ninety Seven Thousand Four Hundred Six Only) as on 17/5/2025 |

**Description of Mortgaged Property**
SCHEDULE OF HYPOTHICATION
First and Exclusive Charge by Way of Hypothecation on Book Debts, Inventory, & Movable Fixed Assets Both Present and Future.
SCHEDULE OF IMMOVABLE PROPERTIES MORTGAGED: -
1. All That Part and Parcel of Property, Independent House/Villa Bearing No. 19, Having Admeasuring 483.33 Sq. Yards. Bearing Villa/Plot No. 19, Forming Part of the Gated Community Named as "Cyprus Palms", in Survey No. 80/A, Situated at Hafeezpet Village, Serilingampally Mandal, District Ranga Reddy, Telangana. Owned by Mr. Modigiri Obulesh & Mrs. Modigiri Anuradha. Bounded as Under: -
**East: Villa No. 18, West: Road, North: Road, South: Villa No. 20**
2. All That Part and Parcel of Property, Independent House/Villa No. 84, Having Admeasuring 429.16 Sq. Yards, Forming Part of Gated Community Named as "Cyprus Palms", in Survey. No. 80/A, Situated at Hafeezpet Village, Serilingampally Mandal, District Ranga Reddy, Telangana. Owned by Mr. Modigiri Obulesh & Mrs. Modigiri Anuradha. Bounded as Under: -
**East: Villa No. 79, West: Road, North: Villa No. 85, South: Villa No. 83**
3. All That Part and Parcel of Property, Flat No. 1504, Having Built Up Area Admeasuring 1695 Sq. Ft. Tower No. 18, in 15th Floor/ 15th Level of the Building Named & Styled as "Prajay Megapolis", Situated at Survey No. 78, Hafeezpet Village, Serillingampally Mandal, Under GHMC Serillingampally Circle, District Ranga Reddy, Telangana. Owned by Sri Laxmi Narasimha Agencies, Presently Known as M/s. SLN Projects. Bounded as Under: -
**East: Open to Sky, West: Corridor & Open to Sky, North: Open to Sky, South: Open to Sky**
4. All That Part and Parcel of Property, Flat No. 104, Having Built up Area Admeasuring 1695 Sq. Ft. Tower No. 18 in First Floor/2nd Level of The Building Named & Styled as "Prajay Megapolis", Situated at Survey No. 78, Hafeezpet Village, Serillingampally Mandal, Under GHMC Serillingampally Circle, District Ranga Reddy, Telangana. Owned by Sri Laxmi Narasimha Agencies, Presently Known as M/s. SLN Projects. Bounded as Under: -
**East: Open to Sky, West: Corridor & Open to Sky, North: Open to Sky, South: Open to Sky**

**Date: 23/05/2025 Place: Prakasam, Andra Pradesh Authorised Officer AU Small Finance Bank Limited**

# జూన్ 2 నుంచి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌ల్లో స్లాట్ బుకింగ్



**● ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు ● తొమ్మిది ఎస్.ఆర్.వోల్లో అదనపు సిబ్బంది ● నిషేధిత భూముల వివరాలకు ప్రత్యేక పోర్టల్ ● వీలైనంత త్వరలో గ్రామపరిపాలనాధికారుల సేవలు ● నేడు రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు ● హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన స్లాట్ బుకింగ్ విధానాన్ని జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఆస్తుల క్రయ విక్రయదారులకు పారదర్శకంగా అవినీతి రహితంగా సమయం ఆదా అయ్యేలా మెరుగైన సేవలు అందించేందుకు ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ఇక్కడ మంచి ఫలితాలు రావడంతో ఈనెల 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేస్తున్నామని తెలిపారు. రెండు విడతల్లో కలిపి 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని, ప్రజల నుంచి అనూహ్యస్పందన లభించిందని 94 శాతం ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారని ఈ రెండు విడతల్లో కలిపి దాదాపు 36 వేల రిజిస్ట్రేషన్లు జరిగాయని తెలిపారు. ఇప్పటికే అమ లులో ఉన్న 47 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలో మాదిరిగానే మిగిలిన 97 చోట్ల స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రారంభిస్తున్నా మని ప్రకటించారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు. స్లాట్ బుకింగ్ విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా సులభతరమవుతుందని ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయింత్రం 5 గంటల వరకు స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని ఆస్తుల క్రయ విక్రయ దారులు స్లాట్ బుకింగ్ తర్వాత లాగిన్లో డిపార్ట్మెంట్ పోర్టల్ లో పూర్తి వివరాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. స్లాట్ బుకింగ్ విధానంపై శనివారం నాడు మంత్రి గారు అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదేనని స్పష్టం చేశారు.. రిజిస్ట్రేషన్ శాఖలో చేపట్టిన సంస్క రణల ఫలితంగా ప్రజ లకు మెరుగైన సేవలు అందడమేగాక పారదర్శకత పెరుగుతుందని అన్నారు. స్లాట్ బుకింగ్ విధానం దృష్ట్యా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వ్యవస్థీకరణ చేస్తున్నామని పని భారం అధికంగా ఉన్న పఠాన్చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, ఇబ్రహీం పట్నం , సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్న గర్, వనపర్తి, గద్వాల్ మొత్తం తొమ్మిది చోట్ల అదనపు సబ్ రిజిస్ట్రార్లతోపాటు సిబ్బందిని నియమిస్తున్నామని తెలిపారు. నిషేధిత జాబితాలోని ఆస్తులను ఎట్టి పరిస్థితుల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ చేయకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని భూ భారతి తరహాలో ప్రత్యేకంగా ఒక పోర్టల్ ను ఏర్పాటు చేశామని నిషేధిత ఆస్తుల వివరాలను అందులో పొందుపరచడం జరుగుతుందని తెలిపారు.

# ట్రంప్ అరాచక వాదం

డోనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చిన రోజు నుండి నిత్యం ఏదో ఒక వివాదంలో నిలుస్తూనే ఉన్నారు. ఒక్క దేశంతో,ఒక్క దేశాధినేతతో కూడా ఆయన సత్సంబంధాలు పెట్టుకున్న పాపాన పోలేదు. ఇష్టానుసారం సుంకాలతో మొదలుపెట్టి, మరలా అవకాశ రీత్యా వాటికి సడలింపులు ప్రకటిస్తూ,తర్వాత అదే బాదుడు బాదడంతో మొదలుపెడితేబీ ఫిబ్రవరిలో ఉక్రెయిన్ జెలెన్ స్కీతో వివాదం అయ్యాక ఇప్పుడు దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసాతో ఇంకొక వివాదంతో తెర మీదకి వచ్చారు. తానూ ఏం మాట్లాడినా చెల్లుతుందని, తానూ సర్వాధికారినని ప్రపంచానికి తెలియజేయడమే తన లక్ష్యమన్నట్టు ట్రంప్ వ్యవహరిస్తున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రాంఫోసాతో జరిగిన సంభాషణలో ట్రంప్ శ్వేతా జతహియ రైతులపై జరిగిన హింసలను 'వైట్ జనోసైడ్' అంటూ వివాదాస్పదంగా ప్రస్తావించటం, అమెరికా–దక్షిణాఫ్రికా సంబంధాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ మాటలు కేవలం ఒక దేశంలోని సమస్యను మాత్రమే కాదు, అంతర్జాతీయ వ్యాప్తంగా ట్రంప్ నాయకత్వంపై మరియు అమెరికా ఇమేజ్పై కూడా ప్రశ్నలు రేకెత్తిస్తున్నాయి. ట్రంప్ నిర్దేశించిన 'వైట్ జనోసైడ్' అంశం దక్షిణాఫ్రికాలోని వాస్తవ పరిస్థితికి చాలా దూరంగా ఉందని నిపుణులు, విదేశీ పరిశీలకులు విమర్శిస్తున్నారు. ఈ కారణంగా, ట్రంప్ ఆరోపణలను అంగీకరించని దేశాలు, సాంకేతిక వర్గాలు, సామాజిక వేదికలు ఒకటయ్యే అవకాశం ఉంది. అంతేకాక, అంతర్జాతీయ మాధ్యమాల్లో ట్రంప్ వర్గీకరించిన కొంత సమాచారంలో తప్పిదాలు, అబద్ధాలు ఉన్నట్లు తేలడంతో ట్రంప్ విశ్వసనీయత తీవ్రంగా పడిపోతూ ఉంది. ఈ పరిణామాలు ట్రంప్పై రెండు విధాలుగా ప్రభావం చూపవచ్చు. ఒకవైపు, ట్రంప్ ఆగ్రహపూరిత, విభేదాస్పద వ్యాఖ్యలు అమెరికా అంతర్జాతీయ స్థాయిలో మానవహక్కుల పరిరక్షకునిగా ఉన్న పాత్రను బలహీనపరుస్తాయి. అమెరికా ఒక వైపు సమానత్వం, సహనంమీద ఆధారపడి ఉన్న దేశం అని భావించే విదేశీ దేశాల దృష్టిలో ట్రంప్ వ్యాఖ్యలు దేశ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి. మరొక వైపు, అమెరికాలో అంతర్గత రాజకీయాల్లోనూ ఈ విషయాలు తీవ్ర విమర్శలకు దారితీస్తాయి. ఇంకోవైపు అంతర్జాతీయ రాజకీయాల్లో అమెరికా నాయకత్వం కుదించుకుపోయే ప్రమాదం కూడా ఉంది. ముఖ్యంగా, దక్షిణాఫ్రికా, ఆఫ్రికా ఖండం దేశాలతో ఉండే వ్యాపార, మిత్రత్వ సంబంధాలు ఈ తరహా అస్పష్ట వ్యాఖ్యల వల్ల పాడవుతాయేమో అన్న భయం ఎక్కువ. ట్రంప్ సరికొత్తగా ప్రకటించిన విధానాలు, సహకారాలు మళ్లీ పునర్విచారానికి లోనవుతాయి. ఇదంతా అమెరికా ఆర్థిక, రణనీతిక దృక్పథాల మీద ప్రభావం పడవచ్చు. మొత్తానికి, ట్రంప్ విభేదాస్పద వ్యాఖ్యలు, అర్థవంతమైన సమాచార లేకపోవటం, అంతర్జాతీయ స్థాయిలో అమెరికా ఇమేజ్ను దెబ్బతీస్తున్నాయి. ఇది ఆయన రాజకీయ భవిష్యత్తుకి ,పార్టీ గెలుపుకు కూడా హానికరం అవుతుం ది. ఇదే సమయంలో, అమెరికా నాయకత్వం గ్లోబల్ ఫోరంలో పడిపోయే అవకాశముంది. ట్రంప్ ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో ఆగ్రహపూరిత, సున్నితత్వం లేకుండా మాట్లాడే నాయకుడిగా పేరుపొందుతున్నాడు. జెలెన్స్కీతో జరిగిన మాటల యుద్ధం తర్వాత, రామఫోసాతో చేసిన ఈ వివాదాస్పద సంభాషణ మరింత బలమైన సంకేతాలను ఇస్తోంది. ఇది ట్రంప్ యొక్క అంతర్జాతీయ దృఢత్వానికి కాదు, కానీ అస్థిరతకు సూచికగా భావించవచ్చు. ప్రపంచ దేశాల పాలకులు, వ్యాపార వర్గాలు, మానవహక్కుల సంఘాలు ఈ విధమైన పునరావృత ఉద్రేకకర వ్యాఖ్యలను ఆమోదించలేవు. దీనివల్ల అమెరికా సహకార దేశాలతో సంబంధాలు దెబ్బతినే అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా, దక్షిణాఫ్రికా వంటి దేశాలతో వ్యాపార, వాణిజ్య, మానవవనరుల మార్పిడి, గ్లోబల్ రాజకీయ సమ్మేళనాల్లో ముడిపడిన అంశాల్లో ఈ విభేదాలు భిన్న అభిప్రాయాలను సృష్టిస్తాయి. ఇది ఒక భారీ ఆర్థిక, రాజకీయ సమస్యగా మారవచ్చు. మరింత ముఖ్యంగా, అమెరికా లోపల కూడా ట్రంప్ పట్ల జనాభా అభిప్రాయం మార్పులు వస్తున్నాయి. సక్రమమైన సమాచారాల పరిరక్షణ లేకపోవడం, ప్రజాస్వామ్యంలో వేర్పాటును పెంచడం వంటి కారణాలతో, ట్రంప్కి ప్రతిపక్ష దళాలు బలపడుతున్నాయి. ఇలాంటి రాజకీయ ఒత్తిడి అమెరికా లోపల శాంతి–స్థిరత్వానికి ప్రతికూలంగా మారే అవకాశం ఉంది.అంతర్జాతీయ వేదికల్లో ఈ విధమైన అసభ్యమైన ప్రవర్తన, అబద్ధ ప్రచారాలు అమెరికా ప్రతిష్ఠను దిగజార్చుతాయి. ఇది నాటకంగా మారిన ప్పటికీ, భవిష్యత్తు లో ట్రంప్ ప్రభావం తగ్గే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తు న్నాయి. ఇకగాక, అమెరికా పౌరులందరూ దీనిపై విపరీతంగా స్పందించి, ట్రంప్ నాయకత్వం మీద ప్రశ్నలు వేస్తున్నారు.ఈ సన్నివేశంలో, అమెరికా దౌత్య విధానాన్ని మరింత బాధ్యతాయుతంగా, సహనంతో మలచుకోవాల్సిన అవసరం తలెత్తింది.ఇకపోతే, ట్రంప్ రాజకీయ సత్తా నిలబెట్టుకోవాలనుకునే సందర్భంలో, ఈ తలపెట్టిన వివాదాలు ట్రంప్ రాజకీయ ప్రాధాన్యతను తగ్గించే అవకాశాలు ఉన్నాయి. అలాగే, అమెరికా ఇతర దేశాలతో కలిసి పనిచేయడం మరింత క్లిష్టమవుతుంది. ఈ పరిణామాలు, అమెరికా ప్రపంచ రణనీతిలో స్వదేశీ దృష్టికోణం మాత్రమే కాకుండా అంతర్జాతీయ సహకారానికి కూడా మించిపోయే మార్గాన్ని నిరోధి స్తాయి.కాబట్టి, ట్రంప్ ఇలాంటి వాదనలను తిరిగి పునరావృతం చేయకుండా, సత్యాన్ని బట్టి, పరిణామాలను జాగ్రత్తగా అంచనా వేసి, బాధ్యతాయుతంగా వ్యవహరించకపోతే, ఇది ఆత్మీయమైన రాజకీయ దెబ్బతిన్న వాతావరణాన్ని సృష్టించి, అమెరికా రాజకీయ, ఆర్థిక స్థితిగతులపై దీర్ఘకాలిక నష్టాలు కలిగించవచ్చు.ట్రంప్ ప్రవర్తన అమెరికా రాజకీయ ధోరణిని కూడా ప్రభావితం చేస్తుంది. సహకార దేశాలతో సంబం ధాలు తగ్గడం, వాణిజ్య ఒప్పందాలు పట్ల అనుమానం పెరగడం, భద్రతా రంగంలో మేళవింపు సవాళ్లు ఎదురవడం మొదలైనవి సంభవించవచ్చు. ముఖ్యంగా, ఆఫ్రికా ఖండం వంటి ప్రాంతాలపై అమెరికా వ్యూహాత్మక దృష్టి పరిగణలోకి తీసుకుంటే, ఈ అస్థిరత మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. ట్రంప్ యొక్క వ్యాఖ్యలు దక్షిణాఫ్రికా, ఉక్రెయిన్ వంటి దేశాలతో అమెరికా సంబంధాల పట్ల బలమైన అవగాహన కలిగి లేకపోవడం, అంతర్జాతీయ రాజకీయాల్లో పరిణామాలను తప్పుగా అర్థం చేసుకోవడం అని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. ఇకపోతే, అమెరికాలో ప్రజా అభిప్రాయం కూడా ఈ దిశలో మారుతోంది. కొంత మంది ట్రంప్ పట్ల అభిమానాన్ని కొనసాగి స్తున్నప్పటికీ, మరింత మంది అతని అసభ్యమైన, అడ్డమైన మాటలను విమర్శి స్తున్నారు. ఈ విభిన్నతలు రాజకీయ వర్గాల్లో, ఎన్నికలపై ప్రభావం చూపు తాయి. అంతర్జాతీయ రంగంలో, ట్రంప్ ప్రవర్తన వల్ల అమెరికా సార్వత్రిక ప్రభావం కూడా మెల్లగా తగ్గే ప్రమాదం ఉంది. ప్రపంచ దేశాలు, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు, అమెరికా పాలనను, దాని విధానాలను పునర్మూల్యాంకనం చేయవచ్చు. ఇది అమెరికా వాణిజ్య, సైనిక ప్రాధాన్యతలకు సవాలు.భవిష్యత్తులో, ట్రంప్ ఇదే రీతిలో కొనసాగితే, ఇది అమెరికాకు రాజకీ య ఇబ్బందులు మాత్రమే కాక, ఆర్థిక నష్టాలు, అంతర్జాతీయ ఖ్యాతి కోల్పోవ డం, సహకార దేశాల నుండి మద్దతు తగ్గిపోవడం వంటి పరిణామాలను తెచ్చుకోవచ్చు. దాంతో పాటు, దేశీయ రాజకీయాల్లో కూడా విభజనలు తీవ్రమ వ్వడం, జనవ్యతిరేక ఉద్యమాలు పెరగడం వంటివి చోటు చేసుకోవచ్చు. ఇకనైనా ట్రంప్ జాగ్రత్త పడకపోతే అమెరికా కూడా పాతాళంలోకి జారిపోవడం ఖాయం!

# ఆర్టికల్ 143 - న్యాయసలహా అధికారానికి కొత్త దిశ



- ఇది రాజ్యాంగంలోని "అడ్వైజరీ జ్యూరిస్డిక్షన్" విభాగంలో భాగం
- శాసనసభ ఆమోదించిన బిల్లులను ఆమోదించడంలో గవర్నర్లు ఆలస్యం
- రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టును న్యాయపరమైన స్పష్టత కోరిన కేంద్రం
- ప్రభుత్వం - న్యాయవ్యవస్థ మధ్య సమన్వయాన్ని పెంచే లా ఆ ర్టికల్ 143
- గవర్నరలపై కేంద్రం ప్రభావంతో రాష్ట్రాల పాలనా స్వతంత్రత కు ప్రమాదం

**తేజస్వి**
**హైదరాబాద్**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 తాజాగా భారత్లో రాజకీయ, న్యాయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి, సుప్రీం కోర్టుకు సలహా కోసం విజ్ఞప్తి చేయవచ్చు. ఇది భారత రాజ్యాంగంలోని "అడ్వైజరీ జ్యూరిస్డిక్షన్" విభాగంలో భాగం. ఈ నిబంధన, దేశ పాలనకు ఎంతో ప్రాధాన్యం కలిగిన అంశాలపై న్యాయపరమైన స్పష్టత ఇవ్వాలన్న ఉద్దేశంతో రూపొందించబడింది. ముఖ్యంగా రాజకీయ సంక్షోభాల సమయంలో లేదా రాజ్యాంగంలోని వివాదాస్పద అంశాలపై స్పష్టత అవసరమైనప్పుడు, ఆర్టికల్ 143 ద్వారా రాష్ట్రపతి తన అభిప్రాయం కోసం సుప్రీం కోర్టును సంప్రదించగలరు. ఈ ఆర్టికల్ను సుప్రీం కోర్టు అనేక సందర్భాల్లో ఉపయోగించింది. అయితే ఇటీవలి కాలంలో, ముఖ్యంగా 2024 చివరి నుంచి 2025 మొదట్లో, ఈ ఆర్టికల్ మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఈసారి కారణం తమిళనాడులో గవర్నర్ ఆర్.ఎన్. రవి తీసుకున్న చర్యలు. ఆయన శాసనసభ ఆమోదించిన బిల్లులను ఆమోదించడంలో ఆలస్యం చేయడంపై సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ సందర్భంలో కేంద్రం రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టును సంప్రదించడం ద్వారా న్యాయపరమైన స్పష్టత కోరింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారు, 2025లో ఈ ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీం కోర్టుకు పలు ప్రశ్నలు పంపారు. ముఖ్యంగా, గవర్నర్ బిల్లులను ఆమోదించడంలో సమయం పరిమితి ఉండాలా లేదా అన్నది ప్రధానంగా ఉండింది. ఆర్టికల్ 143కి సంబంధించి ముఖ్యమైన అంశం ఏమిటంటే, సుప్రీం కోర్టు ఇచ్చే సలహా ప్రభుత్వం పాటించాల్సిన అవసరం లేదు. ఇది "బైండింగ్" కాదు. అయినప్పటికీ, ఇది చాలా ముఖ్యమైన మార్గదర్శకంగా నిలుస్తుంది. ప్రభుత్వ విధానాలను నిర్ణయించడంలో ఇది ఒక నైతిక ఆధారంగా ఉపయోగపడుతుంది. ఈ విధంగా ఆర్టికల్ 143, ప్రభుత్వం మరియు న్యాయవ్యవస్థ మధ్య సమన్వయాన్ని పెంచే ఒక సాధనంగా ఉపయోగపడుతుంది.

ఇటీవలి పరిణామాల వల్ల రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్రతపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం గవర్నర్లను నియమించడం, గవర్నర్లు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను నిలిపివేయడం, లేదా ఆలస్యం చేయడం వంటివి రాజకీయంగా తీవ్ర విమర్శలకు గురవుతున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వాల ప్రజాస్వామ్యపరమైన పని తీరును తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. గవర్నర్ రాజ్యాంగానికి లొంగి పనిచేయాల్సిన అవసరం ఉన్నా, వారిపై కేంద్ర ప్రభావం అధికంగా ఉంటే, రాష్ట్రాల పాలనా స్వతంత్రత ప్రమాదంలో పడుతుంది. ఈ నేపథ్యంలో కేంద్రం రాజ్యాంగానికి అనుగుణంగా పని చేస్తోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ఇకపోతే, ఆర్టికల్ 143 ద్వారా వచ్చే సలహా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలను తీసుకుంటే, వాటికి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించే అవకాశముంది. ఇది సమాఖ్య విధానానికి వ్యతిరేకంగా

> **భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 143 తాజాగా భారత్లో రాజకీయ, న్యాయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజ్యాంగంలోని ఈ ఆర్టికల్ ప్రకారం రాష్ట్రపతి, సుప్రీం కోర్టుకు సలహా కోసం విజ్ఞప్తి చేయవచ్చు. ఇది భారత రాజ్యాంగంలోని "అడ్వైజరీ జ్యూరిస్డిక్షన్" విభాగంలో భాగం. ఈ నిబంధన, దేశ పాలనకు ఎంతో ప్రాధాన్యం కలిగిన అంశాలపై న్యాయపరమైన స్పష్టత ఇవ్వాలన్న ఉద్దేశంతో రూపొందించబడింది. ముఖ్యంగా రాజకీయ సంక్షోభాల సమయంలో లేదా రాజ్యాంగంలోని వివాదాస్పద అంశాలపై స్పష్టత అవసరమైన పుడు, ఆర్టికల్ 143 ద్వారా రాష్ట్రపతి తన అభిప్రాయం కోసం సుప్రీం కోర్టును సంప్రదించగలరు.**

మారే అవకాశం ఉంది. కేంద్రం తాను ఏ విషయాన్ని సుప్రీం కోర్టుకు పంపాలో నిర్ణయించవచ్చు. రాష్ట్రాల అభిప్రాయం లేకుండా మాత్రమే దీనిని ప్రాసెస్ చేయడం, సమాఖ్య స్వభావాన్ని దెబ్బతీయొచ్చు. ఇది ప్రత్యేకించి విభిన్న రాజకీయ పార్టీలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వాలకు అన్యాయంగా మారే ప్రమాదం ఉంది.

ఈ నేపథ్యంలో, కేంద్రం తీసుకునే ప్రతి చర్యలో రాజ్యాంగ స్ఫూర్తి ఉండాలి. సుప్రీం కోర్టు సలహా ప్రభుత్వానికి ఒక మార్గ నిర్దేశం మాత్రమే. దాన్ని బలవంతంగా అమలు చేయలేరు. అయితే సలహాలో వచ్చే అంశాలు, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రభావం చూపే విధంగా ఉంటే, వాటిని అమలు చేయకపోవడం కూడా ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తుంది. అందువల్ల, ఆర్టికల్ 143ను ఉపయోగించే విధానం బాధ్యతాయుతంగా ఉండాలి. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వాల స్వతంత్రతకు భంగం కలిగకూడదు. ఆర్టికల్ 143 ద్వారా సుప్రీం కోర్టును సంప్రదించడం, ఒక విధంగా న్యాయపరమైన భద్రతను పొందడానికే కాదు, రాజకీయంగా తన నిర్ణయాలను న్యాయబద్ధం చేయడానికీ కేంద్రానికి ఉపయోగపడుతుంది. అయితే ఇది జాగ్రత్తగా చేయాలి. సుప్రీం కోర్టు ఇచ్చే సలహా నిష్పాక్షికంగా ఉండాలి. ఈ విషయాన్ని గమనించకుండా, కేంద్రం దాన్ని తన అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తే, అది ప్రజాస్వామ్యానికి హానికరంగా మారుతుంది.

ఇలాంటి సందర్భాల్లో, రాజ్యాంగ నిపుణులు, న్యాయవాదులు, రాజకీయ పండితులు అందరూ ఒకే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలోని ప్రతి నిబంధన, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఉపయోగపడాలి. రాజ్యాంగంలోని శక్తులను కేంద్రం మరియు రాష్ట్రాలు సమతుల్యతతో వినియోగించాలి. ఒకవేళ కేంద్రం రాజ్యాంగాన్ని కేంద్రీకృతంగా మలచుకునే ప్రయత్నం చేస్తే, అది భారత సమాఖ్య నిర్మాణానికి విఘాతం కలిగించే ప్రమాదం ఉంది.


ఈ నేపథ్యంలో, ఆర్టికల్ 143 వినియోగంపై సమగ్ర చర్చ అవసరం. దానివల్ల వచ్చే ప్రభావాలు కేంద్ర–రాష్ట్ర సంబంధాలపై ఎలా ఉంటాయో నిర్దిష్టంగా విశ్లేషించాలి. కేంద్రం, రాష్ట్రాల అధికారాన్ని గౌరవించాలి. అదే విధంగా, గవర్నర్లు రాజ్యాంగానికి విధేయంగా ఉండాలి. ఒకవేళ వారు కేంద్రానికి మాత్రమే విధేయంగా వ్యవహరిస్తే, అది ప్రజా మద్దతుతో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వాలకు అపచారం అవుతుంది.

మొత్తానికి, ఆర్టికల్ 143 అనే రాజ్యాంగ నిబంధన ప్రస్తుతం భారత రాజకీయ వ్యవస్థకు మార్గదర్శకంగా మారుతోంది. దీన్ని ఎలా ఉపయోగిస్తున్నామన్నదే భారత ప్రజాస్వామ్య పరిపక్వతకు సంకేతంగా నిలుస్తుంది. కేంద్రం, న్యాయవ్యవస్థ, రాష్ట్రాలు ు అన్నీ పరస్పర గౌరవంతో, రాజ్యాంగ పరిధుల్లోనే పని చేయాలి. అప్పుడే భారత ప్రజాస్వామ్యం బలపడుతుంది. అప్పుడే నిజమైన ఫెడరల్ వ్యవస్థ స్ఫూర్తితో దేశం ముందుకు సాగుతుంది.తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆర్టికల్ 143 చర్చకు కేంద్రబిందువై మారడం అత్యంత గమనార్హం. భారత రాజ్యాంగం ఎంతో ప్రజాస్వామ్య స్ఫూర్తితో రూపొందించబడింది. ఇందులోని ప్రతి నిబంధన, ప్రజల హక్కులను పరిరక్షించడానికే కాదు, కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య సమతుల్యతను నెలకొల్పడానికీ రూపొందించబడింది. ఈ పరిప్రేక్ష్యంలో, ఆర్టికల్ 143 ఒక శక్తివంతమైన సాధనం అయినప్పటికీ, దాన్ని ఉపయోగించడంలో మితి, న్యాయం, రాజ్యాంగ నైతికత కీలకంగా మారతాయి.

సుప్రీం కోర్టు సలహా అనేది రాజ్యాంగ పరంగా కట్టుబాటు కావలసినది కాకపోయినా, ప్రజల నమ్మకాన్ని పెంపొందించేందుకు దాన్ని గౌరవించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వాల అధికారం, స్వతంత్రతలను కేంద్రం గౌరవించకపోతే, అది ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచే ప్రమాదం కలిగిస్తుంది. గవర్నర్ వ్యవస్థను కేంద్రం ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగించుకుంటే, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాల పరిపాలన అధికారం దెబ్బతింటుంది. ఇదే సమయంలో, రాష్ట్రపతి ద్వారా సుప్రీం కోర్టును సంప్రదించడం అనేది రాజ్యాంగ పరిధిలో ఉండే ప్రక్రియ కావడం వల్ల, దానిని బాధ్యతాయుతంగా వినియోగించాల్సిన అవసరం తలెత్తుతుంది.

భారతదేశం ఒక సమాఖ్య వ్యవస్థగా ఉండాలంటే, ప్రతి రాజ్యాంగ నిబంధనను స్ఫూర్తితో పాటించాలి. ఆర్టికల్ 143 వంటి నిబంధనల ప్రయోజనం న్యాయపరమైన స్పష్టత కల్పించడం మాత్రమే కాదు, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం కూడా. కేంద్రం మరియు రాష్ట్రాలు పరస్పర గౌరవంతో పనిచేయడం వల్లే దేశం ప్రజాస్వామ్య మార్గంలో ముందుకు సాగుతుంది. రాజ్యాంగంలోని తటస్థత, సమతుల్యత అనే విలువలు కాపాడబడితేనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమవుతుంది. ఆర్టికల్ 143ను ఉపయోగించే ప్రతి సందర్భం, రాజ్యాంగ విలువలకు నివాళిగా మారాలి. అప్పుడు మాత్రమే భారత ప్రజాస్వామ్యం గౌరవనీయంగా నిలబడగలదు.

# రాజస్థాన్ కోటలో ఆత్మహత్యలు ఆపలేమా?



- భారతదేశ "కోచింగ్ రాజధాని"గా పేరొందిన కోట
- దశాబ్దాలుగా లక్షలాది యువత ఆశయాలకు నిలయం
- కానీ నిరంతర ప్రవాహంగా మారిన విద్యార్థుల ఆత్మహత్యలు
- విద్యార్థుల ఆత్మహత్యల ఆందోళనకర మంటూ సుప్రీంకోర్టు సైతం ఆగ్రహం
- తీవ్రమైన విద్యా పోటీలో చిక్కుకున్న బలహీన యువత రక్షించడం ఎవరి తరం

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట నగరం దశాబ్దాలుగా లక్షలాది యువత ఆశయాలకు నిలయంగా మారింది. భారతదేశ "కోచింగ్ రాజధాని"గా పేరొందిన ఇది ఐఐటి, ఎయిమ్స్ వంటి అత్యంత ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ మెడికల్ కళాశాలల్లో ప్రవేశానికి సువర్ణ మార్గం అందిస్తుందని వాగ్దానం చేస్తుంది. అయితే ఈ విద్యాపరమైన ఆశల వెనుక భయంకరమైన వాస్తవం ఉంది. ఇక్కడ విద్యార్థుల ఆత్మహత్యల నిరంతర ప్రవాహంగా మారింది. 2023లో నగరం 26 విద్యార్థి ఆత్మహత్యలు, 2025లో ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఈ భయంకర సంఖ్య జాతీయ స్థాయిలో ఆందోళన రేకెత్తించి, భారత సుప్రీంకోర్టు నుండి తీవ్ర విమర్శలకు దారితీసింది.

**సుప్రీం కోర్టు తీవ్ర ప్రశ్న:** ఇటీవల మే 23, 2025న, భారత సుప్రీంకోర్టు కోటలో విద్యార్థుల ఆత్మహత్యల ఆందోళనకర పెరుగుదలపై రాజస్థాన్ ప్రభుత్వాన్ని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రశ్నించింది. దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిన అత్యున్నత న్యాయస్థానం ఆవేదనతో రాజస్థాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "ఈ పిల్లలు ఎందుకు చనిపోతున్నారు? రాష్ట్రంగా మీరు ఏం చేస్తున్నారు? ఈ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు ? కోటలో మాత్రమే ఎందుకు? మీరు దీని గురించి ఆలోచించలేదా?" వంటి అనేక ప్రాణాలను సంధించింది.అనేక చర్యలు ప్రకటించినప్పటికీ, విద్యార్థుల మరణాలు నిరంతరంగా ఆమోదయోగ్యం కాని రీతిలో ఉండటం సుప్రీం కోర్టు జోక్యానికి దారితీసింది. ఇది తీవ్రమైన విద్యా పోటీలో చిక్కుకున్న బలహీన యువతను రక్షించడంలో వ్యవస్థాగత వైఫల్యాన్ని హైలైట్ చేస్తుంది. సుప్రీంకోర్టు ఉపరితల పరిష్కారాలకు మించి పటిష్టమైన సమర్థవంతమైన పరిష్కారాలను ఆశిస్తున్నట్లు వ్యాఖ్యలు సూచిస్తున్నాయి.

**కోట ప్రత్యేక ఆకర్షణ – ఆశయాల కేంద్రం:** "కోచింగ్ రాజధాని"గా కోట ప్రత్యేక గుర్తింపు ఐఐటి, ఎయిమ్స్ వంటి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడంపై దాని ఏకైక దృష్టి నుండి ఉద్భవించింది. సంప్రదాయ పాఠశాలలకు భిన్నంగా ఈ కేంద్రాలు ఈ నిర్దిష్ట పరీక్షలను ఛేదించడానికి రూపొందించబడిన అత్యంత ప్రత్యేకమైన, తీవ్రమైన శిక్షణను అందిస్తాయి. కోచింగ్ కేంద్రంగా కోట దృగ్విషయం 1980ల చివరలో 1990ల ప్రారంభంలో సంక్లిష్ట పరీక్షలను ఛేదించడానికి క్రమబద్ధమైన విధానాన్ని ప్రారంభించిన కొద్ది మంది దార్శనిక ఉపాధ్యాయులకు గుర్తించవచ్చు. మాజీ ఇంజనీర్ వి.కె. బన్సాల్ను కోట కోచింగ్ పరిశ్రమ పితామహుడిగా పరిగణిస్తారు. ఆయన విజయం బన్సాల్ క్లాసెస్ స్థాపనకు దారితీసింది. ఇది ఇతరులకు నమూనాగా మారింది. అలెన్ కెరీర్ ఇన్స్టిట్యూట్, రెజొనెన్స్, వైబ్రెంట్ అకాడమీ, కెరీర్ పాయింట్ వంటి ఇతర ప్రముఖ సంస్థలు విజయం, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు తమ పిల్లలకు ప్రయోజనం కోరుకునే తల్లిదండ్రుల డిమాండ్తో ఆకర్షించబడ్డాయి. మెట్రో నగరాలతో పోలిస్తే నగరంలోని ప్రశాంతమైన వాతావరణం, తక్కువ జీవన వ్యయం, తక్కువ అంతరాయాలు ప్రారంభంలో దాని ఆకర్షణకు దోహదపడ్డాయి.

**ఒత్తిడికి నిలయం – కోచింగ్ కేంద్రాలు సౌకర్యాలు:** ఇటీవలి నివేదికల ప్రకారం, కోటలో 250కి పైగా నమోదిత కోచింగ్ సంస్థలు ఉన్నాయి. నమోదు కాని లేదా చిన్న కేంద్రాల సంఖ్య ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. అగ్రశ్రేణి కోచింగ్ కేంద్రాలు ఆధునిక తరగతి గదులు, గ్రంథాలయాలు, కొన్నిసార్లు హాస్టల్ సౌకర్యాలు అందిస్తున్న ప్పటికీ, చాలా మంది విద్యార్థుల జీవన పరిస్థితులు చాలా తేడా ఉంటాయి. చాలా మంది విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో లేదా పేయింగ్ గెస్ట్ వసతులలో నివసిస్తున్నారు. విద్యా విషయాలపై మాత్రమే దృష్టి ఉంటుంది. తరచుగా వినోద కార్యకలా పాలు, వ్యక్తిగత స్థలం, ఆరోగ్యకరమైన పని–జీవిత సమతుల్యతను నిర్లక్ష్యం చేస్తారు.

**విద్యార్థుల్లో ఒత్తిడి కారణాలు:** కోటవిద్యార్థులపై ఉన్న తీవ్ర ఒత్తిడి బహుముఖంగా ఉంటుంది. రోజుకు 12–18 గంటల తీవ్రమైన అధ్యయన షెడ్యూల్స్, వారపు పరీక్షలు, నిరంతర ర్యాంకింగ్, నిరంతర పోటీ, పని తీరు ఆందోళన వాతావరణాన్ని సృష్టిస్తాయి. చాలా మంది విద్యార్థులు మధ్యతరగతి కుటుంబాల నుండి వస్తారు. వారు కోట కోచింగ్లో తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా వారిపిల్లలు విజయం సాధించి ఆర్థిక త్యాగాన్ని సమర్థించుకోవాలని అపారమైన ఒత్తిడి ఉంటుంది. ఇంజనీరింగ్ మెడిసిన్ భారతదేశంలో ఏకైక "విజయవంతమైన" వృత్తి మార్గాలుగా పరిగణించబడతాయి. ఇది ఈ పరీక్షలకు ముడిపడి ఉన్న తీవ్రమైన సామాజిక ధృవీకరణకు దారితీస్తుంది. మొదటిసారి ఇంటికి దూరంగా, కుటుంబం పరిచయస్తుల మద్దతువ్యవస్థలకు దూరంగాఉండటం తీవ్రమైన ఒంటరితనం, ఇంటిపై బెంగకు దారితీస్తుంది. కోచింగ్ పరిశ్రమ లాభాల ఆధారిత నమూనా తరచుగా ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది. ఈ పరీక్షలలో వైఫల్యం జీవితంలో వైఫల్యానికి సమానమనే నమ్మకం నిరాశ నిస్సహాయ భావాలకు దారితీస్తుంది.

**విషాదానికి మూల కారణాలు:** ఆత్మహత్యల రేట్లు పెరుగుదలకు కారణాలుఒకదానితోఒకటి ముడిపడి ఉన్నాయి.నిరంతర మూల్యాం కనాలు, ర్యాంకుల బహిరంగ ప్రదర్శనలు ప్రమాణాలను అందుకోలేకపోతామనే భయాన్ని పెంచుతాయి. కుటుంబ మద్దతు లేకపోవడం, అర్థవంతమైన సంబంధాలను ఏర్పరచుకోవడంలో ఇబ్బంది, గంటల తరబడి ఒంటరిగా చదువుకోవడం వల్ల ఏకాంతం ఒంటరితనం పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయంకోరడానికి సామాజిక కళంకం, తల్లిదండ్రుల అపార్థం కారణంగా సంకోచం ఉంటుంది. కఠినమైన షెడ్యూల్లు విశ్రాంతి, వినోదం, భావోద్వేగ ప్రక్రియకు చాలా తక్కువ సమయాన్ని ఇవ్వడం వల్ల బర్న్అవుట్ అలసట కలుగుతాయి. విద్యార్థులు తరచుగా భావోద్వేగ స్థితిస్థాపకత, ఒత్తిడి నిర్వహణ నైపుణ్యాలతో సిద్ధంగా ఉండరు. ఇటీవలి ఆదేశాలు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన కౌన్సెలర్లు, చికిత్సకుల లభ్యత, ప్రాప్యత సరిపోదు. కోచింగ్ పరిశ్రమ లాభాల–ఆధారిత స్వభావం కొన్నిసార్లు ఫలితాల కోసం విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది.

**ఇప్పటివరకు తీసుకున్న చర్యలు:** సంక్షోభానికి ప్రతిస్పందనగా, రాజస్థాన్ ప్రభుత్వం కోచింగ్ సంస్థలు వివిధ చర్యలను అమలు చేశాయి. కోచింగ్ కేంద్రాలకు కొత్త మార్గదర్శకాలు జారీ చేయబడ్డాయి. వీటిలో తప్పనిసరి వారపు సెలవులు, పరీక్షల సమయ నియంత్రణ, పనితీరు ఆధారంగా విద్యా ర్థులను విభజించకపోవడం, మానసిక కౌన్సెలింగ్, 120 రోజులలోపు సులభంగా నిష్క్రమించే రీఫండ్ విధానాలు ఉన్నాయి. మాన సిక ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, కోచింగ్ కేంద్రాలలో వృత్తిపరమైన మానసిక వైద్యులు, కౌన్సెలర్లను తప్పనిసరిగా నియమిస్తున్నారు. ప్రమాదంలో ఉన్న విద్యార్థులను గుర్తించడానికి సిబ్బందికి గేట్కీపర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. హాస్టళ్లకు "ఆత్మహత్య–నిరోధక" సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందులో సీలింగ్ ఫ్యాన్లకు స్ప్రింగ్–లోడెడ్ పరికరాలు, బాల్కనీలలో లాబీలలో ఆత్మహత్య ప్రయత్నాలను భౌతికంగా నిరోధించడానికి వలలను అమర్చడం వంటివి ఉన్నాయి. పర్యవేక్షణలో భాగంగా, హాస్టల్ వార్డెన్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేయడానికి "దర్వాజే పే దస్తక్" వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం పోలీసుల "కాళికా స్క్వాడ్" కూడా పనిచేస్తుంది. ప్రభుత్వ చట్టం పరంగా, రాజస్థాన్ కోచింగ్ సెంటర్ల (నియంత్రణ) బిల్లు 2025 ఈ రంగాన్ని నియంత్రించడం, వాణిజ్యీకరణను అరికట్టడం, నమోదును తప్పనిసరి చేయడం, నిబంధనలను పాటించని వారికి జరిమానాలు విధించడం లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లా యంత్రాంగం ద్వారా "కలెక్టర్తో డిన్నర్", "సంవాద్" వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ చర్యలు ప్రశంసనీయం అయినప్పటికీ, చాలా మంది విమర్శకులు అవి ఎక్కువగా ప్రతిస్పందన "తాత్కాలిక పరిష్కారాలు" అని వాదిస్తున్నారు. అవి తీవ్రమైన పోటీ, అవాస్తవ అంచనాలు, ఒత్తిడిని నడిపించే వాణిజ్యీకరణ వంటి ప్రాథమిక వ్యవస్థాగత సమస్యలను పరిష్కరించవు.

**ముందుకు వెళ్లే మార్గం: మానవీయ భవిష్యత్తు కోసం సమగ్ర పరిష్కారాలు** కోటలో ఆత్మహత్యలను నిరోధించడానికి అన్ని వాటాదారుల భాగస్వామ్యంతో బహుముఖ, సానుభూతితో కూడిన నిరంతర విధానం అవసరం. వ్యవస్థాగత విద్యా సంస్కరణలు చేపట్టాలి. ఇందులోజేఈఈ, నీట్ వంటివాటి ఏకైక దృష్టిని తగ్గించడం, వృత్తి శిక్షణ, నైపుణ్య ఆధారిత విద్య, చిన్న వయస్సు నుండే ప్రత్యామ్నాయ వృత్తి మార్గాలను ప్రోత్సహించడం వంటివి ఉంటాయి. బట్టీ పట్టడం కాకుండా సామాజిక–భావోద్వేగ అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచన, జీవిత నైపుణ్యాలను పాఠ్యప్రణాళికలో చేర్చడం ద్వారా సమగ్ర అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. పరీక్షా నిర్మాణాలను, గ్రేడింగ్ విధానాలను తిరిగి మూల్యాంకనం చేసి విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి.తల్లిదండ్రులు, సమాజం ఆలోచనలను మార్చడం అత్యవసరం. తల్లిదండ్రులకు వాస్తవిక అంచనాలపై, విద్యా మార్కుల కంటే మానసిక శ్రేయస్సును పెంపొందించడంపై, మానసిక ఆరోగ్య కళంకాన్ని తొలగించడంపై తప్పనిసరి వర్క్షాప్లు, అవగాహన ప్రచారాలు నిర్వహించాలి. విజయం విస్తృత నిర్వచనాన్ని ప్రోత్సహించాలి, తద్వారా ప్రతి బిడ్డ వారి పరీక్ష ఫలితాలతో సంబంధం లేకుండా విలువైనదిగా భావించే సంస్కృతిని పెంపొందించవచ్చు.పటిష్టమైన మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలు అవగాహన కల్పించాలి. తగినంత సంఖ్యలో అర్హత కలిగిన మనస్తత్వవేత్తలు, మనోరోగ వైద్యులు, కౌన్సెలర్లు విద్యార్థులందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చూడాలి. అన్ని కోచింగ్ సంస్థలు, పాఠశాలలలో తప్పనిసరి మానసిక ఆరోగ్య విద్య, ఒత్తిడి నిర్వహణ వర్క్షాప్లు అమలు చేయాలి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడాన్ని సాధారణీకరించాలి. బాగా ప్రచారం చేయబడిన, తగినంత సిబ్బందితో కూడిన ఇరవై నాలుగు గంటల సంక్షోభ హెల్ప్లైన్లు అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవాలి.కోచింగ్ సంస్థలకు కఠిన నిబంధనలు జవాబుదారీతనం అవసరం. ప్రస్తుత కొత్త మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలి, నిబంధనలను పాటించని వారికి గణనీయమైన జరిమానాలు విధించాలి. హామీతో కూడిన విజయాన్ని వాగ్దానం చేసే తప్పుదారి పట్టించే ప్రకటనలను నిషేధించాలి. తరగతి పరిమాణాలను పరిమితం చేయాలి, ఆరోగ్యకరమైన విద్యార్థి–కౌన్సెలర్ నిష్పత్తిని తప్పనిసరి చేయాలి, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే మరింత మానవీయ అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించాలి. తమకు సరిపోదని భావించే విద్యార్థులకు సులభమైన నిష్క్రమణ ఎంపికలు, పూర్తి, సకాలంలో రీఫండ్లను నిర్ధారించాలి.

# బిజినెస్

## అనుష్క శర్మ విడుదల చేసిన సెంట్రమ్ రీఛార్జ్ ఎనర్జీ డ్రింక్ మిక్స్

సమగ్ర మల్టీవిటమిన్ మద్దతులో ప్రజాదరణ పొందిన సెంట్రమ్, నేడు పోటీతో కూడిన ఎనర్జీ డ్రింక్ మిక్స్ విభాగంలోకి సెంట్రమ్ రీఛార్జ్ విడుదలతో దాని ఉత్పత్తి శ్రేణిని విస్తరించించామని ప్రకటించింది. ఈ వినూత్న ఉత్పత్తిని వినియోగదారులు రోజువారీ కార్యకలాపాల సమయంలో కోల్పోయిన, శరీరానికి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను తిరిగి భర్తీ చేసేందుకు వీలుగా తయారు చేశారు. ఇది శక్తిని, రోగనిరోధక శక్తిని, శరీరానికి కావలసిన నీటిని అందించేందుకు మద్దతు ఇస్తుంది. ఈ ఉత్పత్తి ఇండివిడ్యువల్ సాచెట్లలో ప్యాక్ అయి, ప్రయాణంలో వినియోగానికి అనువుగా ఉంటుంది. కొత్త ఆవిష్కరణ గురించి హాలియన్ ఐఎస్సిలోని విటమిన్ అండ్ మినరల్ సప్లిమెంట్స్ కేటగిరీ లీడ్ – విటమిన్ అండ్ మినరల్ సప్లిమెంట్స్, అతిష్ నేగి మాట్లాడుతూ, "సెంట్రమ్ రీఛార్జ్ను మా సెంట్రమ్ ఇండియా పోర్ట్ఫోలియోకు జోడించడానికి మేము సంతోషిస్తున్నాము. సెంట్రమ్ రీఛార్జ్ అనేది శక్తి, హైడ్రేషన్కు పోషకమైన పరిష్కారంగా, ముఖ్యమైన అవసరాన్ని తీరుస్తుందని మేము విశ్వసిస్తున్నాము– ఇది నేటి వినియోగదారుల చురుకైన జీవనశైలికి అనుగుణంగా ఉంటుంది. సెంట్రమ్ రీఛార్జ్ కేవలం ఎనర్జీ డ్రింక్ మిశ్రమం మాత్రమే కాదు. ఇది రోజువారీ ఆహారంతో పాటు తీసుకున్నప్పుడు శక్తి, రోగనిరోధక శక్తి, హైడ్రేషన్కు మద్దతు ఇవ్వడానికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. సాధారణంగా అనేక పోటీ ఉత్పత్తులలో ఉండే అదనపు చక్కెరలు లేకుండా దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చాము. వివిధ రకాల వినియోగదారుల సూక్ష్మపోషక అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీన్ని జాగ్రత్తగా తయారు చేశాము. ఇది పిల్లలకు మరియు పెద్దలకు 2 వేరియంట్లలో అందుబాటులో ఉంది" అని వివరించారు.



## పాఠశాల విద్యలో "వ్యక్తిగత అనుకూల అభ్యసన "



న్యూఢిల్లీ: భారతదేశ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో వ్యక్తిగత అనుకూల అభ్యసనను విస్తృతంగా వాడుకలోకి తెచ్చేందుకు ఏర్పడిన మార్గదర్శక సంస్థ పిఏఎల్ వర్క్స్ , ఈరోజు న్యూఢిల్లీలో ప్రారంభించబడింది. ఈ భాగస్వామ్యం– ఎడ్ టెక్ ఆవిష్కర్తలని, విద్యారంగంలో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలని, పరిశోధన నిపుణులని, ఎకోసిస్టమ్ ఎనేబులర్లని, ఫండర్లని, దాతృత్వ సంస్థలని, ప్రభుత్వ రంగ సంస్థలని ఒకచోట చేర్చి, విభిన్న నైపుణ్యాలని ఏకంచేసి, ఎడ్యుకేషన్ టెక్నాలజీ (ఎడ్ టెక్ )ని సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా, భారతదేశంలోని ప్రతి విద్యార్థి అభ్యసన ఫలితాలను మెరుగుపర్చ డానికి ప్రయత్నిస్తుంది. భారతదేశం తన విద్యా ప్రయాణంలో ఒక కీలకమైన దశలో ఉంది. భారత ప్రభుత్వం నిపుణ్ భారత్ మిషన్ కింద ఫౌండేషనల్ లెర్నింగ్కు ప్రాధాన్యత ఇవ్వడాన్ని, రాష్ట్రాలలో డిజిటల్ అడాప్షన్ వేగంగా పురోగమించడాన్ని పరిగణలోకి తీసుకుంటే, సందర్భోచితమైన, ఋజువుతో కూడిన, టెక్–ఎనేబుల్డ్ సొల్యూషన్లను పెద్ద ఎత్తున అవలంబించే అవకాశం గతంలో కంటే ఇప్పుడు ఎక్కువగా ఉంది. విద్యా వ్యవస్థలోని మేధావుల సమక్షంలో, పిఏఎల్ వర్క్స్ నిర్వహించిన 'లెర్నింగ్ ఫర్ ఆల్, ఎట్ స్కేల్: ఎక్స్ప్లోరింగ్ ది రోల్ ఆఫ్ ఇన్నోవేషన్, టెక్, అండ్ పార్టనర్షిప్' అనే సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు, భారతదేశ తరగతి గదులలో ఈ లక్ష్యాన్ని వాస్తవంగా మార్చడానికి ఏమేం అవసరమో చర్చించి తదుపరి కార్యాచరణపై దృష్టి సారించారు.

**పిఏఎల్ గురించి పలువురు మేధావుల అభిప్రాయాలు:**

"భారతీయ తరగతి గదులలో అభ్యసన స్థాయిలు చాలా వైవిధ్యమైనవి. విద్యార్థులు అభ్యసన గ్రాఫులో విభిన్న పాయింట్ల వద్ద ఉంటారు. ఉపాధ్యాయుల నైపుణ్యాలు మరియు బలాలలో కూడా వైవిధ్యం ఉంది. పర్సనలైజ్డ్ అడాప్టివ్ లెర్నింగ్ (పిఏఎల్) ఈ వైవిధ్యతను చాలా సమర్థవంతంగా పరిష్కరిస్తుందని నిరూపించబడింది. పిఏఎల్ వర్క్స్ భారతదేశ ఎడ్ టెక్ ఎకోసిస్టమ్ వృద్ధిని వేగవంతం చేస్తుందని, దేశవ్యాప్తంగా సహకారాన్ని, స్థిరమైన ప్రభావాన్ని పెంపొందిస్తుందని నేను ఆశిస్తున్నాను." **– డాక్టర్ సంతోష్ మాథ్యూ, కంట్రీ లీడ్ – పబ్లిక్ పాలసీ అండ్ ఫైనాన్స్, గేట్స్ ఫౌండేషన్**

"పిఏఎల్ యొక్క ప్రభావం విప్లవాత్మకమని చెప్పడానికి సంకోచించే పని లేదు. క్షేత్రస్థాయిలో దీనిని అమలు చేసినప్పుడు, ఇది తరగతిగదిని 'వన్ సైజ్ ఫిట్స్ ఆల్' మోడల్ నుండి ప్రతి విద్యార్థి అభ్యాస ప్రయాణం ప్రత్యేకమైనదని గుర్తించి, తగిన మద్దతు ఇచ్చే శక్తివంతమైన వాతావరణంగా మారుస్తుంది. దేశవ్యాప్తంగా చాలా పాఠశాలలు ఏ ఆధారాలు లేకుండానే ఎడ్ టెక్ పరిష్కారాలను చాలా కాలంనుండి అమలుపరుస్తున్నాయి. పిఏఎల్ వర్క్స్ మరియు దాని సభ్యులు ఎంచుకున్న 'ఎవిడెన్స్ బ్యాక్డ్ అప్రోచ్' చూడటం నాకు అపారమైన ఆనందాన్ని కలిగిస్తుంది. నిర్దిష్టమైన ఆధారాలపై ఆధారపడిన పిఏఎల్ వంటి పరిష్కారాలు భారతదేశంలో విద్య యొక్క భవిష్యత్తును తీర్చిదిద్దుతాయి" **– కె. సంధ్యా రాణి, బోర్డు సభ్యురాలు– క్రిస్ప్ , మాజీ కమిషనర్, స్కూల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

"పిఏఎల్ వర్క్స్ ఏర్పాటు, భారతదేశ విద్యా వ్యవస్థలో ఒక కీలకమైన అడుగును సూచిస్తుంది. ఈ కలెక్టివ్, ఎడ్ టెక్ ఆవిష్కర్తల లోతైన నైపుణ్యాన్ని, సాంకేతిక భాగస్వాముల కార్యాచరణ శక్తిని, నిపుణుల పరిశోధన సామర్థ్యాలని, సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ వంటి ఎకోసిస్టమ్ ఎనేబులర్లని ఒకచోట చేర్చుతోంది. పిఏఎల్ వంటి ఋజువు–ఆధారిత అభ్యాస విధానానికి అవసరమైన గతివేగాన్ని పిఏఎల్ వర్క్స్ సృష్టించగలుగుతుంది. అభ్యసనకోసం ఎడ్ టెక్ను ఉపయోగించడం మా వ్యవస్థ–సంస్కరణ కార్యకలాపాలలో కీలకమైన అంశం. ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థుల అభ్యసన ఫలితాలలో ఆశాజనకమైన ఫలితాలను మేము చూస్తున్నాము. విద్యార్థులందరూ నేర్చుకుని అభివృద్ధి చెందే "వికసిత్ భారత్" పునాది వేయడంలో పిఏఎల్ పోషించగల పాత్ర గురించి మేము ఆసక్తిగా ఉన్నాము. దానికి కావాల్సిన మద్దతు ఇవ్వడానికి కట్టుబడి ఉన్నాము." **– శవేత శర్మ–కుక్రేజా, సీఈఓ మరియు ఎండి , సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్**

## ద్రవ్యోల్బణం పై సాధారణ రుతుపవనాల ప్రభావం పిఎల్ క్యాపిటల్

ముంబై : దేశంలో అత్యంత విశ్వసనీయ ఆర్థిక సేవల సంస్థల్లో ఒకటైన పిఎల్ క్యాపిటల్, తన తాజా ఇండియా స్ట్రాటజీ నివేదికలో, ఇటీవలి నెలల్లో ఎఫ్ ఐఐ అమ్మకాల వల్ల ఒత్తిడిలో ఉన్న భారతీయ ఈక్విటీ మార్కెట్లు గట్టిగా పుంజుకుంటూ, గత ఆరు వారాల్లో నిఫ్టీలో 10% రాబడిని నమోదు చేశాయని తెలిపింది. 25 ఆర్థిక ఏడాది చివరి త్రైమాదసికం ఫలితాలు ఇప్పటివరకు అంచనాలను మించాయని, చమురు గ్యాస్ విభాగం మినహా ఈబిఐటిడిఏ మరియు పిబిటి వరుసగా 5.1% మరియు 9.2% వరకు అంచనాలకన్నా మెరుగైన పనితీరును చూపించాయని పిఎల్ క్యాపిటల్ విశ్లేషణ తెలిపింది.

గత కొన్ని త్రైమాసికాల్లో వినియోగదారుల డిమాండ్ మందగించినట్లు తెలుస్తుంది. గత సంవత్సరం రుతుపవనాల అనంతరం గ్రామీణ డిమాండ్ మెరుగుపడినప్పటికీ, పట్టణ వినియోగం మాత్రం ఎన్నికలు, తీవ్రమైన వేసవి, ఆలస్యమైన రుతుపవనాలు మరియు సెప్టెంబర్లో ఆహార ద్రవ్యోల్బణం పెరిగిన నేపథ్యంలో పలు ప్రతికూలతలను ఎదుర్కొంది. అయితే, తాజా డేటా ప్రకారం పట్టణ వినియోగంలో కోలుకుంటున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. దీని ఆధారంగా రాబోయే త్రైమాసికాల్లో క్రమంగా కానీ స్థిరమైన మెరుగుదల ఆశించబడుతుంది.

25 ఆర్థిక ఏడాదిలో వ్యవసాయ ఉత్పత్తి గణనీయంగా పెరిగింది, ఖరీఫ్ పంటలలో 6.8% మరియు రబీ పంటలలో సుమారు 3% వృద్ధిని నమోదు చేసింది. గోధుమల సేకరణ 29.5 మిలియన్ టన్నులకు చేరుకొని, గత ఏడాది నమోదైన 26 మిలియన్ టన్నుల గడిని అధిగమించింది %–% ఈ అభివృద్ధి ఆఫ్–సీజన్లో గోధుమ ధరల నియంత్రణకు ప్రభుత్వ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే, మే నెల నాటికి నీటి నిల్వలు గత సంవత్సరం ఇదే సమయంలోకన్నా 22% అధికంగా ఉన్నాయి. సాధారణ రుతుపవనాలు కొనసాగితే, ఈ పెరిగిన నీటి నిల్వలు మున్ముందు రబీ సీజన్ పంటలపై కూడా సానుకూల ప్రభావం చూపుతాయని అంచనా వేయబడుతోంది.

## హ్యుందాయ్ ఐ20 లైనప్లో కొత్త 'మాగ్నా ఎగ్జిక్యూటివ్'



గురుగ్రామ్ మే 2025: హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ తన ప్రీమియం హ్యాచ్బ్యాక్ 20లో రూ 7 50 900 (ఎక్స్–షోరూమ్) ఆకర్షణీయమైన ధరతో 'మాగ్నా ఎగ్జిక్యూటివ్' వేరియంట్ను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ వ్యూహాత్మక అదనంగా 6–ఎయిర్బ్యాగ్లు ఈఎస్సీ, విఎస్ఎం మొదలైన ప్రీమియం ఫీచర్లను అందుబాటులో ఉన్న ధరకు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా ఆశించే కస్టమర్లలో మోడల్ యొక్క ఆకర్షణను బలోపేతం చేస్తుంది. దీనికి అదనంగా, ప్రశంసలు పొందిన హ్యుందాయ్ ఐవిటి ట్రాన్స్మిషన్ మరియు స్మార్ట్ ఎలక్ట్రిక్ సన్రూఫ్ ఇప్పుడు మాగ్నా వేరియంట్లో అందించబడుతున్నాయి, కొనుగోలుదారులకు ఆకర్షణీయమైన ధర వద్ద శుద్ధి చేయబడిన మరియు అనుకూలమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయి. హ్యుందాయ్ 20 ప్రీమియం హ్యాచ్బ్యాక్ శ్రేణిని మరింత సుసంపన్నం చేస్తూ, స్పోర్ట్జ్ వేరి యం ట్ ఇప్పుడు స్మార్ట్ కీ విత్ పుష్ బటన్ స్టార్ట్, స్మార్ట్ ఎలక్ట్రిక్ సన్రూఫ్, బోస్ ప్రీమియం 7 స్పీకర్ సిస్టమ్ వంటి అనేక ప్రీమియం ఫీచర్లతో అమర్చబడింది. ఈ తాజా మెరుగుదలలు ఆశించే కొనుగోలుదారులకు ఉన్నతమైన సాంకేతికత, శైలి మరియు ఉత్కంఠభరితమైన పనితీరును అందించడంలో హ్యుందాయ్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాయి.

కొత్త వేరియంట్లు మరియు నవీకరణల పరిచయంపై హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హోల్–టైమ్ డైరెక్టర్ మరియు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ తరుణ్ గార్గ్ మాట్లాడుతూ, "హ్యుందాయ్లో, వారి అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలు మరియు జీవనశైలిని ప్రతిబింబించే ఉత్పత్తులను అందించడం ద్వారా కస్టమర్ల ఆనందాన్ని నిరంతరం పెంచడానికి మేము కట్టుబడి ఉన్నాము. హ్యుందాయ్ ఐ20 దాని డిజైన్, ఆవిష్కరణ మరియు ఫీచర్–రిచ్ ఆఫర్తో ప్రీమియం హ్యాచ్బ్యాక్ విభాగంలో ఎల్లప్పుడూ కొత్త బెంచ్మార్క్లను నెలకొల్పింది. మాగ్నా ఎగ్జిక్యూటివ్ వేరియంట్ ప్రారంభం మరియు స్పోర్ట్జ్ (ఓ) ట్రిమ్లోని ఫీచర్ల విస్తరణతో, ఐ20 అనుభవాన్ని కస్టమర్లకు మరింత అందుబాటులోకి తీసుకురావాలని మరియు కోరుకునేలా చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ పరిచయాలు ప్రీమియం మొబిలిటీని ప్రజాస్వామ్యీకరించడానికి మరియు వారి వాహనాలలో శైలి, భద్రత మరియు అధునాతనతను కోరుకునే మా నూతన–తరం కస్టమర్లకు ఎక్కువ విలువను అందించడానికి మా నిబద్ధతను ప్రతిబింబిస్తాయి." అని అన్నారు.

## ఇనార్బిట్ మాల్ లో "జో చాహే మ్యాంగో " ఉత్సవం



సైబరాబాద్ : ఈ వేసవి సీజన్ కోసం , ఇనార్బిట్ మాల్ సైబరాబాద్ మామిడి ప్రియుల స్వర్గధామంగా మారుతోంది! థింగ్స్ టు డూ హైదరాబాద్తో కలిసి "జో చాహే మ్యాంగో" ఉత్సవాన్ని 2025 మే 23 నుండి 25 వరకు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. "జో చాహే మ్యాంగో" ఉత్సవం, భారతదేశానికి ఇష్ట మైన, పళ్లలో రారాజు అయిన మామిడి యొక్క ఉత్సాహభరితమైన వేడుక. మీ నోటిలో కరిగిపోయే డెజర్ట్ల నుండి ఇంటరాక్టివ్ వర్క్షాప్లు, మనోహరమైన లైవ్ మ్యూజిక్ , సందడి చేసే ఫ్లీ మార్కెట్ వరకు, ఈ మూడు రోజుల సంబరం అన్ని వయసుల వారికి ఒక విందుగా ఉంటుంది.

పుష్కలంగా మామిడి డెజర్ట్లు – మామిడి చీజ్కేక్ల నుండి తాజా ఆమ్ రాస్ వరకు, స్థానిక విక్రేతలు రూపొందించిన వివిధ రకాల మామిడి ఆధారిత రుచులను ఆస్వాదించవచ్చు. టోట్ బ్యాగ్ పెయింటింగ్ – సృజనాత్మకంగా ఉండండి , మీ స్వంత వేసవి–నేపథ్య టోట్ బ్యాగ్ను రూపొందించండి. మ్యాంగో కేక్ క్యాండిల్ వర్క్షాప్ – రుచికరమైన మ్యాంగో కేక్ల మాదిరిగా కనిపించే మరియు వాసన వచ్చే కొవ్వొత్తులను తయారు చేయడం నేర్చుకోండి. ఫేస్ ఆర్ట్ టాటూలు – అన్ని వయసుల వారికి అనువైన రంగురంగుల డిజైన్లు మరియు తాత్కాలిక టాటూలను ఆస్వాదించండి. లైవ్ మ్యూజిక్ – వేసవి ఆనందం సృష్టించే అకౌస్టిక్ సెట్లు మరియు మనోహరమైన ప్రదర్శనలను ఆస్వాదించండి. ఫ్లీ మార్కెట్ – చేతితో తయారు చేసిన వస్తువులు, ఉపకరణాలు మరియు మరిన్నింటి యొక్క ప్రత్యేక కలెక్షన్ సొంతం చేసుకోండి

## ఒప్పో కొత్త ఏ5x 5 జి 4+128 జిబి వేరియంట్ విడుదల




న్యూఢిల్లీ : ఒప్పో ఏ5 x 5 జిని ప్రారంభించడంతో ఒప్పో ఇండియా మన్నికైన, నమ్మదగిన స్మార్ట్ఫోన్ల పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తుంది – ఏ సిరీస్కు విశ్వసనీయ పనితీరు మరియు బలమైన నిర్మాణ నాణ్యతను తీసుకువస్తుంది. రోజువారీ స్థితిస్థాపకత కోసం రూపొందించబడిన ఏ5x 5 జి ఐపి 65 రేటింగ్తో ఒప్పో మన్నికైన డిజైన్ యొక్క వారసత్వాన్ని వారసత్వంగా పొందుతుంది, మెరుగైన నీటి నిరోధకత మరియు రోజువారీ ధూళి బహిర్గతం నుండి మెరుగైన రక్షణను అందిస్తుంది, ఇది అనూహ్య వాతావరణాలకు అనువైనదిగా చేస్తుంది. రోజువారీ తరుగుదలను తట్టుకునే దృఢమైన ఫ్రేమ్, దీర్ఘకాలం ఉండే బ్యాటరీ, లీనమయ్యే డిస్ప్లే మరియు సొగసైన కానీ కఠినమైన బాహ్య ఆకృతితో కలిపి, ఏ5x 5 జిదాని వర్గంలో విలువను పునర్నిర్వచించింది. భారతదేశం అంతటా విస్తృత శ్రేణి వినియోగదారుల కోసం మన్నిక, శైలి మరియు పనితీరును ప్రజాస్వామ్యం చేయాలనే ఒప్పో దృష్టిని ఈ ప్రయోగం మరింత బలోపేతం చేస్తుంది.

ఒప్పో ఏ5x 5 జి ప్రీమియం టెక్చర్డ్ డెకో మాడ్యూల్, అధిక–బలం గల అల్లాయ్ ఫ్రేమ్ మరియు ఆల్ రౌండ్ మన్నిక కోసం %క్రూ%65–రేటెడ్ నీరు మరియు ధూళి నిరోధకతను కలిగి ఉన్న ఫ్లాగ్షిప్–ప్రేరేపిత అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. స్థితిస్థాపకత కోసం నిర్మించబడిన దీని 360ళీ ఆర్మర్ బాడీ రీన్ఫోర్స్డ్ గ్లాస్ మరియు మిలిటరీ–గ్రేడ్ షాక్ రెసిస్టెన్స్ ద్వారా మద్దతు ఇవ్వబడింది. రోజంతా వినియోగదారులకు శక్తినిచ్చేది 45 వాట్స్ ఫాస్ట్ ఛార్జింగ్ మరియు 5 సంవత్సరాల బ్యాటరీ ఆరోగ్య హామీతో కూడిన భారీ 6,000 ఎంఎహెచ్ బ్యాటరీ. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ప్రాసెసర్, 120 హెచ్ జెడ్ అల్ట్రా–బ్రైట్ డిస్ప్లే మరియు 36–నెలల ఫ్లూయెన్సీ సర్టిఫికేషన్ కారణంగా వినోదం మరియు మల్టీ టాస్కింగ్ సజావుగా నడుస్తాయి.

## 5 ఏళ్లలో ఆస్తులను పెంచడమే బ్రూక్ ఫీల్డ్ లక్ష్యం




ప్రముఖ ప్రపంచ పెట్టుబడి సంస్థ బ్రూక్ఫీల్డ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్, భారతదేశంలో తన పెట్టుబడులను గణనీయంగా విస్తరించే ప్రణాళికలను ప్రకటించింది. ప్రస్తుతం మౌలిక సదుపాయాలు, రియల్ ఎస్టేట్, పునరుత్పాదక ఇంధనం మరియు ప్రైవేట్ ఈక్విటీ వంటి రంగాలలో సుమారు 30 బిలియన్ల యుఎస్ డాలర్లు ఆస్తులను నిర్వహిస్తున్న ఈ కంపెనీ, భారతదేశంలో నిర్వహణలో ఉన్న ఆస్తులను రాబోయే ఐదు సంవత్సరాలలో 100 బిలియన్ల యుఎస్ డాలర్లు కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.

బ్రూక్ఫీల్డ్ అసెట్ మేనేజ్మెంట్ అధ్యక్షుడు కానర్ టెస్కీ, భారతదేశ బలమైన ఆర్థిక వృద్ధి మరియు మౌలిక సదుపాయాలు మరియు క్లీన్ ఎనర్జీ కి పెరుగుతున్న డిమాండ్ ఈ విస్తరణకు కీలక చోదకాలుగా హైలైట్ చేశారు. సంస్థ ఇప్పటికే మౌలిక సదుపాయాలు మరియు రియల్ ఎస్టేట్లో ఒక్కొక్కటి 12 బిలియన్లు యుఎస్ డాలర్లు మరియు దేశంలో క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులలో 3 బిలియన్లు పెట్టుబడి పెట్టింది. ఈ రంగాలతో పాటు, బ్రూక్ఫీల్డ్ అణుశక్తిలో అవకాశాలను అన్వేషిస్తోంది, ఈ రంగాన్ని ప్రోత్సహించడానికి భారతదేశం యొక్క ఇటీవలి విధాన చొరవలకు అనుగుణంగా ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద అణు సౌకర్యాల సరఫరాదారు అయిన వెస్టింగ్హౌస్ను కలిగి ఉన్న బ్రూక్ఫీల్డ్ భారతదేశంలోని అణుశక్తి ప్రాజెక్టు లలో పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉందని టెస్కీ పేర్కొన్నారు.

ఈ వ్యూహాత్మక చర్య బ్రూక్ఫీల్డ్ తన ప్రపంచ ఆస్తులను ని ప్రస్తుత 1 ట్రిలియన్ యుఎస్ డాలర్లు నుండి 2 ట్రిలియన్ల యుఎస్ డాలర్లు రెట్టింపు చేయాలనే విస్తృత లక్ష్యంలో భాగం, భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లు ఈ వృద్ధి పథంలో గణనీయ–ఎమైన పాత్ర పోషిస్తున్నాయి.

బ్రూక్ఫీల్డ్ దేశంపై పెరిగిన దృష్టి, ముఖ్యం గా స్థిరమైన అభివృద్ధి మరియు ఆర్థిక స్థితిస్థాపకతకు కీలకమైన రంగాలలో ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా దేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది.

## టాటా మోటార్స్ ఫోర్-వీలర్ ఈ-కార్గో సొల్యూషన్స్



ముంబై : టాటా మోటార్స్, భారతదేశంలో అతిపెద్ద వాణిజ్య వాహన తయారీదారు, మెజెంటా మొబిలిటీకి 20 కొత్త ఏస్ ఈవీలను అందించి, వారి ఫ్లీట్ను 350 వాహనాలకు పెంచింది. ఈ డెలివరీ, 2023 లో టాటా మోటార్స్ మరియు మెజెంటా మొబిలిటీ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 500 ఏస్ ఈవీ లను అందించాలనే లక్ష్యంలో భాగం. ప్రస్తుతం, టాటా ఏస్ ఈవీ లు 10 నగరాల్లో మెజెంటా మొబిలిటీ ద్వారా వినియోగంలో ఉన్నా యి, దీనివల్ల 2,500 టన్నుల CO2 ఉద్గా రాలు తగ్గించబడాయి. ఈ సున్నా–ఉద్గార వాహనాలు ఇ–కామర్స్, పార్శిల్ & కొరియర్, ఎఫ్ ఎంసిజి, ఎఫ్ ఎం సిడి మరియు డెయిరీ వంటి విభాగాల్లో విస్తృతంగా ఉపయోగంలో ఉన్నాయి.

ఈ ప్రకటనపై స్పందిస్తూ, మాక్సన్ లూయిస్, వ్యవస్థాపకుడు మరియు సిఈఓ మాట్లాడుతూ "టాటా ఏస్ ఈవీ మా అవసరా లకు అనుగుణంగా అద్భుతంగా పనిచేస్తోంది. ఇది కార్యాచరణలో శ్రేష్ఠత, ఎక్కువ సమయం, మెరుగైన శ్రేణి మరియు డ్రైవర్కు అనుకూలమైన పనితీరును అందిం చింది. మా ఫ్లీట్లో ఇప్పటికే 350 వాహ నాలు ఉన్నాయి మరియు ఇంకా 150 వాహనాలు అందుబాటులోకి రాబోతున్నాయి. మేము భారతదేశం అంతటా మా గ్రీన్ లాజిస్టిక్స్ రంగాన్ని విస్తరిస్తున్నాము. టాటా మోటార్స్ యొక్క విశ్వసనీయ సేవా మద్దతు మరియు నిరూపిత సాంకేతికత, 16 నగరాల్లో మా కార్యకలాపాలను విస్తరించడం మరియు మొబిలిటీని డీకార్బనైజ్ చేయడంలో ముఖ్య మైన భాగస్వామిగా నిలుస్తాయి." అని వివరించారు.

మిస్టర్ పినాకి హల్దార్, వైస్ ప్రెసిడెంట్ & బిజినెస్ హెడ్ – ఎస్ సి విపివి , టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్, ఇలా అన్నారు, "భారతదేశంలో ఈ–కార్గో మార్పులో ముందంజలో ఉండటం మా గర్వకారణం. వినూత్నమైన, ఆచరణాత్మకమైన మరియు స్థిరమైన మొబిలిటీ పరిష్కారాలను అందించడం ద్వారా, మేము క్లీనర్, స్మార్ట్ లాజిస్టిక్స్ పర్యావరణాన్ని నిర్మిస్తున్నాము. ఏస్ ఈవీలో మెజెంటా మొబిలిటీ ఉంచిన విశ్వాసం ఈ వాహనం పనితీరు, నమ్మకంతో పాటు మా భాగస్వామ్యం బలాన్ని చూపి స్తుంది. ప్రతి ఏస్ ఈవీ డెలివరీతో, దేశం యొక్క గ్రీన్ మొబిలిటీ లక్ష్యాన్ని చేరుకునే దిశగా ఒక కీలక ముందడుగు వేస్తున్నాము." అన్నారు.

## ఐపీఓ క్యాలెండర్: 9 సబ్స్క్రిప్షన్లు, 4 లిస్టింగ్లు




స్టాక్ మార్కెట్లో ఐపీఓల సందడి కొనసాగుతోంది. వచ్చే వారంలోనూ పెద్ద సంఖ్యలో ఐపీఓలు మార్కెట్ నుంచి నిధులు సేకరించేందుకు రానున్నాయి. మెయిన్ బోర్డ్, ఎస్ఎంఈ విభాగం నుంచి ఐపీఓలు క్యూ కడుతున్నాయి. వీటితో పాటు ఇప్పటికే సబ్స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న సంస్థలు మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయి.

**ఏజిస్ వొపాక్ టెర్మినల్ :** మెయిన్ బోర్డు నుంచి ఏజిస్ వొపాక్ టెర్మినల్ కంపెనీ పబ్లిక్ ఇష్యూకి వస్తోంది. ఐపీఓ సబ్స్క్రిప్షన్ మే 26న ప్రారంభమై 28న ముగియనుంది. మార్కెట్ నుంచి రూ.2,800 కోట్ల నిధుల్ని సమీకరించాలని కంపెనీ చూస్తోంది. ఈ ప్రక్రియ మొత్తం తాజా షేర్ల జారీ ద్వారా నిర్వహించనున్నారు. ధరల శ్రేణి రూ.223– 235గా నిర్ణయించారు. రిటైల్ మదుపర్లు కనీసం ఒక్క లాట్ (63 షేర్లు) కోసం రూ.14,805 వెచ్చించాలి.

**స్కూలాస్ బెంగళూరు లిమిటెడ్ :** లీలా ప్యాలెసెస్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ మాతృసంస్థ స్కూలాస్ బెంగళూరు లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకు ధరల శ్రేణి రూ.413– 435గా నిర్ణయించారు. సబ్స్క్రిప్షన్ ఈనెల 26న మొదలై 28న ముగియనుంది. ఐపీఓ ద్వారా రూ.3,500 కోట్లు సమీకరించాలని కంపెనీ భావిస్తోంది.

**స్కోడా ట్యూబ్స్ :** రూ.220 కోట్లు సమీకరించాలనే లక్ష్యంతో స్కోడా ట్యూబ్స్ ఐపీఓకు వస్తోంది. ఈ పబ్లిక్ ఇష్యూ సబ్స్క్రిప్షన్ మే 28న ప్రారంభమై 30న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.130– 140గా ఉంది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తి ఆఫర్ ఫర్ సేల్ ద్వారా నిర్వహించనున్నారు. రిటైల్ మదుపర్లు కనీసం ఒక్క లాట్ (100 షేర్లు) కోసం రూ.14,000 వెచ్చించాలి.

**ప్రొస్టామ్ ఇన్ఫో సిస్టమ్స్ బీ** ప్రధాన బోర్డు నుంచి వస్తున్న మరో ఐపీఓ ప్రొస్టామ్ ఇన్ఫో సిస్టమ్స్. ధరల శ్రేణి రూ.95– 105గా కంపెనీ నిర్ణయించింది. ఈ ఐపీఓ సబ్స్క్రిప్షన్ 27న మొదలై 29న ముగియనుంది. ఈ ఇష్యూ ద్వారా రూ.168 కోట్లను కంపెనీ సమీకరించే అవకాశం ఉంది.

**బ్లూ వాటర్ లాజిస్టిక్స్ :** హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న మల్టీ మోడల్ ట్రాన్స్పోర్ట్ సేవల సంస్థ, బ్లూ వాటర్ లాజిస్టిక్స్ ఎస్ఎంఈ విభాగం నుంచి ఐపీఓకు వస్తోంది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.40.50 కోట్లు సమీకరించనుంది. ఫ్రైట్ ఫార్వార్డింగ్, కస్టమ్ క్లియరెన్స్, ట్రాన్స్పోర్టేషన్ హ్యాండ్లింగ్ సర్వీసులను ఈ సంస్థ అందిస్తోంది. ధరల శ్రేణి రూ.132– 135గా నిర్ణయించారు. సబ్స్క్రిప్షన్ మే 27న ప్రారంభమై 29న ముగుస్తుంది. ఇవి కూడా.. ఎస్ఎంఈ విభాగం నుంచి విక్టరీ ఎలక్ట్రిక్ వెహికల్, నెప్ట్యూన్ పెట్రోకెమికల్, నికితా పేపర్స్, ఆస్టోనియా ల్యాబ్స్ ఐపీఓల సబ్స్క్రిప్షన్ కూడా వచ్చే వారంలోనే ప్రారంభమవుతుంది. ఇక లిస్టింగ్ విషయానికొస్తే.. బోరోనా వేవ్స్ (మే 28న), దార్ క్రెడిట్ అండ్ క్యాపిటల్ (మే 28న), బెల్రిస్ ఇండస్ట్రీస్ (మే 29న), యూనిఫైడ్ డేటా టెక్ (మే 29న) షేర్లు లిస్ట్ కానున్నాయి

## సెలెక్ట్ ఎనర్జీ జిఎంబిహెచ్తో జునో జౌల్ గ్రీన్ ఎనర్జీ ఒప్పందం



పునరుత్పాదక ఇంధన పరిష్కారాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ సంస్థ , జునో జౌల్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, ప్రతిష్టాత్మక వరల్డ్ హైడ్రోజన్ సమ్మిట్ 2025లో ప్రఖ్యాత జర్మన్ క్లీన్ ఎనర్జీ సంస్థ సెలెక్ట్ ఎనర్జీ జిఎంబిహెచ్ తో ఒక అవగాహన ఒప్పందం పై సంతకం చేసినట్లు వెల్లడించింది. రోటర్డామ్లో జరిగిన వరల్డ్ హైడ్రోజన్ సమ్మిట్ 2025లో జరిగిన ఈ ఒప్పందం ఇండో–జర్మన్ సహకారంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఆంధ్రప్రదేశ్లో ప్రపంచ స్థాయి, ఎగుమతి–ఆధారిత గ్రీన్ హైడ్రోజన్ మరియు అమ్మోనియా సౌకర్యాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ వ్యూహాత్మక చర్య ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రెండింటికీ గణనీయమైన పారిశ్రామిక , ఆర్థిక అవకాశాలను తీసుకురావటానికి సిద్ధంగా ఉంది.

ఆంధ్రప్రదేశ్లోని ములాపేట ఓడరేవులో అభివృద్ధి చేయబడుతున్న తమ ప్రతిష్టాత్మక గ్రీన్ హైడ్రోజన్ మరియు అమ్మోనియా ప్రాజెక్ట్ను జునో జౌల్ ఆవిష్కరించింది. ఇది యూరప్, జపాన్ మరియు దక్షిణ కొరియా వంటి మార్కెట్లకు ధృవీకరించబడిన హరిత ఇంధనాల యొక్క కీలక ఎగుమతిదారుగా భారతదేశాన్ని ఉంచాలనే లక్ష్యం తో ముందుకువెళ్తోంది. నెదర్లాండ్స్లోని రోటర్డామ్లో జరిగిన వరల్డ్ హైడ్రోజన్ సమ్మిట్ 2025లో జునో జౌల్ గ్రీన్ ఎనర్జీ సీఈఓ నాగశరత్ రాయపాటి మరియు సెలెక్ట్ న్యూ ఎనర్జీస్ జిఎంబిహెచ్ మేనేజింగ్ డైరెక్టర్ ఫెలిక్స్ డేంజర్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ కార్యదర్శి సంతోష్ కుమార్ సారంగి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు, గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులను ముందుకు తీసుకెళ్లడంలో భారతదేశం యొక్క నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ డైరెక్టర్ జనరల్ అభయ్ బక్రే కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, భారతదేశం యొక్క క్లీన్ ఎనర్జీ రోడ్మ్యాప్లో ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను వెల్లడించారు. జర్మనీకి ప్రాతినిధ్యం వహిస్తూ, జర్మన్ హైడ్రోజన్ అసోసియేషన్ అధ్యక్షురాలు శ్రీమతి సిల్కే ఫ్రాంక్, గ్రీన్ టెక్నాలజీలలో ఇండో–జర్మన్ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో నెదర్లాండ్స్లోని భారత రాయబార కార్యాలయంలో ఫస్ట్ సెక్రటరీ శ్రీ సత్య పినిశెట్టి ఐఆర్ఎస్ మరియు జిహెచ్2 ఇండియా డైరెక్టర్ నిశాంత్ బాల షణ్ముగం కూడా పాల్గొన్నారు, వీరిద్దరూ అంతర్జాతీయ హైడ్రోజన్ సహకారాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రభుత్వాలు, అంతర్జాతీయ అభివృద్ధి సంస్థలు మరియు కార్పొరేట్ సంస్థల సీనియర్ సలహాదారు డాక్టర్ పివి రమేష్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తెలంగాణలో మరో 11-నగరాలకు రాపిడో సేవలు

దేశంలోని ప్రముఖ రైడ్–హెయిలింగ్ ప్లాట్ఫామ్ రాపిడో, 11 కొత్త నగరాల్లో తన బైక్ టాక్సీ మరియు ఆటో సేవలను ప్రారంభించడంతో తెలంగాణ వ్యాప్తంగా పూర్తి కార్యాచరణ కవరేజీని సాధించింది. సిద్దిపేట, మహబూబ్నగర్, సంగారెడ్డి, రామగుండం, నిజామా బాద్, నల్గొండ, భువనగిరి, కొత్తగూడెం, సూర్యాపేట, ఆదిలాబాద్ మరియు కామారెడ్డిలకు వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో తన యాప్–ఆధారిత మొబిలిటీ రవాణా సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే మొదటి మరియు చివరి మైలు ప్రయాణం కోసం తెలంగాణలో గో–టు ప్లాట్ఫామ్గా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది. భారతదేశంలోని 500 నగరాలలో సేవలు అందించాలన్న రాపిడో నిర్దేశించుకున్న భారీ లక్ష్యంతో ఈ చర్య కూడా అనుసంధానించబడి ఉంది. ఇది స్థానిక రవాణా విధానంలో మార్పులు తీసుకువచ్చేందుకు తన నిబద్ధతను రాపిడో చాటి చెబుతోంది.

"తెలంగాణలో రాపిడో సేవలను ప్రవేశపెడుతున్నందుకు మేము సంతోషిస్తున్నాము. విశ్వసనీయ రవాణా సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తూ, నగరంలో ప్రజలు సంచరించే విధానాన్ని మెరుగుపరుస్తున్నాము" అని రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి పేర్కొన్నారు. "మొబిలిటీకి మించి, ఈ సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వందలాది మంది స్థానిక యువతకు జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తున్నాము. వారు ఇప్పుడు రాపిడోలో కెప్టెన్లుగా చేరడం ద్వారా సంపాదించుకోవచ్చు. స్థానిక కెప్టెన్లతో రైడర్లను అనుసంధానం చేయడం ద్వారా, మేము రవాణా ఎంపికలను మెరుగుపరుస్తున్నామని, స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని మేము విశ్వసిస్తున్నాము" అని వివరించారు.

# “ప్రధాని, ఈడీకి మేము భయపడం”

## నీతి ఆయోగ్ సమావేశానికి స్టాలిన్ హాజరుపై ఉదయనిధి..

## ప్రతిపక్ష ఆరోపణల్ని తిప్పికొట్టిన జూనియర్ స్టాలిన్..

న్యూఢిల్లీ : తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షత శనివారం జరిగిన నీతి ఆయోగ్ సమావేశంలో సీఎం స్టాలిన్ పాల్గొనడంపై ప్రతిపక్షాల ఆరోపణల్ని ఆయన తిప్పికొట్టారు. డీఎంకే నాయకత్వం ఈడీ లేదా ప్రధాని మోడీకి భయపడదని అన్నారు. తమిళనాడు ప్రజలకు సరైన ఆర్థిక కేటాయింపులు సాధించాలనే ఆసక్తితోనే ముఖ్యమంత్రి న్యూఢిల్లీలో జరిగే సమావేశానికి హాజరు కావాలనే నిర్ణయం తీసుకున్నారని చెప్పారు.

“రాష్ట్రానికి నిధులు కోరేందుకు ఆయన అక్కడికి వెళ్లారు. ఎప్పటిలాగే, ప్రతిపక్షం ఈ విషయాన్ని రాజకీయం చేస్తోంది” అని ఉదయనిధి స్టాలిన్ అన్నారు. ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ఎడప్పాడి కే పళనిస్వామి వ్యాఖ్యలకు జూనియర్ స్టాలిన్ కౌంటర్ ఇచ్చారు. గతంలో నీతి ఆయోగ్ సమావేశాలను బహిష్కరించడం వల్ల తమిళనాడు కీలకమైన నిధుల్ని కోల్పోయిందని, ముఖ్యంగా తమిళనాడు స్టేట్ మార్కెటింగ్ కార్పొరేషన్ పై ఇటీవల ఈడీ చర్య తీసుకున్న తర్వాత, కేంద్ర ఏజెన్సీ దాడుల భయంతోనే ఈ సంవత్సరం సమావేశానికి స్టాలిన్ హాజరయ్యారని పళనిస్వామి ఆరోపించారు.

పళనిస్వామి ఆరోపణలకు ఉదయనిధి స్పందిస్తూ..“వారు మిమ్మల్ని బెదిరించడానికి ప్రయత్నించారు. కానీ మేము లొంగిపోయే బానిస పార్టీ కాదు. ఈ పార్టీని కలైంజర్ సృష్టించారు. పెరియార్ భావజాలం ఉంది. దోషులు మాత్రమే భయపడాలి, మేము చట్టబద్ధంగా ప్రతీదాన్ని ఎదుర్కొంటాము” అని అన్నారు.



# మనమంతా టీం ఇండియా

■ ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష ■ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పని చేస్తే ఏ లక్ష్యం కష్టం కాదు ■ 2027నాటికి వికసిత్ భారత్ గా అవతరించాలి ■ ఆ దిశగా రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలన్నదే మా తపన ■ ఏపీని అభివృద్ధిలో ఆదర్శంగా తీసుకోవాలంటూ ప్రశంసలు ■ నీతి ఆయోగ్ సమావేశం లో ప్రధాని మోడీ



న్యూఢిల్లీ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీం ఇండియా లాగా కలిసి పనిచేస్తే ఏ లక్ష్యమూ కష్టం కాదని, అసాధ్యమనేది ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం అధ్యక్షతన నీతి ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశం దిల్లీలో జరిగింది. అభివృద్ధి వేగం మరింత పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్రాలకు మోదీ సూచించారు. 2027నాటికి వికసిత్ భారత్గా అవతరించేందుకు రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందాలనే థీమ్తో ఈ సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ వికసిత్ భారత్ ప్రతి ఒక్కరి లక్ష్యమని నినదించారు. ప్రతి రాష్ట్రం అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్ష అని ప్రధాని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని మోదీ మొదటిసారి సమావేశమయ్యారు.
ఈ సమావేశంలో 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి రోడ్ మ్యాప్ గురించి చర్చించారు. దేశంలో పట్టణీకరణ వేగంగా జరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల నిర్మాణం కోసం కృషి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ఆవిష్కరణ, స్థిరత్వం అనేది నగరాల అభివృద్ధికి చోదక శక్తులుగా ఉండాలని సూచించారు. శ్రామిక శక్తిలో మహిళల్ని మరింతగా భాగస్వాములు కావించాలన్నారు. జనం జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విధంగా పనిచేద్దామన్నారు. ప్రతి రాష్ట్రం ప్రపంచ ప్రమాణాల ప్రకారం కనీసం ఒక పర్యాటక కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని, అక్కడ అన్ని సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలని ప్రధాని మోదీ అన్నారు. ఒక రాష్ట్రం: ఒక ప్రపంచ గమ్యస్థానం విధానం పర్యాటకాన్ని పెంచడమే కాకుండా సమీప నగరాల అభివృద్ధికి కూడా దారితీస్తుందన్నారు. భారతదేశం పట్టణీకరణ వైపు వేగంగా కదులుతోంది. భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నగరాల కోసం మనం కృషి చేయాలి. వృద్ధి, ఆవిష్కరణ, స్థిరత్వం మన నగరాల చోదక శక్తిగా మారాలని ప్రధాని మోదీ అన్నారు.

**పర్యాటక రంగానికి ప్రధాని ప్రోత్సాహం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ ప్రమాణాల ప్రకారం తమ రాష్ట్రంలో కనీసం ఒక టూరిజం డెస్టినేషన్ (పర్యాటక గమ్యస్థానం) అభివృద్ధి చేయాలని మోదీ అన్నారు.

ఒక రాష్ట్రం- ఒక ప్రపంచ గమ్యస్థానం అన్న నినాదంతో ముందుకెళ్లాలని మోదీ సూచించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశానికి చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, యోగి ఆదిత్యనాథ్, సుఖ్వీందర్ సింగ్ సుక్కూ, ఎంకే స్టాలిన్, హేమంత్ సోరన్ సహా పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్రపాలిత ప్రాంతాల గవర్నర్లు హాజరయ్యారు. అలాగే, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీ, రాజ్ నాథ్ సింగ్తో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.
నీతి ఆయోగ్.. అత్యున్నత సంస్థ అయిన కౌన్సిల్. ఇందులో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులు సభ్యులుగా ఉంటారు. దేశ ప్రధాని నీతి ఆయోగ్ ఛైర్మన్ గా వ్యవహరిస్తారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో ప్రధాని సమావేశం కావడం ఇదే తొలిసారి.







# పూంఛ్ లోని బాధిత కుటుంబాలకు రాహుల్ పరామర్శ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ అగ్రనేత, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పూంఛ్ ప్రాంతంలో పర్యటించారు. ఇటీవల భారత్-పాకిస్థాన్ల మధ్య ఘర్షణ నేపథ్యంలో దాయాది చర్యలకు జమ్మూకశ్మీర్ సరిహద్దు గ్రామాలు దెబ్బతిన్నాయి. పాక్ దాడుల కారణంగా పూంఛ్ ప్రాంతంలోని ప్రజలు ఎక్కువగా ప్రభావితమయ్యారు. 25 మంది ప్రాణాలు కోల్పోయారు. అనేక గృహాలు దెబ్బతిన్నాయి. ఈక్రమంలోనే బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు రాహుల్ శనివారం అక్కడ పర్యటించారు. పూంఛ్లోని బాధితులను కలిసి వారి నుంచి సమాచారం అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న గృహాలను పరిశీలించారు. ఈ పర్యటన సందర్భంగా ఆ ప్రాంతంలోని ఒక పాఠశాలకు రాహుల్ వెళ్లి అక్కడి విద్యార్థులతో మాట్లాడారు. తన పర్యటనకు సంబంధించిన వీడియోను రాహుల్ ఎక్స్లో పోస్టు చేశారు. ఇక, పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి అనంతరం రాహుల్ జమ్మూకశ్మీర్కు వెళ్లిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి బాధితులను కలిసి వారికి భరోసా ఇచ్చారు.

**రాహుల్కు నాన్ బెయిలబుల్ వారెంట్..** ఝార ండ్లోని ఎంపీ- ఎమ్మెల్యే కోర్టు రాహుల్గాంధీకి నాన్ బెయిలబుల్ వారెంట్ను జారీ చేసింది. 2018లో జరిగిన కాంగ్రెస్ ప్లీనరీ సమావేశంలో అప్పుడు భాజపా అధ్యక్షుడిగా ఉన్న అమిత్ షాపై రాహుల్ పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో భాజపా నేత ప్రతాప్ కటియార్ ఆయనపై పరువు నష్టం కేసు దాఖలు చేశారు. ఈ కేసుపై తాజాగా కోర్టు విచారణ జరిపింది. వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ రాహుల్ తరఫు న్యాయవాది చేసిన అభ్యర్థనను తిరస్కరించింది. జూన్ 26న వ్యక్తిగతంగా హాజరవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

# మయన్మార్ లో ఓడలు మునిగి 427 మంది రోహింగ్యాలు మృతి?



మయన్మార్ : మయన్మార్ తీరంలో రెండు ఓడలు మునిగిపోవడంతో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. 427 మంది రోహింగ్యాలు ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. మే 9, 10వ తేదీల్లో ఈ ఘోర ప్రమాదాలు జరిగినట్లు ఐక్యరాజ్య సమితి అంచనా వేసింది. ఈ విషయం నిర్ధరణ అయితే ‘సముద్రంలో చోటుచేసుకున్న అత్యంత విషాదకర ఘటన’గా ఇది మిగిలిపోతుందని ఆందోళన వ్యక్తంచేసింది ఓడల ప్రమాదానికి గల కారణాలను విశ్లేషిస్తున్నట్లు ఐరాస అనుబంధ శరణార్థి విభాగం అంచనా వేస్తోంది. తొలి ప్రమాదం మే 9న చోటుచేసుకోగా 267 మందిలో 66 మంది బతికి బయటపడినట్లు ప్రాథమికంగా వెల్లడించింది. మే 10న రెండో నౌక ప్రమాదానికి గురికాగా.. 21 మంది బతికి బయటపడినట్లు సమాచారం.వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్లో నివసిస్తుంటారు. కానీ, సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకుగానూ లక్షలాది రోహింగ్యాలు 2017లో బంగ్లాదేశ్కు తరలిపోయారు. మయన్మార్లో గతేడాది సైనిక తిరుగుబాటు అనంతరం.. వారి వలసలు మరింత పెరిగాయి. దీంతో దక్షిణ బంగ్లాదేశ్లోని శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వారంతా.. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

# కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు

## 8 రోజుల ముందే వచ్చేసిన వర్షాలు - 16 ఏళ్ల తర్వాత తొలిసారి!



తిరువనంతపురం : గత కొన్ని రోజులుగా భానుడి ప్రతాపంతో అల్లాడుతున్న దేశ ప్రజలకు గుడ్ న్యూస్. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళలో ప్రవేశించాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి వచ్చాయి. దీంతో 2009 తర్వాత భారత ప్రధాన భూభాగంలోకి రుతుపవనాలు ముందుగా ప్రవేశించాయని భారత వాతావరణ శాఖ(ఐఎండీ) తెలిపింది. అంటే 16 ఏళ్ల తర్వాత నైరుతి రుతు పవనాలు అంచనాల కంటే ముందుగా వచ్చేశాయి.
చివరిసారిగా 2001, 2009లో రుతుపవనాలు అనుకున్న సమయం కంటే ముందుగానే కేరళలోకి ప్రవేశించాయి. ఆ రెండేళ్లలో మే 23నే కేరళను తాకాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు భారతదేశంలో ప్రవేశిస్తాయి. అయితే 1918లో అత్యంత వేగంగా మే 11న కేరళను తాకి రికార్డు సృష్టించాయి. ఆలస్యంగా ప్రారంభమైన రికార్డు 1972లో నమోదైంది. ఆ ఏడాది రుతుపవనాలు జూన్ 18 నాటికి ప్రారంభమయ్యాయి. గత 25ఏళ్లలో 2016లో ఆలస్యంగా రుతుపవనాలు జూన్ 9న కేరళలోకి ప్రవేశించాయి.
గతేడాది మే 30న, 2023లో జూన్ 8, 2022లో మే 29, 2021లో జూన్ 3, 2020లో జూన్ 1, 2019లో జూన్ 8, 2018లో మే 29న నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించాయి. ఈ సారి అన్నింటికంటే వేగంగా కేరళను తాకి 16 ఏళ్ల తర్వాత రికార్డు సృష్టించాయి.

**దక్షిణాది రాష్ట్రాల్లో వాతావరణం**

దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, దక్షిణ కర్ణాటక, కొంకణ్, గోవాలో అతి భారీ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ అంచనా వేసింది. మే 29 వరకు కేరళ, తీరప్రాంత కర్ణాటకలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలులు గంటకు 40-50 కి.మీ వేగంతో వీస్తాయని పేర్కొంది. తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లలో కూడా రాబోయే ఐదు రోజుల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వెల్లడించింది.

**పశ్చిమ రాష్ట్రాల అంచనా**

దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో తూర్పు-మధ్య అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడి మే 24 ప్రారంభంలో రత్నగిరికి వాయువ్యంగా 40 కి.మీ దూరంలో కేంద్రీకృతమవుతుందని ఐఎండీ అంచనా వేసింది. ఇది తూర్పు వైపునకు కదిలి శనివారం రత్నగిరి, దపోలి మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. మహారాష్ట్ర తీరప్రాంత జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ శుక్రవారం మధ్యాహ్నం రెడ్ అలర్ట్ జారీ చేసింది. ముంబయిలో మెరుపులు, ఉరుములతో కూడిన వర్షాలు కురుస్తాయని, ఆ సమయంలో గంటకు 40- 50 కి.మీ వేగంతో గాలులు వీస్తాయని అంచనా వేసింది.
భారత వాతావరణ శాఖ గోవాకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రంలో ఆదివారం వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ముందు జాగ్రత్త చర్యగా నదులు, జలపాతాల నుంచి దూరంగా ఉండాలని పేర్కొంది. గత 24 గంటల్లో గోవా తీరప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి.

**ఉత్తరాది రాష్ట్రాల అంచనా**

మే 24న ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, యూపీలో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులుతో కూడిన వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్, పంజాబ్, హరియాణా, చండీగఢ్, రాజస్థాన్ లోని కొన్ని ప్రాంతాల్లో కూడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాబోయే కొన్ని రోజుల్లో ఝార ండ్ అంతటా ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతుందని తెలిపింది.
మే 24-26 మధ్య బంగాల్, సిక్కిం, మధ్యప్రదేశ్, విదర్భ, ఛత్తీస్ గఢ్, ఒడిశా, బిహార్ లో ఉరుములు, ఈదురుగాలులుతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది. శనివారం, ఆదివారం మధ్యప్రదేశ్, బిహార్ లో గంటకు 50-70 కి.మీ వేగంతో గాలులు వీస్తాయి. అండమాన్ నికోబార్ (మే 24-26), విదర్భ, ఛత్తీస్ గఢ్ (మే 24), బిహార్ (మే 25), ఒడిశా (మే 24, మే 27-29), బంగాల్, సిక్కిం (మే 28-29) లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# కశ్మీర్ పోలీసులకు జంగిల్ వార్ ఫేర్‌లో శిక్షణ

## ఉగ్రవాదులను అంతమొందించడమే లక్ష్యం


## అటవీ ప్రాంతాల్లో యుద్ధ మెళకువల్లో శిక్షణనిస్తున్న అధికారులు



జమ్ము : పహల్గాం ఉగ్రదాడి సమయంలో ఉగ్రవాదులు దట్టమైన అటవీ ప్రాంతాన్ని అవకాశంగా తీసుకొని పర్యాటకులపై దాడి చేసి 26 మందిని బలిగొన్న విషయం తెలిసిందే. ఇటువంటి ఉగ్రవ్యూహాలను ఎదుర్కోవడానికి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో తొలిసారిగా జమ్మూ కశ్మీర్లోని పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ గ్రూప్ సిబ్బందికి జంగిల్ వార్ఫేర్ లో శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించింది. కశ్మీర్, ఇతర సరిహద్దు ప్రదేశాల్లోని పర్వత ప్రాంతాలు, ప్రమాదకరమైన అటవీ భూభాగాలపై అవగాహన ఉన్న ఉగ్రవాదులను ఎదుర్కోవడమే లక్ష్యంగా ప్రమాదకరమైన అటవీ ప్రాంతాల్లో పోలీసులకు యుద్ధ మెళకువల్లో శిక్షణనిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.పోలీసులకు శిక్షణనిచ్చే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ కేడర్కు చెందిన 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి డీజీపీ నళిన్ ప్రభాత్కు అప్పగించినట్లు అధికారులు పేర్కొన్నారు. గతంలో ఎలైట్ యాంటీ-నక్సల్ గ్రేహౌండ్స్ కమాండర్గా పనిచేసిన ప్రభాత్ కశ్మీర్లోని ఎత్తైన ప్రదేశాల్లో సిబ్బందికి శిక్షణనిస్తున్నారు. “శిక్షణలో సైనికులు ఎంత చెమటోడిస్తే..యుద్ధంలో అంత తక్కువ రక్తపాతం జరుగుతుంది” అని ఓ సీనియర్ అధికారి సిబ్బందికి సూచించారు. అధికారులు ఎస్ఓజీ బృందాలకు దేశంలోని ప్రమాదకర బహుళ ప్రదేశాలలో శిక్షణ ఇస్తున్నారు. కొన్ని బ్యాచ్లు ఇప్పటికే ముఖ్యమైన శిక్షణను పొందాయి. ఇందులో భాగంగా తెలంగాణలోని గ్రేహౌండ్స్, జంగిల్ వార్ఫేర్ స్కూల్, పంజాబ్లోని తల్వారాలోని వైట్ నైట్ కార్ప్స్ బేస్, కశ్మీర్లోని దోడాలోని కార్ప్స్ బాటిల్ స్కూల్స్ లలో పలు సెషన్లు నిర్వహించనున్నట్లు సమాచారం. ఈ కేంద్రాలలో సిబ్బందికి రోజుల తరబడి ప్రతికూల పరిస్థితులలో జీవించడం, శత్రువులను ట్రాక్ చేస్తూ దట్టమైన అడవులను నావిగేట్ చేయడం వంటి వాటిలో శిక్షణ ఇస్తారు. విధులు నిర్వహిస్తున్న ప్రాంతంలోని అన్ని ప్రదేశాలపై అవగాహన ఉండేలా మ్యాప్ల సహాయంతో క్లిష్టమైన ప్రదేశాలకు త్వరగా చేరుకునేలా మెళకువలు నేర్పిస్తారు. అయితే పహల్గాం దాడి సమయంలో స్థానికంగా నిఘా వర్గాలు లేకపోవడం కూడా ఓ వైఫల్యంగా భావించిన అధికారులు మారుమూల ప్రాంతాల్లో నెట్వర్క్ ఏర్పాటుపైనా దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది.

# కరోనా రిటన్స్

## దేశంలో ఎన్బి .1.8.1, ఎల్ ఎఫ్.7 వేరియంట్స్ గుర్తింపు



కనుమరుగై పోయిందనుకుంటున్న వేళ కరోనా రీ ఎంట్రీ మళ్లీ కలకలం రేపుతోంది. కొత్త రూపంలో పంజా విసురుతోంది. దేశ వ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులే అందుకు నిదర్శనం. పలు రాష్ట్రాల్లో ముఖ్యంగా పట్టణాల్లో కరోనా కేసులు నమోదు అవుతున్నాయి. ఈ క్రమంలోనే.. కరోనా రెండు కొత్త వేరియంట్లను ఇండియన్ జీనోమిక్స్ కన్సార్టియం నిపుణులు గుర్తించారు. భారత్లో కోవిడ్ కొత్త వేరియంట్లు ఎన్బీ.1.8.1, ఎల్ఎఫ్.7లను గుర్తించినట్లు ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం తాజాగా తెలిపింది. దేశంలోనే అత్యధికంగా కేరళలో కరోనా ఇన్ఫెక్షన్లు వెలుగులోకి వస్తున్నాయి. కేరళలో 200మందికి పైగా కరోనా లక్షణాలు ఉన్నట్లు గుర్తించారు. దాంతో.. ఆస్పత్రుల్లో మాస్కులు తప్పనిసరి చేసింది కేరళ ప్రభుత్వం. మహారాష్ట్రలోనూ కరోనా కేసుల సంఖ్య భారీగా పెరుగుతోంది. ఒక్క ముంబైలోనే ఈ నెలలో 95 కేసులు నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. కర్నాటకలో 35 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఢిల్లీలో 24 గంటల్లో 23 కరోనా కేసులు నమోదు అయ్యాయి. ఉత్తరప్రదేశ్లోని పలు జిల్లాల్లో కరోనా కేసులు నమోదు అవుతుండగా.. నోయిడాలో తొలి కరోనా కేసు రికార్డ్ అయింది. గాజియాబాద్లో ఇప్పటికే 4 కేసులు నమోదు అయ్యాయి.
తెలుగు రాష్ట్రాల్లోనూ మళ్లీ కరోనా కలవరం మొదలైంది. తెలంగాణలో తొలి కరోనా కేసు నమోదైంది. కూకట్పల్లిలో ఓ డాక్టర్కు కరోనా పాజిటివ్ అని తేలింది. బాధితుడిలో జలుబు, దగ్గు, జ్వరం లాంటి లక్షణాలు గుర్తించారు. అప్రమత్తమైన తెలంగాణ ప్రభుత్వం.. గాంధీ ఆస్పత్రిలో 25 పడకల వార్డును సిద్ధం చేసింది. కరోనా, సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర సమీక్షనిర్వహించారు. జేఎన్.1 వేరియంట్ కేసులు నమోదవుతున్నాయి.. పెద్ద ప్రమాదం లేదని అధికారులు వివరించారు. అన్ని రకాలుగా సిద్ధంగా ఉన్నామంటూ మంత్రికి అధికారులు తెలిపారు. కరోనాతో పాటు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి దామోదర ఆదేశించారు. సరిపడా మందులను కూడా అందుబాటులో ఉంచాలన్నారు.ఏపీని కూడా కరోనా కేసులు టెన్షన్ పెడుతున్నాయి. విశాఖలో 2 కరోనా కేసులు, కడపలో రెండు కేసులు నమోదవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. అలెర్ట్ అయిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు.. విశాఖ జీజీహెచ్లో కరోనా ప్రత్యేక వార్డు ఏర్పాటు చేశారు.
ఇక.. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో అన్ని రాష్ట్రాలను కేంద్రం అలెర్ట్ చేసింది. ముందు జాగ్రత్తగా ఆస్పత్రులు సిద్ధం చేయాలని ఆదేశించింది. అయితే.. ఆయా రాష్ట్రాల్లోని కరోనా బాధితులకు కేవలం స్వల్ప లక్షణాలు మాత్రమే ఉన్నాయని కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది.
కోవిడ్ జెఎన్. 1 వేరియంట్ లక్షణాలు భిన్నంగా ఉన్నాయా?..
%జీ%జెఎన్. 1 వేరియంట్ అన్ని లక్షణాలు మునుపటిలాగే ఉన్నాయని.. దగ్గు, జలుబు, తలనొప్పి, తేలికపాటి జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తాయని డాక్టర్ సంజయ్ రాయ్ వివరించారు. రోగులలో శ్వాసకోశ సమస్యలు కనిపించడం లేదు. కరోనా ఒక వైరస్ అని.. వైరస్లు ఎప్పటికీ పూర్తిగా పోవు అని డాక్టర్ రాయ్ పేర్కొన్నారు. వైరస్ ఎప్పటికప్పుడు కనిపిస్తూనే ఉంటుందన్నారు.. వైరస్ తనను తాను సజీవంగా ఉంచుకోవడానికి పరివర్తన చెందుతూనే ఉంటుంది. ఈ క్రమంలో కొత్త వైవిధ్యాలు కూడా వస్తూనే ఉంటాయన్నారు. కానీ జె.ఎన్. 1 కొత్తది కాదు. ఇది పాత వ్యాధి.. దాని లక్షణాలు కూడా తేలికపాటివి. కోవిడ్ కేసులు పెరుగుతున్నప్పటికీ, లక్షణాలలో గణనీయమైన తేడా లేదని డాక్టర్ వివరించారు.

# యూనస్ కొనసాగుతారు..

## రాజీనామా వార్తలపై సలహాదారు వివరణ



ఢాకా: బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా మహమ్మద్ యూనస్ పదవికి రాజీనామా చేసేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. విషయంపై తాజాగా అతడి ఆయన మంత్రివర్గ సలహాదారు వహీదుద్దీన్ మహమూద్ మాట్లాడుతూ.. అవన్నీ అసత్య ప్రచారాలని కొట్టిపడేశారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా మహమ్మద్ యూనస్ కొనసాగుతారని స్పష్టం చేశారు. “దేశంలో నెలకొంటున్న ఉద్రిక్త పరిస్థితులకు భయపడి యూనస్ రాజీనామా చేస్తానని చెప్పలేదు. ప్రభుత్వానికి కేటాయించిన బాధ్యతలను నిర్వర్తించడంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నప్పటికీ వాటిని అధిగమించడానికి ప్రయత్నిస్తున్నాము” అని ఆయన పేర్కొన్నారు.
యూనస్ దాదాపు 19 మంది సలహాదారులు, మంత్రులు, ఇతర అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించిన అనంతరం వహీదుద్దీన్ ఈ వ్యాఖ్యలు చేశారు. తమ తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించిన బాధ్యత ఎంతో ముఖ్యమైనది..దానిని తాము మధ్యలో వదులుకోలేమని ఆయన అన్నారు. ప్రభుత్వ సలహాదారులు కూడా ఎక్కడికీ వెళ్లడంలేదని స్పష్టం చేశారు. దేశ భద్రత, భవిష్యత్తు కోసం ప్రజల డిమాండ్లను తీర్చడానికి తమ ప్రభుత్వానికి అధికారులందరూ సహకరించాలని యూనస్ చర్చల్లో కోరారని అన్నారు.

# 'మహానాడు' కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు


**భద్రతా ఏర్పాట్లపై డీ.జీ.పి సమీక్ష - పోలీస్ అధికారులకు దిశానిర్దేశం**

– కడప మే 24: ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న 'మహానాడు' సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర డీ.జీ.పి శ్రీ హరీష్ కుమార్ గుప్తా పోలీస్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీ.జీ.పీ శ్రీ హరీష్ కుమార్ గుప్తా పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'మహానాడు' కు పలువురు వి.వి.ఐ.పి లు, వి.ఐ.పి లు, పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ ను ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా వెళ్లేలా మళ్లించాలని ఆదేశించారు. పకడ్బందీగా రూట్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. సమావేశంలో అడిషనల్ డి.జి (లా అండ్ ఆర్డర్) ఎన్.మధుసూదన్ రెడ్డి ఐ.పి.ఎస్ , కర్నూలు రేంజ్ డి.ఐ.జి డా.కోయ ప్రవీణ్, అనంతపురము రేంజ్ డి.ఐ.జి డా.షిమోషి బాజ్ పేయి, కడప జిల్లా ఎస్.పి శ్రీ ఇ.జి అశోక్ కుమార్, కర్నూలు జిల్లా ఎస్.పి శ్రీ విక్రాంత్ పాటిల్ , అన్నమయ్య జిల్లా ఎస్.పి శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు, నంద్యాల జిల్లా ఎస్.పి శ్రీ అధిరాజ్ సింగ్ రాణా, అనంతపురం జిల్లా ఎస్.పి శ్రీ పి.జగదీశ్, గుంతకల్ రైల్వే ఎస్.పి శ్రీ రాహుల్ మీనా, అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు తదితర పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు




# విశాఖలో కట్టుదిట్టమైన భద్రత..!

**జూన్ 21న విశాఖపట్నం రానున్న ప్రధాని మోడీ - ఆర్కే బీచ్ లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలలకు హాజరుకానున్న ప్రధాని - ఆరు వేలకు పైగా పోలీసులతో భద్రత ఏర్పాట్లు**
**నేవి,ఆర్మీ ,స్పెషల్ ఫోర్స్ తో పహారా - రాష్ట్ర లా అండ్ ఆర్డర్ డిజి తో పోలీసు పరివేక్షణ**
**సమస్యాత్మక ప్రాంతాలలో పూర్తిస్థాయిలో నిఘా - జూన్ 18 నుంచి పోలీసుల అధీనంలోకి విశాఖ**
**డ్రోన్ల తో నిఘా అన్వేషణ - ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు!**



విశాఖ క్రైం : మేజర్ న్యూస్ ః అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే నెల జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడి సమక్షంలో జరిగే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో 5 లక్షల మందితో ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తోంది.

ప్రధాని మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు కు పోలీసులు అన్వేషణ మొదలు పెట్టారు.ప్రధాని చుట్టూ ఎస్పీజి తో పాటు ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్తో నిఘా పెట్టనున్నారు.మోదీ వెళ్లే ప్రాంతాల్లో స్నిపర్స్,క్విక్ రెస్పాన్స్ బృందాలు,మఫ్టీ పార్టీలు నిఘా పెట్టనున్నట్లు తెలుస్తోంది.మరోవైపు లా అండ్ ఆర్డర్తో సిటీ పోలీసులతో ఎస్పీజీ అధికారుల సమీక్ష చేయనున్నట్లు సమాచారం.ప్రధాని పర్యటన నేపథ్యంలో రాష్ట్ర లా అండ్ ఆర్డర్ ఐజి తో విశాఖ కు పోలీసింగ్ బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ప్రధాని నరేంద్రమోడీ ముఖ్య అతిధిగా విశాఖ కు రావడంతో ఆర్కే బీచ్,బీచ్ క్యారిడర్ ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.

చుట్టూ పక్కల ఉన్న భవనాలను ప్రధాని భద్రతా సిబ్బంది తమ ఆధీనంలో తీసుకోబోతునట్లు తెలుస్తోంది.

యోగా దినోత్సవ వేడుకల్లో 5 లక్షల మంది జనం హాజరయ్యే అవకాశం ఉన్న దృష్ట్యా పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసిభద్రతను మరింతగా కట్టుదిట్టం చేయనున్నారు.

**★ఆరు వేల మందికి పైగా పోలీసులతో భారీ భద్రత..**

విశాఖ లో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన నేపథ్యంలో ఆరు వేల మందికి పైగా పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నారు.ప్రధాన పర్యటనకు మూడు రోజులు ముందు నుంచే రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వచ్చే నెల 18 తేదీ నుండే విశాఖలో మకాం పెట్టనున్నారు!నగరం మొత్తం పోలీసుల అధీనం లోకి వెళ్ళనుంది.మరోపక్క

నేవీతో పాటు ఆర్మీ కూడాప్రధాని పర్యటన ప్రాంతాలలో పహారాకాయనుంది.కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయనుంది.ప్రధాని పర్యటన సందర్భంగా ఎటువంటి అపశృతి జరగకుండా ఉండేందుకు ముందస్తు భద్రత చర్యలు తీసుకున్నారు. ఈ నేపథ్యంలోనే ఆరు వేలకు పైగా పోలీసులతోభారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది .

**★అలర్ట్ గా ఉన్న పోలీసులు..**

ప్రధాని పర్యటన సందర్భంగా పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరించేలా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టినుంది. ఇప్పటికే పోలీసు శాఖకు అధికారికంగా ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.పాత నేరస్తులకు,

రౌడీ షీటర్ల కు ముందస్తుగా బైండవర్లు తప్పదు. నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలలో నిఘాను కూడా పెంచారు. ప్రధాని విశాఖ పర్యటన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ప్రధాని వచ్చి తిరిగివెళ్లేంత వరకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని సంకల్పించింది. ఈ మేరకు పలువురు ఐపీఎస్ అధికారుల నేతృత్వంలో భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ఏ చిన్న అలికిడి అయినా క్షణాల్లో స్పందించి సంఘటన స్థలానికి చేరుకునే విధంగా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది.

# అప్పుడు 'ఈడీ' అపవిత్రం... ఇప్పుడు పవిత్రమా...?

**★ పదేళ్లు దెయ్యంలా తెలంగాణను పట్టి పీడించారు ★ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాళా తీయించారు**
**★ అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేకనే మాపై దుష్ప్రచారం**
**★ తీరు మార్చుకోవాలంటూ బీఆర్ఎస్ నేతలకు మంత్రి శ్రీధర్ బాబు హితవు**

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:**



అధికారంలో ఉన్నపుడు అపవిత్రంగా కనిపించిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులకు పవిత్రంగా కనిపిస్తుందా..? అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రశ్నించారు. ఇప్పుడు పొగుడుతున్న దర్యాప్తు సంస్థే గతంలో కవితపై కేసు నమోదు చేసిన సంగతిని మర్చిపోయారా ? అనిఎద్దేవా చేశారు. ఆధారాల్లేకుండా అక్రమంగా కేసులు నమోదు చేయడాన్ని సమర్థిస్తున్నారా... లేదా..? అని చెప్పాలని శనివారం విడుదల చేసిన ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. 60 ఏళ్ల కలను సాకారం చేస్తూ సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే పదేళ్లు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను దెయ్యంలా పట్టి పీడించిందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ నియంతృత్వ పాలనతో ధనిక రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఆ పార్టీ నాయకులకు కాంగ్రెస్ ను విమర్శించే హక్కు లేదన్నారు. ఆ చేదు జ్ఞాపకాలను తెలంగాణ ప్రజలిప్పుడిప్పుడే మరిచిపోతున్నారన్నారన్నారు.

**ఆ చీకటి ఒప్పందమేంటి..?** "ఈడీ"ని పావుగా చేసుకొని కేడర్ ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసేలా కాంగ్రెస్ అగ్ర నాయకులపై బీజేపీ పెడుతున్న అక్రమ కేసులను బీఆర్ఎస్ నాయకులు సమర్థించడం వెనుకున్న చీకటి ఒప్పందాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మార్గ నిర్దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోంది. ఇలాంటి తరుణంలో ఆధారాల్లేకుండా%ౌ% రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బీజేపీ పెడుతున్న అక్రమ కేసులపై స్పందించాల్సిన అవసరం రాహుల్ గాంధీకి లేదన్నారు. ఆయన గురించి మాట్లాడే కనీస అర్హత కూడా బీఆర్ ఎస్ నాయకులకు లేదని స్పష్టం చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారడం, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే ఆ పార్టీ నాయకులు మాపై విమర్శలు చేస్తున్నారన్నారు.

**ఆ కనీస అవగాహన లేదా..? :** జాతీయ పార్టీలో నిర్ణయాలన్నీ అధినాయకత్వమే తీసుకుంటుందనే కనీస అవగాహన పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు లేకపోవడం దురదృష్టకరమన్నారు. సమాఖ్య వ్యవస్థలో కేంద్రంతో సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంటుందనే విషయం, అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రయోజనాలు పట్టకుండా కేంద్రంతో తరచూ తగువు పెట్టుకున్న మీకెలా తెలుస్తుందని ఎద్దేవా చేశారు.

రాష్ట్రం కోసం ఒక ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్ర మంత్రులను కలవడంలో తప్పేముందని, ఈ విషయంలో ఎందుకు రాద్ధాంతం చేస్తున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన తరచూ ఢిల్లీకి వెళ్లడం వల్లే సికింద్రాబాద్ నుంచి శామీర్ పేట్ వరకు నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్, కాజీపేట్ లో కోచ్ ఫ్యాక్టరీ, జహీరాబాద్ నిమ్జ్ విషయంలో కదలికొచ్చిందనే విషయాన్ని మరువొద్దన్నారు.

**మీ అప్పులకు వడ్డీ కడుతుందేవరూ..?** మీరు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతున్న మాపై బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేయడం సమంజసం కాదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని స్పష్టం చేశారు. రుణ మాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ.500కే సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలు మీ కంటికి కనిపించడం లేదా%ౌ%? అని ప్రశ్నించారు.

**మీకు నచ్చకపోతే తొలగించాలా..?** ఓవైపు సంక్షేమం..మరోవైపు అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే నంబర్ వన్ గా నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం సరికాదన్నారు. ఆయన నచ్చాల్సింది తెలంగాణ ప్రజలకు. మీకు, మీ కేడర్ కు కాదన్నారు. మీరు నచ్చకే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశమిచ్చారనే విషయాన్ని మరువొద్దన్నారు. ఇప్పటికీ మీరే అధికారంలో ఉన్నట్లుగా ప్రవర్తించడం మీకే మంచిది కాదని హితవు పలికారు. ఒక ప్రధాన ప్రతిపక్షంగా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు.

# కడపలో రోడ్డుప్రమాదంపై హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

అమరావతి, మే, 24బీ కడప జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదంపై హోంమంత్రి అనిత స్పందించారు. సి.కె దిన్నె మండలం గువ్వల చెరువు ఘాట్ మలుపులో కారుపైకి లారీ దూసుకెళ్లి ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. మృతుల్లో చిన్నారి సహా ముగ్గురు మహిళలుండడం విచారకరమన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించేలా చూడాలని హోంమంత్రి ఆదేశించారు. కడప జిల్లా జమ్ములమడుగు మండలంలో లైంగికదాడి, హత్యకు గురైన చిన్నారి ఉదంతంపై హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడేళ్ల పసిపాపను చంపి కంపచెట్లలో వేసిన దుండగుడిపై కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్‌ను ఆదేశించారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా ఉంటామన్నారు. కంబాలదిన్నె గ్రామంలో జరిగిన ఈ ఘటనను వేగంగా దర్యాప్తు చేయాలని హోంమంత్రి ఆదేశించారు.

# కొనసాగుతున్న బి సి మేలు కోలుపు రథ యాత్ర

**42% రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి. - బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వెల్లడి.**

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్ అమలు చేయాలని తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన ప్రక్రియ శాస్త్రీయ పద్ధతిలో వెంటనే చేపట్టాలని బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బీసీ మేలు కోలుపు రథ యాత్ర శని వారం గోదావరిఖని కేంద్రానికి చేరుకున్నది, జక్కని సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న యాత్రలో బీసీ నేతలు పాల్గొని జనాభా ప్రాతిపదికన బీసీలకు విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ రంగాలలో వాటాను అందించాలని మేమెంతో మాకంత వాటా నినదించారు. పట్టణంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి గోదావరిఖని చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు, పూలే, అంబేద్కర్, కొండ లక్ష్మణ్ బాపూజీ, అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు, ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు, కుల సంఘాలు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలు సరియైన అవకాశాలు లేక అన్ని రంగాల్లో వెనుకబడి అణగారిన వర్గాలుగా పేదవారుగా ఉన్నారని నిజానికి ఈ దేశానికి మూల నివాసులైన ప్రజలు మెజారిటీ ప్రజలు బీసీలనీ, ఈ స్వతంత్ర భారతదేశంలో మెజారిటీ ప్రజల లక్ష్యాలను పక్కనపెట్టి కార్పొరేటీకరణకు, పెట్టుబడిదారులకు ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్నాయని విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన అవకాశాలను కల్పించాలని, జనాభా ప్రాతిపదికన వాటాను అందించాలని తద్వారా బీసీల అభివృద్ధి సాధించి ప్రతి పౌరుడు అభివృద్ధి ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి దేశ అభివృద్ధికి దోహదపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు, గతంలో బీసీల ప్రాథమిక హక్కుయైన కుల గణన సాధన కోసం 78 సంవత్సరాలుగా బీసీలు పోరాడుతున్న ప్రభుత్వాలు వంచించడం తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని, బీసీల అభివృద్ధి కోసం మండల కమిషన్ చేసిన సిఫారసులను తుంగలో తొక్కారని ఈ దేశానికి స్వాతంత్రం వచ్చాక బీసీలకు స్వాతంత్రం పోయిందని కాబట్టి విద్యా ఉద్యోగ వ్యాపార రాజకీయ సామాజిక రంగాలలో మేమెంతో మాకంత వాటాను సాధించినప్పుడే నిజమైన విముక్తిని సాధిస్తామని బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తున్నామని, బీసీ ఉద్యమాన్ని ప్రతి పల్లెలో బలోపేతం చేసి ప్రతి పల్లెలో బీసీ జెండాను ఎగరవేయడమే లక్ష్యంగా బీసీ ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం పాటు




బీసీ మేల్కొల్పు రథయాత్రను తెలంగాణ జాతిపిత, తెలంగాణ సామాజిక ఉద్యమాల పితామహుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో వారి స్వగ్రామంలో ప్రారంభించడం జరిగిందని ఈ యాత్ర అలంపూర్ లో ముగుస్తుందని తెలిపారు. ఈ యాత్రకు స్థానిక బీసీ నాయకులు రమేష్, మాజీ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్, సింగరేణి బీసీ కార్మిక సంఘం నాయకులు నవీన్, కోటేశ్వర రావు తదితరులు స్వాగతం పలుకగా వడ్డేపల్లి మనోహర్ అధ్యక్షత వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తున్న జక్కని సంజయ్ కుమార్, బీసీల పోరాటాన్ని ప్రతి పల్లెకు చేర్చేందుకు పోరాడుతున్నారని వారి పోరాటం ఫలించాలని ఆకాంక్షించారు, ప్రతి పల్లెలో బీసీలు ఐక్యంగా ఉండాలని తద్వారా బీసీల హక్కులను సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం జక్కని సంజయ్ కు ఘనంగా శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు చిందం సునీత, నాయకులు బండ నిఖిల్ వడ్డేపల్లి మనోహర్, గుమ్మాల శ్రీనివాస్, జక్కని శ్రీకాంత్, అశోక్ స్థానిక కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు అండగా మేముంటాం

**★ లాభాలు ఆర్జించి నష్టాలప్పుడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు ★ చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం ★ రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు లోకేష్ ప్రత్యేక శ్రద్ధ ★ సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి మంత్రులం వెళ్తున్నాం ★ ఆత్మహత్య అనే మాట వినపడకూడదనేది ప్రభుత్వ ధ్యేయం**
**★గ్రేడ్ వన్12వేలు, గ్రేడ్ 2 క్వింటా ధర 5 వేలు ★ ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో రైతులతో ముఖాముఖిలో మంత్రులు అచ్చెన్నాయుడు,గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి**

ఒంగోలు ః రైతులెవరు అధైర్య పడవద్దని అండగా మేము ఉంటామని చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని నల్లబర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజారపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. శనివారం ఇసుక దర్శిలోని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో పొగాకు రైతులు,ఐటీసీ కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలతో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, విజయ్ కుమార్ ,దర్శి టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు , మార్కెటింగ్ కమిషనర్ సునీత, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్, టొబాకో బోర్డు ఈడి విశ్వశ్రీ, మార్క్ ఫైడ్ రిక్రూమెంట్ స్పెషల్ ఆఫీసర్ కిషోర్, ముఖాముఖి నిర్వహించారు. తొలుత సురవరపల్లి సమీపంలోని నేషనల్ హైవే వద్ద పంట పొలాల్లోనే బల్లి మండెలను మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు గొట్టిపాటి రవికుమార్,ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. అనంతరం మార్టూరు పట్టణంలోని నాగరాజు పల్లి రోడ్డు లో గల ఎం ఎల్ ఏ పి )మద్ది లక్ష్మయ్య ఆగ్రో ప్రొడక్ట్స్ ఇండస్ట్రీ )ని సందర్శించారు. మాకు గ్రేడింగ్, ప్యాకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ముఖాముఖిలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతుల ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీలు, ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కంపెనీలు రైతుల శ్రేయస్సు కోసం పనిచేయాల్సిన స్పష్టం చేశారు. నల్లబార్లీ పొగాకు మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలవాల్సిన బాధ్యత కంపెనీలదేనని పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉండడం కంపెనీలు నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.గతంలో పొగాకు కు మంచి ధరలు పలకడంతో అటు రైతులను ప్రోత్యహించేందుకు కంపెనీలు ఊరురా తిరిగి రైతులను పొగాకు సాగుచేసేలా ప్రోత్యహించారని గుర్తు చేశారు. గతంలో వేల కోట్లు లాభాలు ఆర్జించిన కంపెనీలు ఇప్పుడు నష్టాల్లో ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టడం కరెక్ట్ కాదన్నారు. కంపెనీల పద్ధతి మార్చుకోవాల్సినదేనని పంట కొనుగోలు చేయకుంటే ఇబ్బందులు తప్పవుగా హెచ్చరించారు.75 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అయిందని ప్రతి రైతుకు చివరి ఆకు వరకు కొనుగోలు చేయాల్సిన స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్, ఎప్పుడు లేనివిధంగా దినిపై ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు.అవసరమైతే ప్రభుత్వమే డబ్బులు వెచ్చించి రైతులను ఆదుకోవాలనే భావనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పారు.అందుకే రైతుల సమష్యలను పరిస్కరించేందుకు ఇటు ప్రభుత్వం రైతులు అటు వ్యాపారులు అందరం కూర్చుని ముఖాముఖి గా చర్చిస్తే సమష్యను పరిస్కరించవచ్చునే భావనలో తమ ప్రభుత్వం ఉందని అందుకే ఈ సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గత పాలన చేసిన పాలకులు ఊకదంపుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ధరల స్థిరీకరణ నిది కేటాయిస్తామని చెప్పి చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు.మేము అధికారంలోకి వచ్చిన తర్వాత స్థిరీకరణ నిధిని గత ప్రభుత్వం ఎక్కడ కేటాయించిందో పరిశీలిస్తే నాకు ఎక్కడా కనపడలేదన్నారు..మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉల్లిపాయలు, టమోటా రైతులకోసం స్థిరీకరణ నిదిని ఏర్పాటు చేసి ఆదుకున్నామని పేర్కొన్నారు. రైతులకు హామి ఇచ్చి ఒప్పందం చేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించక పోవడం పై పొగాకు కంపెనీల ప్రతినిధులను మంత్రి అచ్చెన్నాయుడు నిలదీశారు.మీకు ఆ పరిస్థితి ఎప్పటికీ రానివ్వం అని భరోసా ఇచ్చారు.కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందన్నారు. వచ్చే సీజన్ నుండి ప్రాంతాలకు అనుగుణంగా వ్యవసాయ పంటలను డివైడ్ చేసి ప్రాధాన్యత కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

పంటల మార్పిడి కి రైతులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామన్నారు.ప్రస్తుతం జరుగిన మీటింగ్ చాలా ప్రాధాన్యత కలదన్నారు. కాబట్టి దీనిపై వ్యాపారస్తులు సీరియస్ గా దృష్టి పెట్టి రేపటి నుండి కొనుగోలు మెదలు పెట్టాలన్నారు. లేదంటే సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మీటింగ్ ఉంటుందని అదే జరిగితే చాలా సీరియస్ గా ఉంటుందని మంత్రి అచ్చెన్న హెచ్చరించారు.కాబట్టి కంపెనీలు పరిస్థితి అంతవరకు తెచ్చు కోకుండా కంపెనీలు కొనుగోల్లు చేసేలా వ్యవహరించాలని కోరుతున్నానని చెప్పారు.నేను రైతులకు మాట ఇస్తున్న మెదటి గ్రేడ్ కు క్వింటాకు 12వేలు గిట్టుబాటు ధరలు లబించేలా ప్రతి రైతుపండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు.రైతులు ఎవ్వరూ కూడా ఆవేధనలో ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం అన్నారు. మీరు రైతులను ఆదుకుంటే ప్రభుత్వం నుండి మీకు ఏవిధంగా సహాయం అందించాలో అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అవసరమైతే ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.అందరూ సమన్వయంతో పనిచేసి రైతులను పరిశ్రమలు ఆదుకుందామన్నారు. రైతుల వద్ద నిల్వ ఉంటే దెబ్బతిని ఆకాశం ఉందని ఎరే కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయాలన్నారు.



**కంపెనీలే రైతులను ఆదుకోవాలి...** రైతులు తీవ్రంగా నష్ట పోతున్న సమయంలో కంపెనీలు ఉలుకూపలుకు లేకుండా పోతున్నాయని, సమస్యను శత్రువుల చూడొద్దని రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఈ సంఘటన చాలా బాధాకరమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కొన్ని కంపెనీలు రైతుల వద్దకు వచ్చి విస్తారంగా సాగు చేయాలని పంటను దగ్గరుండి మేమే కొనుగోలు చేస్తామని చెప్పి భరోసా ఇచ్చి అత్యధిక సాగు చేసేలా మాయమాటలు ఎక్కువ విస్తీర్ణంలో రైతులు పొగాకు సాగు చేశారని తీరా దిగుబడి వచ్చే సమయంలో వాక్కు కంపెనీలు



కనీసం రైతుల ఫోన్లు ఎత్తని పరిస్థితి నెలకొందన్నారు. పంటలు కొనుగోలు చేయక రైతులు డీల పడిపోతున్నారని , చిన్న సన్నకారు రైతులు కౌలు రైతులు అత్యధికంగా ఉన్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు సాగు చేసి అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారని ఎమ్మెల్యే ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. లాభాలు వచ్చినప్పుడే సంతోషంగా ఉండటం కాదు రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో రైతులను కంపెనీలు ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. భవిష్యత్ లో రైతులకు మద్దతు ధర ఇస్తామనీ ఒప్పందం చేసుకోని మోసం చేసిన ఇటువంటి కంపెనీల పై చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు పండించిన పొగాకు ను మల్లి గ్రేడ్స్ గా డివైడ్ చేయడం అసాధ్యం అన్నారు. ఈపరిస్థితుల్లో గ్రేడ్స్ పై ఎటువంటి నిబంధనలు పెట్టకుండా పొగాకు నంతటిని రెండు రకాలుగా డివైడ్ చేసి వాటికి ధరలను ఫిక్స్ చేయాలన్నారు. రైతుకు గిట్టుబాటు ధర ఉండాలని అదే సమయంలో కంపెనీ యజమానులకు నష్టం లేకుండా రైతులు సమస్యలను తెలుసుకొని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా సమస్య తీవ్రతను గుర్తించి రైతాంగానికి అండగా నిలవాలన్నారు. రైతు లేకుంటే కంపెనీలు ప్రభుత్వం ఏమీ ఉండవన్నారు. క్వింటా ధర రూ.12వేలు తగ్గకుండా మద్దతు ధరను కల్పొంచేలా చివరి ఆకు వరకూ ప్రతి రైతు దగ్గర కొనుగోలు చేయాలన్నారు.రైతులెవరు ఆవేదనలు ఆత్మహత్య చేసుకోవద్దన్నారు. కొద్ది సమయం సమన్వయంతో ఉండాలని రైతులకు పిలుపునిచ్చారు.

ఆత్మహత్య అనే మాట వినపడకూడదనేదే ఈ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. నల్లబార్లీ గ్రేడ్ వన్12వేలు, గ్రేడ్ 2 క్వింటా ధర 5 వేలు ఇవ్వాలన్నారు.

**రైతుల ఆవేదన.....** లోగ్రేడ్ పొగాకు కొనుగోలు చేయకుండా, గతంలో ఇచ్చిన ధరలు కల్పించకుండా బయర్స్ కంపెనీలు మమ్మల్ని దారుణంగా నష్టం వచ్చేలా చేసి..మోసంచేశారంటూ మంత్రుల వద్ద ముఖాముఖి లో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.తమ ఒక్క పర్చూరు నియోజకవర్గంలో నే వెయ్యి కోట్ల రూపాయల విలువ చేసే పొగాకు నిల్వలు ఉండిపోయాయంటూ మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు.రెండు రూపాయల వడ్డీ లెక్కన అప్పులు తెచ్చి 36 లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పొగాకు పంటను సాగు చేసామన్నారు.కాని నేడు అసలు వచ్చే పరిస్థితి లేదన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చొరవ చూపి మార్కుఫెడ్ ద్వారా కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. మీరు పండించిన వైట్ బ్లాక్ బర్లి పొగాకునంత మేమే కొంటామని ఇతర కంపెనీలకు ఇవ్వవద్దంటూ తమతో ఒప్పందం కుదుర్చుకున్న ఐటీసీ కంపెనీలు ఇప్పుడు గిట్టుబాటు ధరలు కల్పించకుండా చేతులెత్తేసి తమని నిట్ట నిలువునా ముంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఒక్కసారి తమను ప్రభుత్వం ఆదుకుంటే ఇక రాబోయే కాలంలో తాము పొగాకు పంటలు వేయమనీ ఈ మాయదారి కంపెనీలను తాము నమ్మమంటూ మంత్రుల ఎదుట రైతులు వాపోయారు.

సూర్య
విజయవాడ
ఆదివారం
25 మే 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


# మెగా 157 రెగ్యులర్ షూటింగ్

## 'ఆంధ్రా కింగ్ తాలూకా' షూటింగ్ లో జాయిన్ అయిన ఉపేంద్ర



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్రా కింగ్ తాలూకా'. మహేష్‌బాబు పి. దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. రామ్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన టైటిల్ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన లభించింది. ఈ గ్లింప్స్‌లో సినిమా పట్ల అపారమైన అభిమానం ఉన్న యువకుడిగా రామ్ పోతినేని పాత్ర ప్రేక్షకుల మనసుల్ని తాకింది. గ్లింప్స్‌లో కన్నడ సూపర్‌స్టార్ ఉపేంద్ర భారీ కటౌట్ రూపంలో కనిపించి మరింత ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. ఈ చిత్రంలో ఉపేంద్ర పాత్రకు చాలా ప్రాధాన్యం ఉంది. ఇటీవల విడు దలైన ఆయన క్యారెక్టర్ పోస్టర్ ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. పాత్రల ఎంపికలో ఎప్పుడూ ప్రత్యే కతకు ప్రాధాన్యం ఇచ్చే ఉపేంద్ర, ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్ లో జాయిన్ అయ్యారు. ఆయన ఈ చిత్రంలో సూపర్ స్టార్ సూర్యకుమార్ అనే పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్యశ్రీ బోర్స్ కథానాయికగా నటిస్తోంది. ఇంత అద్భుతమైన తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా భారీ అంచనాలని పెంచుతోంది.

## 'అనగనగా'కి వస్తున్న రెస్పాన్స్ చూసి థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం- హీరో సుమంత్ కుమార్

సుమంత్ కుమార్ హీరోగా సన్నీ సంజయ్ దర్శకత్వంలో రూపొందిన ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్'అనగనగా'. కాజల్ చౌదరి కథానాయిక. రాకేశ్ రెడ్డి గడ్డం, రుద్రా మదిరెడ్డి నిర్మించారు. ఇటీవలే ప్రముఖ ఓటీటీ వేదిక ఈటీవీ విన్‌లో రిలీజ్ అయిన ఈ సినిమా అందరినీ ఆకట్టుకొని ఘన విజయాన్ని సాధించింది. ఈ సందర్భంగా మేకర్స్ సక్సెస్ సెలబ్రేషన్ ని నిర్వహించారు. హీరో సుమంత్



కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. సినిమాకి ఇంత సపోర్ట్ ఇచ్చిన మీడియా మిత్రులకు థాంక్యూ. ఈ వేడుకకి విచ్చేసిన అందరికీ నా కృతజ్ఞతలు. మా టీమ్ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమాకి రైటింగ్ చాలా ఇంపార్టెంట్. మళ్లీరావా తర్వాత మళ్లీ అద్భుతంగా మంచి అనుభూతిని అందించిన కథ ఈ 'అనగనగా'. దర్శకుడు సన్నీ, రచయిత దీప్తి ఎంతో చక్కగా తీర్చిదిద్దారు. ఈ సినిమాని శేష్ కి చూపించాను. అప్పుడు తను చాలా ఎమోషనల్ గా సినిమాలో విషయం ఉందని చెప్పాడు. ఆ విషయాన్ని ప్రేక్షకులు అందరూ కూడా బలపరిచినందుకు ధన్యవాదాలు. మేము అనుకున్న దానికంటే అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చారు. ఆడియన్స్ అందరికీ నా కృతజ్ఞతలు. బేసిగ్గా సినిమాలు థియేటర్స్‌కి వచ్చిన తర్వాత ఓటీటీలోకి వస్తాయి. అయితే ఈ సినిమాకి వస్తున్న రెస్పాన్స్ చూసి ఇప్పుడు సినిమాని కొన్ని థియేటర్స్ లో రిలీజ్ చేస్తున్నాం. ఆడియన్స్ అందరు కూడా బిగ్ స్క్రీన్ మీద చూడాలని కోరుకుంటున్నాను. సినిమాకి ఇంత మంచి ఆదరణ ఇచ్చిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు'అన్నారు. హీరో అడివి శేషు మాట్లాడుతూ..అందరికి నమస్కారం. ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. ఇది ఒక ఫ్యామిలీ వేడుకలా అనిపిస్తుంది. నా ఫస్ట్ సినిమాకి సుమంత్ గెస్ట్ గా వచ్చారు. ఆయన అప్పటినుంచి నాకు ఫ్యామిలీనే. ఈ చిత్రంలో వ్యాస్ పాత్రను సుమంత్ అంత బాగా చేయడానికి కారణం ఆయన నిజ జీవితంలోనూ చాలా వరకూ అలా ఉండటమే.

## నిజాయితీకి అర్థం ఉంటే అది మా సినిమా 'నిలవే'.. సౌమిత్ రావు

సౌమిత్ రావు, శ్రేయాసి సేన్ జంటగా నటించిన 'నిలవే' చిత్రానికి సౌమిత్ రావు, సాయి వెన్నం దర్శకత్వం వహించారు.పి.ఓవీ ఆర్ట్స్ వ్యూ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తాహెర్ సినీ టెక్ సౌజన్యంతో సాయి



వెన్నం, గిరిధర్ రావు పోలాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శుక్రవారం నాడు ఈ చిత్రం నుంచి పాత్రల్ని పరిచయం చేశారు. సంతోషం, నమ్మకం, అలక, పిలుపు అంటూ అన్ని రకాల ఎమోషన్స్‌కు సంబంధించిన 'నిలవే' పోస్టర్‌లను రిలీజ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్ మాట్లాడుతూ.. హీరో సౌమిత్ రావు మాట్లాడుతూ .. "నిలవే' ఓ మంచి మ్యూజికల్ లవ్ డ్రామాగా రాబోతోంది. అంతా కొత్త వాళ్లం కలిసి చేస్తున్నాం. కొత్త వాళ్లు కూడా మంచి చిత్రాలను తీస్తారు. మేం ఎంతో నిజాయితీతో ఈ మూవీని చేశాం. మా కంటెంట్ బాగుందని ఆడియెన్స్ చెప్పాలి. మా సినిమా బాగుందని ఆడియెన్స్ ఫీల్ అయ్యేలా చేయాలని ప్రయత్నిస్తున్నాం. మా మూవీని ఆడియెన్స్ వద్దకు తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలి. నిజాయితీకి అర్థం ఉంటే అది మా 'నిలవే' సినిమా. మా చిత్రం అందరినీ సర్ ప్రైజ్ చేస్తుంది' అని అన్నారు.

## థియేటర్ల బందుపై క్లారిటీ ఇచ్చిన తెలుగు ఫిలిం ఛాంబర్



ఇటీవల కాలంలో ఇరు తెలుగు రాష్ట్రాలలోనూ థియేటర్లు బందు కాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు, నిర్మాతల మధ్య ఈ చర్చలు గత కొన్ని రోజులుగా జరుగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో వివిధ రకాల వార్తలు బయటకు వస్తుండగా దీనిపై ఫిలిం ఛాంబర్ ఓ స్పష్టత ఇచ్చింది. ఈ సందర్భంగా తెలుగు ఫిలిం చాంబర్ కార్యదర్శి కేఎల్ దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ... "ఇటీవల వినిపిస్తున్న కొన్ని వార్తలను బేస్ చేసుకుని ఈ మీటింగ్ పెట్టడం జరిగింది. దీనికై ఫిలింఛాంబర్‌లో ఒక మీటింగ్ నిర్వహించాము. ఈ మీటింగ్‌కు రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లు హాజరయ్యారు. ప్రస్తుతం థియేటర్ల పరిస్థితిపై ఉన్న కొన్ని సమస్యల గురించి చర్చలు జరగాయి. మే 1వ తారీకు నుండి థియేటర్లు మూతపడతాయని వార్త బయటకు వెళ్ళింది. కానీ అలా థియేటర్లు మూసి వేయడం అనేది జరగడం లేదు. అది పూర్తిగా ఊహాగానం మాత్రమే. ఈనెల 30వ తేదీన ఈసీ మీటింగ్ ఉండబోతుంది. ఆరోజు మూడు సెక్టార్లకు నుండి ఒక కమిటీ నిర్మించబోతున్నాము. ఓ నిర్ణీత సమయంలోనే ఈ సమస్యకు పరిష్కారం వచ్చేలా ఆ కమిటీ పని చేయబోతుంది. దీనికి సంబంధించిన ఎటువంటి వార్తలేనా ఫిలిం ఛాంబర్ ఇంకా అనుసంధాన సంస్థల నుండి బయటకు వస్తే కేవలం ఆ వార్తలను మాత్రమే ప్రచారం చేయండి. అంతేకానీ బయటనుండి వేరే ఇతర వార్తలు ఏమైనా వస్తే వాటిని దయచేసి నమ్మకండి, ప్రచారం చేయకండి. ఎందు కంటే అటువంటి అబద్ధపు వార్తలు కేవలం చిత్ర పరిశ్రమలో అనవసరమైన ఆటంకాలు తీసుకొస్తున్నాయి. అలాగే ఈ విషయంపై అవసరమైతే ప్రభుత్వంతో కూడా మాట్లాడతాము.

మెగాస్టార్ చిరంజీవి సిద్ధమ య్యారు. ఆయన హీరోగా నటిస్తున్న #మెగా157 బ్లాక్‌బస్టర్ మేకర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతోంది. వరుస విజయాలు అందించిన అనిల్ రావిపూడికి ఇది చిరంజీవితో తొలి చిత్రం కావడం విశేషం. చిరంజీవి అభిమానులు ఎప్పటి నుంచో ఆయనను మళ్లీ పూర్తి స్థాయి హ్యూమరస్ క్యారెక్టర్ లో చూడాలనుకుంటున్నారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహూ గారపాటి, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సుశ్మిత కొనిదెల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రెస్టీజియస్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి శ్రీమతి అర్చన ప్రజెంట్ చేస్తున్నారు. నయనతార చిరంజీవికి జోడిగా నటిస్తున్నారు. తన అభిమాన హీరో మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయాలన్న అనిల్ రావిపూడి నిరీక్షణకు తెరపడింది. హైదరాబాద్‌లో సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమైంది. మొదటి రోజు డైరెక్టర్ అనిల్ రావిపూడి చిరంజీవితో పాటు ఇతర నటీనటులపై ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరి స్తున్నారు. అనిల్ రావిపూడి లానే చిరంజీవి కూడా ఈ ప్రాజెక్ట్‌పై ఎంతో ఆసక్తిగా ఉన్నారు. తాజాగా సంక్రాంతికి విడుదలైన "సంక్రాంతికి వస్తున్నాం" ఇండస్ట్రీ బ్లాక్ బస్టర్ తో మంచి జోరు మీదున్న అనిల్ రావిపూడి, తన యూనిక్ ప్రమోషన్లతో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నారు.



## 'కాంతార 2' తరువాత మ్యాసీవ్ ప్రాజెక్ట్ 'కట్టలన్'

బిగ్గెస్ట్ పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ మార్కో విజయం తర్వాత క్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాత షరీఫ్ మహమ్మద్, తన తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా కట్టలన్ ను అనౌన్స్ చేశారు. ఇది పాన్-ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న హై-యాక్షన్ థ్రిల్లర్. ప్రముఖ నటుడు ఆంటోనీ వర్గీస్ (పేపే) హీరోగా నటిస్తున్నారు. దర్శకత్వం పాల్ జార్జ్. కాంతార2కి సంగీతం అందించిన అజనీష్ లోకనాథ్ ఇప్పుడు షరీఫ్ మహమ్మద్‌తో చేతులు కలిపారు. ఈ సినిమాకి సంగీతంతో అజనీష్ మరోసారి ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సంచలనంగా మారింది. వర్షంలో తడిచిన పేపే, చుట్టూ పడి ఉన్న మృతదేహాలు, ఏనుగు దంతాల మధ్య నిలబడి వుండటం కథలో ఉండబోయే వైలెన్స్ సూచిస్తోంది. మార్కో స్థాయిని మించి ఉండబోతోందని సంకేతాలు ఇస్తోంది. జైలర్, లియో, జవాన్, కూలీ లాంటి చిత్రాలకు టైటిల్ ఫాంట్స్ డిజైన్ చేసిన ఐడెంట్ ల్యాబ్స్ ఈ సినిమాకి కూడా టైటిల్ డిజైన్ చేశారు. కం టెంట్, మార్కెటింగ్ పరంగా క్యూబ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుండగా, పేపే హై ఇంటెన్సిటీ పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న తరుణంలో కట్టలన్ నిజంగా ఒక గొప్ప సినీ అనుభూతి కావడంలో సందేహమే లేదు.



## వరుణ్‌తేజ్ 15 హైదరాబాద్, అనంతపూర్ షెడ్యూల్స్ పూర్తి

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఇండో-కొరియన్ హారర్-కామెడీ 15 తో సర్ ప్రైజ్ చేయబోతున్నారు. ఈ సినిమా పై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. వరుణ్ తేజ్ పుట్టినరోజున విడుదలైన విజువల్లీ స్టన్నింగ్ పోస్టర్ అభిమానులను ఆకట్టుకుంది. యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా భారీగా నిర్మిస్తున్న ఈ సినిమాకు ఎస్.థమన్ సంగీతం అందిస్తున్నారు. హైదరాబాద్‌లో పూజా కార్యక్రమంతో గ్రాండ్‌గా ప్రారంభమైన ఈ చిత్రం షూటింగ్, హైదరాబాద్ అనంతపూర్‌లో జరిగిన రెండు షెడ్యూల్స్ విజయవంతంగా పూర్తి చేసుకుంది. అనంతపూర్‌లోని ప్రముఖ కియా గ్రౌండ్స్, అందమైన గ్రామీణ ప్రాంతాల్లో చిత్రీకరణ జరిగింది. సినిమా ఫస్ట్ హాఫ్‌లోని థ్రిల్లింగ్ సన్నివేశాలు, పంచ్ హ్యూమర్‌తో కూడిన సీన్స్ ని ఈ షెడ్యూల్స్‌లో చిత్రీకరించారు. రీతికా నాయక్, సత్య, మిర్చి కిరణ్ తదితర నటీనటులు ప్రతీ సన్నివేశంలో కామెడీ మెరుపులు నింపారు. వరుణ్ తేజ్, రీతికా నాయక్‌పై పల్లెటూరి బ్యాక్‌డ్రాప్‌లో చిత్రీకరించిన ఒక అద్భుతమైన అనంతపూర్ షెడ్యూల్ హైలైట్ నిలుస్తుంది.



## "స్పిరిట్" లో హీరోయిన్ గా త్రిప్తి డిమ్రీ

పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌లతో దూసుకుపోతున్న రెబెల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కలిసి చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ "స్పిరిట్". యానిమల్ ఫేం త్రుప్తి డిమ్రీ ఈ చిత్రంలో ప్రభాస్ సరసన హీరోయిన్ గా ఎంపికైనట్లు మేకర్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. యానిమల్ చిత్రంలో తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్న త్రుప్తి, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తో మళ్లీ పనిచేయడం పట్ల, అలాగే ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేయడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారు. దర్శకుడు సందీప్ రెడ్డి వంగా "స్పిరిట్" ను తొమ్మిది భాషల్లో విడుదల చేస్తామని అనౌన్స్ చేశారు. ఇది పాన్ వరల్డ్ విజన్ ని తెలియజేస్తోంది. భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్, టీ-సిరీస్ ఫిల్మ్స్ బ్యానర్లపై ప్రణయ్ రెడ్డి వంగా, భూషణ్ కుమార్, కృష్ణన్ కుమార్, మురాద్ ఖేతానీ నిర్మిస్తున్న ఈ చిత్రం, భారత సినిమా చరిత్రలోనే ఒక గొప్ప ప్రాజెక్టుగా నిలవనుంది. రెబెల్ స్టార్ ప్రభాస్, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి క్రేజీ కాంబినేషన్ లో రాబోతున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా సెన్సేషన్ క్రియేట్ చేయబోతోంది.



## అడివి శేష్, మృణాల్ ఠాకూర్ బైలింగ్వల్ యాక్షన్ డ్రామా డకాయిట్



అడివి శేష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్' ఎక్సయిటింగ్ సినిమా టిక్ ఎక్సపీరియన్స్‌ని అందించబోతోంది. మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయిక నటిస్తోంది. ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఈ ప్రా జెక్ట్‌లో ఒక పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ఇప్పటికే విడుద లైన ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ఒక ఎక్సయిటింగ్ అప్డేట్‌తో వచ్చారు. 'డకాయిట్' ఫైర్ గ్లింప్స్ మే 26న రిలీజ్ చేస్తు న్నట్లు అనౌన్స్ చేశారు. అనౌన్స్ మెంట్ పోస్టర్‌లో అడివి శేష్ ఇంటెన్స్ లుక్‌లో దూరంగా ట్రైన్, కార్ ఫైర్ యాక్సిడెంట్ ని చూస్తూ కనిపించడం ఫైర్ గ్లింప్స్ పై క్యూరియాసిటీని పెంచుతోంది. షనీల్ డియో దర్శకత్వం వహించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు. సునీల్ నారంగ్ సహ నిర్మాత. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పిస్తోంది. డకాయిట్ కథ, స్క్రీన్‌ప్లేను శేష్, షనీల్ డియో సంయుక్తంగా రూపొందించారు. హిందీ, తెలుగు భాషలలో ఏకకాలంలో షూటింగ్ జరుగుతున్న మూవీ ఆడియన్స్ కి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

## 'భైరవం' అందరికి రిలేట్ అయ్యే ఎమోషన్స్‌తో గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తుతోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతీలాల్ గడా సమర్పిస్తు న్నారు. ఈ సినిమా మే 30న సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్ కి సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ సినిమాకి దర్శకుడిగా విజయ్ గారిని ఎంచుకోవడానికి కారణం?**

నాకు కమర్షియల్ హీరోగా మంచి పేరు వచ్చింది. తర్వాత కొన్ని స్టైలిష్ సినిమాలు చేయడం జరిగింది. అప్పుడు మాస్ కనెక్ట్ అవుతున్నారా లేదా అనే ఆలోచన ఉండేది. అందరూ రిలేట్ చేసుకునే ఒక రూరల్ స్టోరీ చేయాలని ఉండేది. అలాంటి సినిమా కోసం చూస్తున్నప్పుడు ఈ కథ దొరికింది. ఈ కథని మన సెన్సిబిలిటీస్ కి తగ్గట్టు ప్రజెంట్ చేసే గల దర్శకుడు విజయ్ గారు అనిపించింది. నేను కూడా కొన్ని రీమిక్స్ చేశాను. వాటి నుంచి నేర్చుకున్నాను. రాక్షసుడు నాకు మంచి సక్సెస్ ఇచ్చిన సినిమా. భైరవం రీమేక్ లా కాకుండా స్ట్రైట్ సినిమా గానే చూడాలి. డైరెక్టర్ తెలుగు ఆడియన్స్ కి తగ్గట్టు అన్ని మార్పులు చేసి చాలా అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దారు. ఇది అందరూ రిలేట్ అయ్యే ఎమోషన్స్ తో ఉంటుంది.

**రోహిత్, మంచు మనోజ్ క్యారెక్టర్స్ గురించి?**

రోహిత్, మనోజ్ ఇద్దరు కూడా చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్స్ చేస్తున్నారు. ముందు రోహిత్కి కలిసి ఈ క్యారెక్టర్ గురించి ఆయనకు చెప్పిన వెంటనే అంగీకరించారు. తర్వాత మిరాయ్ పోస్టర్లో మనోజ్‌ని చూసి ఆ క్యారెక్టర్‌కి మనోజ్ అయితే బాగుంటుందని ఆయనని సంప్రదించాం. ఆయనకు కూడా కథ నచ్చింది. ఈ కథకి వారిద్దరూ పర్ఫెక్ట్‌గా మ్యాచ్ అయ్యారు. ఈ కథకి ఇద్దరు కూడా చాలా ఎక్సైట్ అయ్యారు. ఈ సినిమాకి అందరూ కూడా చాలా ఫ్రెష్ కాస్టింగ్ కుదిరింది. నేను మనోజ్ రోహిత్ సినిమాలకి కొంతకాలంగా బ్రేక్ ఇచ్చిన వాళ్ళమే. నా సినిమా వచ్చి దాదాపు నాలుగు ఏళ్ళు అవుతుంది. అలాగే రోహిత్ గారు, మనోజ్ కూడా బ్రేక్ లో ఉన్నారు. ఇందులో క్యారెక్టర్స్ ని చూస్తున్నప్పుడు తప్పకుండా అందరూ చాలా ఫ్రెష్ గా ఫీల్ అవుతారు.

**అతిథి శంకర్ గురించి ?**

అతిథి శంకర్ వెరీ నైస్ పర్సన్. వెరీ ఎనర్జిటిక్. మా అందరితో కలిసిపోయింది. తను చాలా మంచి యాక్టర్ అవుతుంది. తను మంచి సింగర్, డాన్సర్. చాలా టాలెంటెడ్.

**ట్రైలర్‌లో ఒక పూనకం షాట్ ఉంది కదా.. దాని గురించి చెప్పండి?**

నాకు మెయిన్ గా నచ్చిన పార్ట్ అది. కథలో దాన్ని చాలా అద్భుతంగా వాడడం జరిగింది. ఆ సర్ ప్రైజ్ ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. చాలా ఎమోషనల్ ఇంపాక్ట్ ఇచ్చే సినిమా ఇది. ఈ సినిమా ట్రీట్మెంట్ చాలా కొత్తగా ఉంటుంది. మీరు ఒకవేళ తమిళ్ లో వెర్షన్ చూసినా కూడా ఈ సినిమా మీకు చాలా నచ్చుతుంది. కేవలం ఆ సినిమా సోల్ మాత్రమే తీసుకొని తెలుగు ఆడియన్స్‌కు తగ్గట్టుగా అద్భుతంగా మలచడం జరిగింది. నన్ను ఇష్టపడిన ప్రతి ఆడియన్ కోసం భైరవం సినిమా చేశాను. తప్పకుండా ఈ సినిమా మంచి ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. ఆడియన్స్ చాలా మంచి థియేటర్ ఎక్స్పీరియన్స్ ఫీల్ అవుతారు.

**మీరు ఎంచుకునే కథలు చాలా యూనిక్ గా ఉంటాయి. కథల విషయంలో మీ నాన్నగారి ఒపీనియన్ ఉంటుందా?**

నేను కథని సెలెక్ట్ చేసుకుంటాను. తర్వాత నాన్న ఒపీనియన్ అడుగుతాను. ఆయన జెడ్జ్మెంట్ చాలా బావుంటుంది. నాకు థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇచ్చే సినిమాలు చేయడం ఇష్టం. చిన్నప్పుడు నుంచి అలాంటి సినిమాలు చూస్తూనే పెరిగాను. మనం థియేటర్లోకి వెళ్ళిన తర్వాత మన కష్టాలు మర్చిపోవాలి. అయితే కమర్షియల్ సినిమాల్లో కూడా ఒక కొత్తదనం ఉండాలి. అల్లుడు శ్రీను, జయ జానకీ నాయక.. ఇవన్నీ కూడా కొంతపంథాలో సాగిన సినిమాలే. ప్రతి సినిమాలో ఒక కొత్తదనం ఇవ్వడానికే ప్రయత్నిస్తాను.

**మీరు ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది బెస్ట్ డాన్సర్.. ఈ సినిమాలో డాన్స్ మూమెంట్స్ ఆశించవచ్చా?**

తప్పకుండా. ఇందులో రెండు డ్యాన్స్ సాంగ్స్ ఉన్నాయి. గిచ్చమాకే సాంగ్ పర్ఫెక్ట్ ఫెస్టివల్ వైబ్ తో ఉంటుంది. అలాగే మరో డ్యాన్స్ నెంబర్ కూడా వుంది. మంచి డాన్స్ మూమెంట్స్ కుదిరాయి.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**